తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
తాడేపల్లిగూడెం : fb.com/vaartha
Published from Tadepalligudem, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Srikakulam
12-6-2024 బుధవారం సంపుటి: 30 సంచిక: 133 పేజీలు: 10+4 వెల: 6.50


ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి నవోదయం

అందరికీ స్వాగతం... సుస్వాగతం

# ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి నవోదయం





ఆంధ్రప్రదేశ్ ప్రజల కలల సాకారానికి శుభారంభం

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా ఎన్డీయే శాసనసభాపక్ష నేత

## శ్రీ నారా చంద్రబాబునాయుడు గారి
## ప్రమాణ స్వీకార మహోత్సవం

**తేదీ & సమయం**

జూన్ 12, 2024 (బుధవారం), ఉదయం గం. 11:27 ని.లకు

**స్థలం**

కేసరపల్లి ఐటీ పార్క్ వద్ద, గన్నవరం, కృష్ణా జిల్లా

### ముఖ్య అతిథులు

భారత ప్రధాని **శ్రీ నరేంద్ర మోదీ గారు**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ **శ్రీ ఎస్. అబ్దుల్ నజీర్ గారు**

భారత హోమ్ శాఖామాత్యులు **శ్రీ అమిత్ షా గారు**

### విశిష్ట అతిథులు

బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు **శ్రీమతి పురందేశ్వరి గారు**

జనసేన అధినేత **శ్రీ పవన్ కల్యాణ్ గారు**

**అందరికీ స్వాగతం... సుస్వాగతం**

జారీ చేసినవారు: కమిషనర్, సమాచార, పౌర సంబంధాల శాఖ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

# ప్రజాతీర్పు అపూర్వం

>> నని ప్రతిజ్ఞ చేసి బయటకు వచ్చానన్నారు.ప్రజలు నా శపథాన్ని గౌరవించారు.గౌరవించిన ప్రజల ఆకాంక్షలను నేరవేర్చాలని,అన్ని విధాలుగా వారి స్థితిగతుల్లో మెరుగుదల ఉండాలన్నారు.పోలవరం పనులు 72శాతం పూర్తి చేసామన్నారు. డయాఫ్రమ్ వాల్ కొట్టుకుని పోయింది. కేంద్ర సహకారంతో ఈ ప్రాజెక్టు పూర్తి చేస్తామన్నారు.నదులు అనుసంధానించి ప్రతి ఎకరానికి నీరు అందిస్తామన్నారు.రాష్ట్ర అభివృద్ధికి కేంద్రం సహకారం అవసరమన్నారు.అందుకే రాష్ట్ర ప్రయోజనాల కోసం ఎన్డీఏ ప్రభుత్వంలో భాగస్వాములయ్యామన్నారు.ప్రజలు మూడు పార్టీల కూటమిని గౌరవించారు.మూడు పార్టీల కార్యకర్తలు సంఘటితంగా పనిచేసారన్నారు.ఎన్నాకల్లో 93శాతం సీట్లు గెలుపొందామన్నారే.బిజెపికి 10 స్థానాల్లో 8 గెలుచుకుందన్నారు .ప్రజలు ఇచ్చిన తీర్పు వల్ల ఢిల్లీలో అందరు గౌరవించారు.ప్రజల తీర్పుతో రాష్ట్ర ప్రతిష్ట పెరిగిందన్నారు.పవన్ కల్యాణ్ సమయస్ఫూర్తిని ఎప్పటికి మరచిపోలేను.నేను జైలుఓ ఉన్నప్పుడు ఆయన వచ్చి పరామర్శించారు.టీడీపీ.జెఎస్పీ పొత్తు పెట్టుకుంటున్నట్లు చెప్పారు. రెండు పార్టీలు కలిసి పోటీ చేస్తాయని చెప్పారు.రాష్ట్ర ప్రయోజనాల దృష్ట్యా పొత్తు పెట్టుకున్నాం, ఎలాంటి పొరపొచ్చాలు లేకుండా కలిసి పనిచేసామన్నారు.ప్రజలందరి సహకారంతో బుధవారం సీఎంగా ప్రమాణ స్వీకారం చేస్తున్నాను.కార్యక్రమానికి ప్రధాని నరేంద్రమోడీ, ఎన్డీఏ నేతలు హాజరవుతున్నారు.సమిష్టిగా ప్రజల రుణం తీర్చుకునే సమయం ఆసన్నమైందన్నారు.రాష్ట్ర అభివృద్ధి కోసం కేంద్ర సహకారం అవసరమన్నారు.రాష్ట్రానికి పూర్తిగా సహకరిస్తామని కేంద్ర నేతలు చెప్పారు.నా హోదా సేవ కోసం నేనెప్పుడు ప్రాధాన్యతనివ్వనను.సీఎం పర్యటనల సందర్భంగా షాపు బంద్ చేయడం, రోడ్లు మూసేయడం,పరదాలు కట్టుకోవడం అవన్ని ఉండవన్నారు.సీఎం ఎప్పుడు కుడా మామూలు మనిషే, మాములు మనిషగానే వస్తాను.మిత్రుడు పవన్‌తో పాటు మేమంతా సామాన్య వక్తులుగానే మీ వద్దకు వస్తాం,మీలో ఒకరిగా ఉంటామన్నారు.హోదా సేవ కోసం తప్ప, పెత్తనం కోసం కాదన్నారు.కాన్వాయ్ వచ్చే సమయంలో ప్రజలను ఇబ్బంది పెట్టొదని చెప్పామన్నారు. ఒక సిగ్నల్‌కి మరో సిగ్నల్‌కు గ్యాప్ పెట్టుకొండి.అయిదు నిమిషాలు లేట్ అయినా పర్వాలేదు. ప్రజలు అసౌకర్యం అనుకోకూడదన్నారు.దాడులు చేసి బాధితులపైనే కేసులు పెట్టే పరిస్థితి ఉండదన్నారు.ఏ ఒక్కరి ఆత్మగౌరవానికి భంగం కలుగదు. ప్రజాహితం కోసమే పనిచేస్తామన్నారు. ప్రతి నిర్ణయం,ప్రతి అడుగు ప్రజల కోసమే ఉంటుంది."స్టేట్ ఫస్ట్"తో



మంగళవారం పవన్‌ను ఆప్యాయంగంగా ఆలింగనం చేసుకుంటున్న చంద్రబాబు

ముందుకు వెల్దామన్నారు.తనకు అపూర్వ విజయం అందించిన అందరికి శిరస్సువంచి నమస్కరిస్తున్నానన్నారు.



మామ బాలకృష్ణను పలకరిస్తున్న లోకేష్

బాబు,పవన్ దివంగత మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

### సందడి,సందడిగా లోకేష్

ఎన్డీఏ శాసనసభా పక్ష సమావేశ ప్రాంగణంలో మంగళగిరి ఎంఎల్ఏ,టీడీపీ జాతీయ కార్యదర్శి నారా లోకేష్ ఎంతో సందడి. సందడిగా కన్పించారు. సమావేశానికి హాజరైన టీడీపీ.

### పవన్‌ను ప్రేమతో ఆలింగనం చేసుకున్న చంద్రబాబు

ఎన్డీఏ కూటమి శాసనసభా పక్ష సమావేశంలో జనసేన అధినేత పవన్ కల్యాణ్‌ను సీఎంగా బాధ్యతలు స్వీకరించనున్న చంద్రబాబు



మంగళవారం విజయవాడలో జరిగిన ఎన్డీయె శాసనసభాపక్ష సమావేశానికి హాజరైన ఎమ్మెల్యేలు

ఎంతో ప్రేమతో ఆలింగనం చేసుకున్నారు.సభా ప్రాంగణంలో పవన్,చంద్రబాబులు అడుగుపెడుతూనే ఎంతో ఆప్యాయంగా పలకరించుకున్నారు.రాష్ట్రంలో ఓ అద్భుతాన్ని సాధించడానికి మీరెంతో సహకరించారు.మన కలయిక ఇలాగే ముందుకు సాగాలన్నారు. వేదికపై కుడా సభా కార్యక్రమం జరుగుతున్న సందర్భంలో పవన్,చంద్రబాబు ఎంతో ఉత్సాహంగా కన్పించారు.అనేక అంశాలపై వారు ముచ్చటించారు. సమావేశ ప్రాంగణంలో చంద్ర

జనసేన,బీజెపి నాయకులను ఆయన పేరు,పేరున పలకరించారు.పలువురు ఎంఎల్ఏలు ఆయన పుష్పగుచ్చాలు ఇచ్చి అభినందనలు తెలిపారు.ఈ సమావేశంలో ఆయన ఎంతో హుషారుగా ఎంఎల్ఏలు కూర్చున్న ప్రాంతాలకు వెళ్ళి కరచాళనం చేస్తూ పలుకరించారు.సమావేశ ప్రాంగణాని వచ్చిన హిందుపురం ఎంఎల్ఏ. తన మామ నందమూరి బాలకృష్ణ లోకేష్‌ను పలుకరించి. హాస్యోక్తులతో నవ్వించారు. మహిళా ఎంఎల్ఏలు,టీడీపీ కీలక నేతలతో లోకేష్ హుషారుగా గడిపారు.

# చంద్రబాబు ప్రమాణ స్వీకారోత్సవానికి బండి సంజయ్

**హైదరాబాద్,నజూన్ 11 ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు బుధవారం ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ఈ ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని కేంద్ర హోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్‌కుమార్ విజయవాడకు వెళ్లనున్నారు. మంగళవారం సాయంత్రం విజయవాడకు వెళ్లిన బండి సంజయ్‌కుమార్, బుధవారం ఉదయం ప్రమాణ స్వీకార కార్యక్రమం అనంతరం తిరిగి ఢిల్లీకి బయలు దేరి వెళ్లనున్నారు.

## చంద్రబాబుకు గవర్నర్ ఆహ్వానం

>> తదితరంశాలపై చర్చించారు.తమ కూటమిలో భాగస్వామ్య పక్షాల గురించి వివరించారు.చంద్రబాబును అభినందించిన గవర్నర్ ఆయనను ప్రభుత్వం ఏర్పాటు చేయాలని కోరారు. చంద్రబాబు తమ మద్దతుదారులు,ఇతరంశాలకు సంబంధించిన వివరాలను గవర్నర్‌కు అందజేసారరు.అంతకు ముందు గవర్నర్‌ను ఎన్డీఏ కూటమి నేతలు కలిశారు. రాష్ట్రంలో నూతన ప్రభుత్వ ఏర్పాటుకు ఆహ్వానించాలంటూ కూటమి ఎమ్మెల్యేల మద్దతు లేఖను అందజేశారు. తెదేపా రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు, భాజపా రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి, జనసేన పీఏసీ ఛైర్మన్ నాదెండ్ల మనోహర్ గవర్నర్ కలిశారు. విజయవాడలో మం



చంద్రబాబును ఆహ్వానిస్తూ లేఖ అందజేసిన గవర్నర్ నజీర్

గళవారం ఎన్డీయే శాసన సభాపక్ష సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో తెలుగుదేశం పార్టీ జనసేన, భాజపా ఎమ్మెల్యేలు పాల్గొన్నారు. కూటమి శాసనసభాపక్ష నేతగా తెలుగు అధినేత చంద్రబాబును వారంతా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ నేపథ్యం లో ప్రభుత్వ ఏర్పాటుకు ఆహ్వానించాలంటూ కూటమి నేతలు గవర్నర్‌ను కలిసి కోరారు.వారి టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్ననాయుడు,బిజెపి చీఫ్ దగ్గుబాటి పురందేశ్వరి, జనసేన నేత నాదెండ్ల మనోహర్ ఉన్నారు.



విజయవాడ విమానాశ్రయంలో సినీనటులు రజనీకాంత్‌తో బందరు ఎంపి బాలశౌరి

# చంద్రబాబు ప్రమాణ స్వీకారం ఉ.11.27గం.

>> కార్యక్రమానికి హాజరయ్యే వారికి ఏవిధమైన ఇబ్బందులు కలుగకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. తాగునీరు, అల్పాహారం, మజ్జిగ ప్యాకెట్లు అందుబాటులో ఉంచుతున్నారు. ప్రతి గ్యాలరీకి సబ్‌కలెక్టర్‌స్థాయి అధికారిని ఇన్‌చార్జ్‌గా నియమించారు. సభకు వచ్చే ప్రజలకు 60వేల భోజనం ప్యాకెట్లు సిద్దం చేస్తున్నట్లు విజయవాడ కార్పోరేషన్ అధికారులు తెలిపారు. సభా ప్రాంగణంలో బయోటాయ్‌లెట్స్‌ను అందుబాటులో ఉంచారు. వైద్యశిబిరం ఏర్పాటు చేయటంతోపాటు, అంబులెన్స్‌లను సభా ప్రాంగణంలో సిద్దంగా ఉంచుతున్నారు. సభ జరిగుతున్నంతసేపు నిరంతరాయంగా విద్యుత్ సరఫరా చేసేలా విద్యుత్ అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేసారు. రాష్ట్రంలో ఋతుపవనాలు ప్రవేశించటంతోపాటు అడపా దడపా వర్షాలు కురుస్తుండటంతో ముందు జాగ్రత్తగా సభకు హాజరైన ప్రజలు వర్షానికి తడవకుండా ప్రత్యేకంగా రెయిన్ ప్రూఫ్ పందిర్లు వేసారు. ఈకార్యక్రమంలో దాదాపు 50వేల మంది కూర్చునేందుకు సీటింగ్ ఏర్పాటు చేసారు. మొత్తం లక్షన్నర మంది ఈకార్యక్రమానికి హాజరు అవుతారని అంచనా వేస్తుండగా, ప్రమాణసీ స్వీకారోత్సవం అందరికీ కనిపించేలా సభా ప్రాంగణంలో ఎల్ఈడిలు ఏర్పాటు చేసారు.

**భారీభద్రత :** సియం చంద్రబాబు ప్రమాణస్వీకారోత్సవానికి పలువురు వివిఐపిలు హాజరు కానుండటంతో గన్నవరం సమీప ప్రాంతాలను పోలీసులు తమ ఆదీనంలోకి తీసుకున్నారు. సభాప్రాంగణంతోపాటు వివిఐపిలు ప్రయాణించే మార్గాలను ఇప్పటికే పలు దఫాలు జల్లెడ పట్టారు. ప్రతి అంగుళాన్ని క్షుణ్ణంగా తనిఖీలు చేస్తున్నారు. బాంబ్‌స్క్వాడ్ ప్రముఖులు రాకపోకలు సాగించే రహదారుల్లో తనిఖీలు చేసారు. ఈసభ కోసం మొత్తం 7వేల మంది పోలీసులతో బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు విజయవాడ సిపి రామకృష్ణ తెలిపారు. విజయవాడ నగరంలోని పలు ప్రాంతాలతోపాటు, సభా ప్రాంగణానికి వెళ్ళే దారుల్లో ట్రాఫిక్ ఆంక్షలు విధించారు. ఏలూరు వైపు వెళ్ళే వాహనాలను ఇతర మార్గాలకు మళ్ళిస్తున్నారు. ఈరోజు ఉదయం 5గంటల నుండి ఏలూరు-విజయవాడ మార్గంలో ట్రాఫిక్ మళ్ళిస్తున్నట్లు సిపి తెలిపారు. కేవలం పాస్‌లు ఉన్న వాహనాలు, అంబులెన్స్‌లను మాత్రమే ఈమార్గంలో అనుమతిస్తామని తెలిపారు. ఇప్పటికే వివిఐపిలు ప్రయాణించే మార్గాల్లో కాన్వాయ్ ట్రయల్ రన్ నిర్వహించారు. సభాప్రాంగణంలోనూ పలు మార్గాల్లోనూ ప్రత్యేకంగా సిసికెమెరాలు ఏర్పాటు చేసి డేగ కళ్ళతో గమనించటంతోపాటు, పటిష్టమైన నిఘా వ్యవస్థను ఏర్పాటు చేసారు.

**తరలి వస్తున్న వివిఐపిలు :** చంద్రబాబు నాయుడు ప్రమాణస్వీకారోత్సవానికి దేశంలోని పలువురు ప్రముఖులు తరలి వస్తున్నారు. హోంమంత్రి అమిత్ షా, మాజీ ఉప రాష్ట్రపతి యం. వెంకయ్యానాయుడు, బిజెపి ఇన్‌చార్జ్ సిద్దార్ధనాథ్ సింగ్, సినీనటులు రజనీకాంత్, చిరంజీవి తన కుటుంబసభ్యులతో కలిసి ఇప్పటికే విజయవాడ చేరుకున్నారు.

**విజయవాడలో ప్రత్యేకంగా ఎల్ఈడితెరల ఏర్పాటు :** చంద్రబాబునాయుడు ప్రమాణస్వీకారోత్సవాన్ని విజయవాడ నగర ప్రజలు తిలకించేందుకు వీలుగా పలు ప్రాంతాల్లో ఎల్ఈడి తెరలు ఏర్పాటు విజయవాడ పట్టణంలోని 20 ప్రాంతాల్లో ఎల్ఈడిలు ఏర్పాట్లు చేసి ప్రత్యక్ష ప్రసారం చేయనున్నట్లు ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర డిల్లీరావు తెలిపారు. ఈకార్యక్రమాన్ని ప్రజలు తిలకించేందుకు వీలుగా గ్రామాలు, పట్టణాల్లోనూ ఎల్ఈడి తెరలు ఏర్పాటు చేయాలని అధికారులు ఆదేశించారు.

**ప్రజాప్రతినిధుల పరిశీలన :** కేసరపల్లి గ్రామంలో సియం ప్రమాణసీ స్వీకార కార్యక్రమ ఏర్పాట్లను మంగళవారం ఉదయం గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావ్, విజయవాడ సెంట్రల్ ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరావు, మాజీ ఎమ్మెల్యే యలమంచిలి బాబూరాజేంద్రప్రసాద్ తదితరులు పరిశీలించారు.

## విశిష్ట అతిథిగా చిరంజీవి

>>స్వీకారం చేయనున్నారు. ఈ కార్యక్రమానికి ప్రధాని నరేంద్ర మోదీ సహ పలువురు కేంద్ర మంత్రులు, వివిధ రాష్ట్రాల ముఖ్యమంత్రులు, సినీ, రాజకీయ ప్రముఖులు హాజరుకానున్నారు. తెదేపా, జనసేన, భాజపా కూటమి విజయం సాధించాలని ఆకాంక్షిస్తూ జనసేనకు చిరంజీవి రూ.5 కోట్ల విరాళం ఇచ్చిన సంగతి తెలిసిందే. ఏపీ అసెంబ్లీ ఎన్నికల్లో కూటమి ఘన విజయం సాధించిన తర్వాత కూటమి సభ్యులకు శుభాకాంక్షలు తెలుపుతూ పోస్టులు పెట్టారు. పవన్ కల్యాణ్ కూడా ఎన్నికల ఫలితాల అనంతరం చిరంజీవి నివాసానికి వెళ్లి ఆశీర్వాదం తీసుకున్నారు.

## అమిత్‌షాతో బాబు భేటీ

>>మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు సుప్రీం కోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్‌వి రమణ, మహారాష్ట్ర సిఎం ఏక్‌నాథ్‌షిండే, మధ్యప్రదేశ్ సిఎం మోహన్ యాదవ్‌తోపాటు పలువురు సినీ ప్రముఖులు పాల్గొననున్నారు. మెగాస్టార్ చిరంజీవి, సూపర్‌స్టార్ రజనీకాంత్ హాజరుకానున్నారు.

## బాబును చూడాలంటూ కాన్వాయ్ వెంట మహిళ

**విజయవాడ జూన్ 11 ప్రభాతవార్త ప్రతినిధి:** చంద్రబాబును చూసేందుకు విజయవాడలో ఆయన కాన్వాయ్ వెంట మహిళ పరుగులు పెట్టింది,అది గమనించిన కాబోయే ముఖ్యమంత్రి చంద్రబాబు కారు ఆమెను పలకరించిన ఆసక్తికర ఘటన విజయవాడలో చోటు చేసుకుంది. ఎన్డీయే కూటమి శాసనసభాపక్ష సమావేశం మంగళవారం విజయవాడలోని ఏ కన్వెన్షన్ హాల్‌లో జరిగింది. సమావేశం అనంతరం ఉండవల్లికి ప్రయాణమైన చంద్రబాబును చూసేందకు ఓ మహిళ కాన్వాయ్ ఆపి దగ్గరకకు పిలిచి మాట్లాడారు. తన పేరు నందిని అని తమరిని చూసేందకుకు మదనపల్లి నుంచి వచ్చానని చెప్పింది. సెక్యూరిటీని వారించి చంద్రబాబు ఆమె వివరాలు తెలుసుకున్నారు. కష్టం ఫలించి మా కోరిక మేరకు సీఎం అయ్యారు సార్ ఒక్కసారి మీ కాళ్లు మొక్కుతానని ఆ మహిళ అనగా చంద్రబాబు సున్నితంగా వారించారు. ఆమెను ఆప్యాయంగా పలకరించి ఫోటో దిగారు. తనకు జ్వరం ఉన్నా చూడటానికి వచ్చానని చెప్పగా ముందు ఆసుపత్రికి వెళ్లాలని సూచించారు. ఆమె ఎక్కడ ఉంటారో తెలుసుకొని అవసరమైన వైద్యం అందించాలని పార్టీ నేతలకు చంద్రబాబు సూచించారు.

# ఇఏపి సెట్ ఫలితాలు విడుదల

>> లేఖాహర్ష(కర్నూలు),పుటిఙ్జ కుశాల్‌కుమార్(అనంతపురం), పరమాధ్యుల సుశాంత్(హనుమకొండ-తెలంగాణా) ,కరిమిశెట్టి ప్రభాస్(అక్కపాలెం-ప్రకాశం) ఉన్నారు.అగ్రికల్చర్ విభాగంలో ర్యాంకులు సాధించిన వారిలో ఎల్లు శ్రీశాంత్‌రెడ్డి(హైదారాబాద్), పూల దివ్యతేజ(తలుపుల -సత్యసాయిజిల్లా). వడ్లపూడి ముఖేష్ చౌదరి(తిరుపతి), పేరా సాత్విక్(పులిచెర్ల -చిత్తూరు), ఆలూరు ప్రణీత( మదనపల్లె-అన్నమయ్య),గట్టుభానుతేజ సాయి(పాపంపేట-అనంతపురం), పెన్నమాడ నిహారికరెడ్డి(హైద రాబాద్), శంబంగి మనో అభిరామ్(గాజువాక-విశాఖ), నాగుదాసరి రాధాకృష్ణ(పార్వతీపురం మన్యం) ఉన్నారు.

# 24 నుంచి ప్రత్యేక పార్లమెంటు!

>> ఎంపిల ప్రమాణస్వీకారం, జూన్ 26న స్పీకర్ ఎన్నిక ఉండవచ్చని సమాచారం. ఈ సమయంలో స్పీకర్ పదవి ఎవరికి దక్కొచ్చనే అంశం ఆసక్తిగా మారింది. మోడీ 3.0 ప్రభుత్వ ఏర్పాటులో కీలకంగా ఉన్న టిడిపి, జెడియు ఆ పదవిని ఆశించినట్లు వార్తలు వచ్చాయి. ఇండియా కూటమి పార్టీలు సైతం స్పీకర్ పోస్టుకు పట్టుబట్టాలని వీరిపై ఒత్తిడి తేవడం గమనార్హం. మరోపక్క రాజస్థాన్ కోటా స్థానం నుంచి లోక్‌సభకు ఎన్నికైన ఓం బిర్లాకు మరోసారి అవకాశం ఇవ్వవచ్చని అంచనాలు ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్ బిజెపి అధ్యక్షురాలు పురందేశ్వరి పేరు కూడా ప్రచారంలో ఉంది.



మంగళవారం గన్నవరం విమానాశ్రయంలో కేంద్రహోం మంత్రి అమిత్‌షాకు స్వాగతం పలుకుతున్న నారా లోకేష్

### SINGAM KUIL GREEN TUESDAY
DrawDate on:11/06/24

DAY - SINGAM SERIES Dr No:243
1st Prize Rs.100000/- 254405
2nd Prize Rs.7000/- 26295
3rd Prize Rs.3500/-
15107 15316 22032 37845 42728
49365 50705 66430 81916 99390
4th Prize Rs.200/-
1152 1474 1956 2281 2518 2520 3592
7531 8310 9779
5th Prize Rs.100/-
0430 2743 4499 5755 5991 6418 6448
7160 7299 9448
6th Prize Rs.50/-
0198 1362 3067 4722 5830 7297 8871
0225 1426 3212 4800 6002 7639 8943
0362 1505 3249 4960 6170 7651 8973
0408 1568 3291 4977 6460 7714 9150
0433 1570 3419 5161 6522 7771 9222
0532 1578 3488 5190 6560 7947 9288
0589 1632 3690 5209 6608 8052 9298
0808 1664 3897 5242 6667 8096 9328
0839 1896 3918 5334 6698 8212 9368
1014 2252 4273 5360 6821 8270 9369
1020 2450 4309 5512 6876 8328
1177 2527 4428 5568 6964 8425
1210 2625 4462 5620 7004 8434
1327 2769 4529 5724 7130 8559
1346 2920 4535 5789 7166 8770

DAY - KUIL SERIES Dr No:243
1st Prize Rs.100000/- 441264
2nd Prize Rs.7000/- 75937
3rd Prize Rs.3500/-
00095 10170 22184 35060 71606
73533 74000 74759 74897 87058
4th Prize Rs.200/-
1194 2899 3947 5426 5877 6564 7928
8299 9107 9953
5th Prize Rs.100/-
0192 0333 0456 0884 1549 3945 4270
7878 8292 9502
6th Prize Rs.50/-
0211 2042 3107 4457 6243 7429 8705
0252 2055 3213 4465 6348 7450 9024
0357 2153 3469 4915 6460 7549 9140
0405 2165 3580 5215 6501 7637 9181
0414 2183 3582 5371 6506 7822 9235
0595 2284 3735 5375 6673 7863 9333
0731 2364 3768 5379 6701 7917 9541
0872 2550 3823 5393 6906 8041 9602
0939 2554 3876 5479 6980 8048 9756
0985 2607 4084 5584 6982 8070 9888
1006 2613 4295 5672 6999 8102
1440 2795 4344 6004 7085 8143
1536 2885 4399 6024 7135 8201
1573 3001 4411 6046 7146 8218
1734 3030 4436 6067 7293 8419

### ROSA DEAR SUPER TUESDAY
DrawDate on:11/06/24

DAY - ROSA SERIES Dr No:243
1st Prize Rs.100000/- 939721
2nd Prize Rs.7000/- 68413
3rd Prize Rs.3500/-
09478 19280 39341 52638 58285
79462 93309 93647 95023 99542
4th Prize Rs.200/-
0261 0636 1620 2236 4361 5058 5952
8263 8364 9742
5th Prize Rs.100/-
0429 0514 1765 1980 4892 5761 5810
6104 7719 9361
6th Prize Rs.50/-
0141 1610 3752 4982 6083 8026 9419
0159 1616 3987 5045 6208 8027 9453
0466 1981 4071 5117 6270 8102 9457
0548 1985 4118 5132 6411 8119 9592
1064 2204 4200 5194 6518 8255 9612
1065 2494 4357 5281 6714 8295 9629
1141 2523 4372 5317 6800 8507 9649
1150 2530 4542 5377 6868 8812 9695
1335 2649 4560 5519 7048 8821 9784
1357 2727 4681 5599 7375 8846 9855
1394 3020 4744 5659 7519 8876
1419 3233 4748 5748 7612 9044
1421 3285 4783 5793 7741 9109
1436 3344 4876 5904 7799 9192
1474 3385 4974 5940 7951 9379

DAY - DEAR SERIES Dr No:243
1st Prize Rs.100000/- 359136
2nd Prize Rs.7000/- 84996
3rd Prize Rs.3500/-
16199 22754 25512 31926 35143
36117 50090 57171 88936 98796
4th Prize Rs.200/-
0354 0447 4945 5614 6431 6858 7439
7496 8446 9882
5th Prize Rs.100/-
2534 3489 3686 4418 4611 6580 6907
7037 7861 8986
6th Prize Rs.50/-
0098 1254 2762 4785 6363 7972 9194
0141 1290 2857 4787 6646 8004 9218
0226 1311 2911 5102 6805 8116 9283
0301 1489 3052 5205 6949 8195 9288
0331 1633 3252 5269 6950 8400 9408
0435 1634 3513 5330 7081 8562 9447
0610 1742 3524 5374 7164 8635 9612
0612 1820 3643 5397 7230 8699 9799
0622 1867 3710 5440 7313 8783 9906
0650 1977 3793 5775 7476 8801 9962
0696 2114 3985 5887 7565 8807
0718 2209 4199 5907 7640 8817
0754 2334 4468 6096 7790 8981
0882 2650 4485 6116 7853 9038
0967 2668 4759 6285 7954 9166

### THANGAM VAIRAM CHANCE TUESDAY
DrawDate on:11/06/24

DAY - THANGAM SERIES Dr No:243
1st Prize Rs.100000/- 116710
2nd Prize Rs.7000/- 04760
3rd Prize Rs.3500/-
03782 08416 15469 23042 23238
23937 47119 57627 60332 98824
4th Prize Rs.200/-
0264 2408 4395 4969 6018 6091 7201
7767 8945 9941
5th Prize Rs.100/-
0468 2321 5216 5647 6526 6810 7279
7597 9150 9329
6th Prize Rs.50/-
0171 1371 2811 4732 6362 7461 9370
0299 1517 2824 4737 6495 7567 9372
0300 1636 3023 4774 6608 7675 9430
0534 1734 3085 4819 6763 7712 9526
0673 1959 3121 5046 6765 7807 9546
0699 1977 3344 5169 7003 8024 9618
0734 2039 3357 5238 7053 8063 9773
0787 2061 3375 5271 7091 8150 9877
0820 2308 3429 5326 7101 8413 9879
0836 2317 3433 5398 7162 8514 9967
0952 2397 3499 5733 7256 8578
1044 2476 3630 5737 7257 8743
1215 2556 3656 5825 7273 8759
1247 2672 4518 6259 7323 8906
1266 2673 4707 6264 7425 9273

DAY - VAIRAM SERIES Dr No:102
1st Prize Rs.50000/- 276779
2nd Prize Rs.7000/- 06435
3rd Prize Rs.3500/-
20350 24136 31966 38559 69076
72866 72880 85704 89779 95879
4th Prize Rs.200/-
0582 0756 1051 1078 2290 2438 4021
4130 5593 9766
5th Prize Rs.100/-
0291 0668 0853 2348 3186 3264 6456
7797 9662 9998
6th Prize Rs.50/-
0251 2350 3438 5334 6772 7683 8949
0320 2357 3561 5353 6846 7703 9005
0453 2392 3577 5588 6948 7772 9070
0569 2449 3605 5662 6962 7794 9144
0651 2555 3667 5782 7010 7808 9276
0751 2613 3695 5858 7013 7847 9301
0811 2680 3718 5864 7114 8200 9470
1017 2813 3755 6050 7142 8216 9530
1180 2910 3760 6240 7228 8396 9621
1301 3029 4029 6319 7273 8637 9917
1473 3046 4268 6368 7451 8734
1476 3074 4396 6482 7504 8773
1701 3298 5119 6508 7533 8861
1788 3409 5129 6542 7572 8866
2112 3434 5171 6584 7625 8935

### NALLANERAM MANI CHANCE TUESDAY
DrawDate on:11/06/24

DAY - NALLANERAM SERIES Dr No:243
1st Prize Rs.50000/- 419482
2nd Prize Rs.7000/- 83346
3rd Prize Rs.3500/-
07296 17523 49794 53336 63606
68559 69292 69523 73834 75264
4th Prize Rs.200/-
0400 1036 1168 1490 1567 3179 3252
7599 9094 9102
5th Prize Rs.100/-
0068 0162 0379 2130 4719 7285 7368
7369 9467 9493
6th Prize Rs.50/-
0252 1269 2751 4376 6452 7764 8882
0322 1329 2885 4497 6538 7819 8927
0332 1428 2950 4647 6559 7839 9098
0443 1480 3020 4936 6612 7917 9169
0544 1600 3181 4965 6886 7933 9337
0597 1953 3204 5042 6997 8087 9439
0605 1959 3264 5062 7101 8126 9649
0688 1964 3515 5356 7108 8258 9729
0786 2105 3584 5603 7137 8304 9808
0858 2386 3918 5767 7467 8415 9827
1127 2387 4061 5773 7607 8458
1170 2513 4078 5779 7704 8547
1175 2567 4159 5809 7709 8589
1202 2574 4176 5909 7732 8710
1263 2721 4230 5937 7763 8745

DAY - MANI SERIES Dr No:102
1st Prize Rs.50000/- 735823
2nd Prize Rs.7000/- 69192
3rd Prize Rs.3500/-
05371 12238 34025 34080 57502
68295 74555 93697 95403 97346
4th Prize Rs.200/-
0628 0658 2285 3498 5968 6027 7447
7516 8818 9158
5th Prize Rs.100/-
0058 0297 1489 2198 3393 4225 4882
8412 8562 9575
6th Prize Rs.50/-
0031 1608 3772 5759 7023 8108 9438
0032 1731 4265 5846 7181 8191 9441
0198 1956 4362 5972 7191 8214 9456
0483 1958 4463 5973 7224 8233 9495
0704 1971 4585 6119 7477 8257 9504
0728 2063 4914 6317 7482 8349 9516
0754 2341 4960 6325 7487 8365 9523
0797 2441 5100 6373 7503 8764 9714
0911 2609 5180 6577 7751 8847 9721
0933 2705 5193 6650 7756 8869 9976
0942 3106 5279 6719 7770 8932
1017 3163 5315 6797 7799 9044
1333 3415 5367 6814 7829 9074
1482 3750 5559 6902 7888 9080
1495 3767 5755 6970 8095 9284

### KUMARAN VISHNU MOON TUESDAY
DrawDate on:11/06/24

DAY - KUMARAN SERIES Dr No:243
1st Prize Rs.50000/- 739611
2nd Prize Rs.7000/- 29838
3rd Prize Rs.3500/-
02049 25914 31146 32040 41114
47580 52146 52728 55343 71691
4th Prize Rs.200/-
1133 2527 4029 4895 5647 6559 6711
7187 8582 9474
5th Prize Rs.100/-
0595 1996 2853 3494 4279 6080 7812
7888 8392 8534
6th Prize Rs.50/-
0049 1773 3211 4237 5943 7460 9008
0060 1925 3220 4578 5957 7509 9171
0158 1982 3228 4660 6009 7707 9326
0468 2048 3268 5051 6104 7737 9331
0517 2052 3324 5128 6147 8090 9415
0526 2066 3372 5195 6148 8099 9543
0564 2325 3393 5302 6182 8135 9673
0768 2374 3511 5339 6325 8154 9691
0777 2489 3547 5507 6333 8436 9699
0853 2648 3704 5567 6482 8444 9832
1087 2769 3871 5599 6532 8638
1203 2879 3911 5654 6672 8701
1331 2897 3943 5662 6695 8717
1347 2976 3961 5829 6824 8787
1576 3177 4151 5918 6966 8808

DAY - VISHNU SERIES Dr No:243
1st Prize Rs.50000/- 364545
2nd Prize Rs.7000/- 58747
3rd Prize Rs.3500/-
21737 37766 40221 40796 45450
46329 61455 80863 85214 94080
4th Prize Rs.200/-
0909 3574 4426 4558 4598 5491 6976
7223 8804 8832
5th Prize Rs.100/-
1306 2010 3413 3668 4102 5259 5293
7322 9024 9143
6th Prize Rs.50/-
0046 1180 3054 4554 6371 7402 9244
0135 1231 3074 4792 6382 7407 9300
0190 1465 3081 4793 6403 7538 9358
0206 1474 3095 4796 6481 7678 9410
0216 1532 3153 4903 6487 7748 9426
0292 1566 3418 4983 6579 7827 9442
0366 1717 3776 5117 6598 7966 9531
0663 1771 3823 5348 6607 7990 9615
0692 1990 4047 5375 6998 7991 9945
0767 2031 4061 5386 7024 8103 9985
0801 2165 4081 5395 7047 8286
0811 2368 4262 5537 7074 8650
0877 2523 4270 5680 7100 8656
0999 2652 4278 5709 7318 8890
1141 2779 4365 5762 7372 8930

### SWARNALAXMI LION CORAL TUESDAY
DrawDate on:11/06/24

SWARNALAXMI SERIES Dr No:243
1st Prize Rs.50000/- 735827
2nd Prize Rs.7000/- 68127
3rd Prize Rs.3500/-
13310 24272 35209 46195 57151
57362 68863 79719 81433 92274
4th Prize Rs.200/-
1442 1960 2245 3333 3581 5670 5781
6231 7196 8937
5th Prize Rs.100/-
3023 3097 3356 3383 3414 3657 4782
5885 6559 7130
6th Prize Rs.50/-
0035 1834 3218 4461 5182 6955 8761
0060 1966 3265 4557 5277 7161 8784
0061 2067 3334 4602 5586 7417 8868
0189 2085 3418 4624 5597 7459 9091
0382 2206 3480 4682 5604 7566 9522
0386 2372 3488 4767 5620 7568 9552
0506 2390 3501 4850 5851 7761 9558
1098 2473 3539 4852 6045 7848 9705
1305 2487 3666 4866 6066 8180 9978
1424 2527 3709 4886 6092 8208 9982
1463 2610 3815 4935 6119 8272
1621 2753 3848 4997 6337 8314
1636 2781 3983 5021 6567 8353
1745 2902 4102 5043 6676 8386
1810 3186 4184 5174 6793 8442

DAY - LION SERIES Dr No:102
1st Prize Rs.50000/- 256929
2nd Prize Rs.7000/- 56233
3rd Prize Rs.3500/-
12159 23370 34500 34865 45200
56696 67812 78963 89126 91505
4th Prize Rs.200/-
2236 2616 2986 3892 4300 4906 6235
6386 8328 8563
5th Prize Rs.100/-
0350 1599 2498 4846 5676 6326 8359
8467 8861 9993
6th Prize Rs.50/-
0036 1519 2425 3635 5468 6810 9288
0092 1540 2534 3739 5719 6920 9470
0267 1557 2641 3786 5775 7259 9492
0269 1614 2644 3805 5869 7336 9568
0412 1621 2674 4185 5927 7692 9600
0714 1934 2844 4243 5961 7822 9737
0816 1977 2967 4485 6094 7894 9814
1018 2006 3055 4687 6125 8219 9879
1150 2124 3112 4745 6236 8397 9938
1160 2178 3148 4821 6388 8446 9964
1273 2186 3237 5011 6430 8501
1282 2189 3311 5052 6538 8514
1322 2200 3329 5098 6654 8669
1410 2342 3344 5201 6701 8702
1432 2407 3523 5279 6755 9244

## వారం - వర్జ్యం

తేది : 12-06-2024, బుధవారం,
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
జ్యేష్ఠమాసం, ఉత్తరాయనం,
గ్రీష్మ ఋతువు, శుక్లపక్షం,
షష్ఠి రా.7.17,
మఖ రా.2.11,
వర్జ్యం మ.12.55-2.41,
దు.ఉ.11.49-12.42,
శుభ సమయం : ఉ.9.00-9.40,
సా.6.00-6.40,
రాహుకాలం - మ.12.00-1.30

## వార్తాఫలం

**మేషం :** ఋణవత్తిడుల నుండి బయటపడతారు. ఆకస్మిక ధనలాభం పొందుతారు.

**వృషభం :** కుటుంబ సమస్యలు ఎదురైనా సోదరుల సహాయంతో తీర్చుకుంటారు. వివాహ యత్నాలు ఫలిస్తాయి.

**మిథునం:** మిత్రులతో ఏర్పడిన మాట పట్టింపులు తొలగుతాయి. వృత్తి వ్యాపారాలలో స్వల్పలాభాలు పొందుతారు.

**కర్కాటకం :** పనులు సకాలంలో పూర్తి చేస్తారు. బంధువులను కలిసి ఉల్లాసంగా గడుపుతారు.

**సింహం:** ముఖ్యమైన వ్యవహారాలలో విజయం పొందుతారు. సంఘంలో ఆదరణ, బాకీలు వసూలవుతాయి.

**కన్య :** సోదరులతో ఏర్పడిన వివాదాలు పరిష్కరించుకుంటారు. ఋణాలు కొంత వరకు తీరుస్తారు.

**తుల :** ప్రయాణాలలో తొందరపాటు వద్దు. ఆర్థిక పరిస్థితి కొంత మెరుగుపడుతుంది.

**వృశ్చికం:** భూవివాదాలు తీరి ఊరట చెందుతారు. గృహ నిర్మాణ ఆలోచనలు కార్యరూపం దాలుస్తాయి.

**ధనుస్సు:** వృత్తి, వ్యాపారాలలో ఎదురైనా ఆటంకాలు కొంత వరకు తొలగుతాయి. కోపతాపాలకు దూరంగా వుండండి.

**మకరం:** సంఘసేవా కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటారు. బంధువులను కలిసి ఆనందంగా గడుపుతారు.

**కుంభం:** ప్రయాణాలలో నూతన మిత్రుల పరిచయాలు. వివాదాలకు, కోపతాపాలకు దూరంగా వుండండి,

**మీనం :** అనుకోనిఆహ్వానాలు ఆశ్చర్యపరుస్తాయి. మీ మాటకు విలువ పెరుగుతుంది.

- శ్రీమతి ములుగు శివశక్తి, కోఠి, హైదరాబాద్


ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల
ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ
పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
తాడేపల్లిగూడెం fb.com/vaartha
Published from Tadepalligudem, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Srikakulam
12-6-2024 బుధవారం సంపుటి: 30 సంచిక: 133 పేజీలు: 10+4 వెల: 6.50



హత్యకేసులో ప్రముఖ నటుడు అరెస్టు 5లో


18న వారణాసికి ప్రధాని మోడీ

# ప్రజాతీర్పు అపూర్వం

## ఎన్డీయే శాసనసభాపక్షనేతగా చంద్రబాబు ఏకగ్రీవం

మన రాజధాని అమరావతే.. విశాఖను ఆర్థిక రాజధానిగా అభివృద్ధి చేస్తాం

కేంద్రం సహకారంతో పోలవరం పూర్తి చేస్తాం

ప్రధాని మోడీ, ఎన్డీయే నేతలు వస్తున్నారు

ఇది ఓ అద్భుత కలయిక అంటూ పవన్‌ను ప్రశంసించిన చంద్రబాబు



మంగళవారం విజయవాడలో జరిగిన ఎన్డీయే శాసనసభా పక్ష సమావేశంలో మాట్లాడుతున్న టిడిపి అధినేత చంద్రబాబు. చిత్రంలో జనసేన అధినేత పవన్ కల్యాణ్, రాష్ట్ర బిజెపి చీఫ్ పురందేశ్వరి, టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు

**విజయవాడ,జూన్11,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర చరిత్రలో ఎప్పుడు ఇవ్వని అపూర్వమైన తీర్పును ప్రజలు అందించారని,ఇది తానెన్నటికి మరువలేని విషయమని తెలుగుదేశంపార్టీ అధినేత చంద్రబాబు నాయుడు అన్నారు.ఇక రాష్ట్రంలో మూడు రాజధానుల ఆటలాడే పరిస్థితి లేదన్నారు.అమరావతే రాజధానిగా ఉంటుందన్నారు.విశాఖను ఆర్థిక, ఆధునిక రాజధానిగా చేసుకుందామన్నారు. మంగళవారం తెలుగుదేశం పార్టీ,జనసేన పార్టీ,బిజెపి మహాకూటమి శాసనసభా పక్ష బేటీ విజయవాడ ఎ-వన్ కన్వెన్షన్ హాల్‌లో జరిగింది.ఈ బేటీలో చంద్రబాబు కూటమి శాసనసభా పక్షనేతగా ఎన్నుకున్నారు. సీఎం అభ్యర్థిగా ఎన్నుకున్నారు.ఆయన పేరును జనసేన అధినేత పవన్ కల్యాణ్ ప్రతిపాదించగా,మూడు పార్టీల ఎంఎల్ఏలు ఏకగ్రీవంగా ఆమోదం తెలిపారు. ఆయన కూటమి శాసనసభా పక్షనేతగా చంద్రబాబు ఎన్నికైనట్లు టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు ప్రకటించారు.ఈ ఏకగ్రీవ తీర్మానాన్ని కూటమి నేతలు గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ పంపనున్నట్లు వెల్లడించారు.బుధవారం ఉదయం 11.27గంటలకు ముఖ్యమంత్రిగా చంద్రబాబు ప్రమాణ స్వీకారం చేస్తారని తెలిపారు.ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ 14 ఏళ్ళు సీఎంగాను,15 ఏళ్ళు ప్రతిపక్షనేతగా ఉన్నాను. ప్రతి సంక్షోభాన్ని అవకాశంగా మలుచుకుని ముందుకు వెళ్ళాం అన్నారు. ఏపీలో చాలా సమస్యలు ఉన్నాయి. రాష్ట్రం పూర్తిగా శిథిలమైందన్నారు. ఆర్థికంగా సంక్షోభంలో ఉందన్నారు.అన్ని వర్గాలు దెబ్బతిన్నాయి.రైతులు అప్పుల పాలయ్యారు.పదేళ్ళ తరువాత రాజధాని ఏదంటే చెప్పుకోలేని పరిస్థితి ఉందన్నారు.కక్షపూరిత రాజకీయాల లేకుండా నిర్మాణాత్మకంగా ముందుకు వెళ్ళాలన్నారు.మూడు రాజధానులంటూ ఆటలాడే పరిస్థితి ఉండదన్నారు.ఓటర్లు ఇచ్చిన తీర్పు రాష్ట్ర చరిత్రలో నిలుస్తుంది.పదవి వచ్చిందని విర్రవీగితే ఇదే పరిస్థితి వస్తుందన్నారు.తప్పుచేసిన వారిని క్షమిస్తే అలవాటుగా మారుతుంది.వారికి చట్టపరంగా శిక్ష పడాల్సి ఉందన్నారు.విధ్వంస,కక్ష రాజకీయాలను ప్రక్షాళన చేయాలన్నారు. నా కుటుంబానికి తీరని అవమానం జరిగింది.గౌరవ సభకాదు, కౌరవ సభ అని చెప్పి బయటకు వచ్చాను. మళ్ళీ గెలిచి గౌరవంగా సభలో అడుగు పెడతా

>>2



## ప్రమాణోత్సవానికి విశిష్ట అతిథిగా చిరంజీవి

**విజయవాడ,జూన్11,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ నూతన ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు బుధవారం ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ఈ కార్యక్రమానికి అగ్ర కథానాయకుడు చిరంజీవి హాజరుకానున్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విశిష్ట అతిథిగా హాజరుకావాలని కోరుతూ చిరంజీవి ప్రత్యేక ఆహ్వానం అందింది. ఈరోజు సాయంత్రం 5 గంటలకు ప్రత్యేక విమానంలో ఆయన విజయవాడ వెళ్లనున్నారు. ప్రమాణ స్వీకార కార్యక్రమానికి వెళ్లనున్నట్లు తెలుస్తుంది. రామ్‌చరణ్ కూడా హాజరుకానున్నారు. మరోవైపు చంద్రబాబు ప్రమాణ స్వీకార కార్యక్రమ ఏర్పాట్లు ముమ్మరంగా సాగుతున్నాయి. బుధవారం ఉదయం 11.27 నిమిషాలకు సీఎంగా బాబు ప్రమాణ

>>2




ఈఏపీసెట్ పరీక్షా ఫలితాలు విడుదల దృశ్యం

## ఇఏపి సెట్ ఫలితాలు విడుదల

### ఇంజినీరింగ్: 75.51%

### అగ్రికల్చర్: 84.81%

**విజయవాడ,జూన్11,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ ఇంజినీరింగ్,అగ్రికల్చర్,ఫార్మా కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించిన ఈఏపీ సెట్ పరీక్షా ఫలితాలు విడుదలయ్యాయి,ఈ ఫలితాలను ఉన్నత విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి జె.శ్యామలరావు,ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొపెసర్ కె.రామ్మోహనరావు, జేఎన్టీయూ కాకినాడ వీసీ ప్రొపెసర్ జీవీఆర్ ప్రసాదరాజు తదితరులు విడుదల చేసారు.ఈ పరీక్షకు 3.62 లక్షల మంది దరఖాస్తు చేసుకోగా 3.39లక్షల మందికిపైగా విద్యార్థులు హాజరయ్యారు.ఇంజినీరింగ్ విభాగంలో 1,95,092 మంది విద్యార్థులు(75.51) అర్హత సాదించగా,అగ్రికల్చర్ విభాగంలో 70,352 మంది(84.11శాతం) ఉత్తీర్ణత సాధించినట్లు అధికారులు వెల్లడించారు. పలువురు విద్యార్థులు అసాధారణ ప్రతిభతో టాప్-10 ర్యాంకుల్లో నిలిచి సత్తా చాటారు. వీరిలో పలువురు తెలంగాణా విద్యార్థులు ఉన్నారు.ఇంజినీరింగ్‌లో టాప్ ర్యాంకుల వివరాలు ఇలా ఉన్నాయి. మాకినేని జిష్ణు సాయి(గుంటూరు జిల్లా),మురసాని సాయి యశ్వంత్‌రెడ్డి(కర్నూలు), బోగాలపల్లి సందేశ్(ఆదోని), పాలగిరి సతీష్‌రెడ్డి(బుక్కరాయ సముద్రం,అనంతపురం),కోమిటినేని మనీష్ చౌదరి(గుంటూరు),యప్పా లక్ష్మీనరసింహారెడ్డి(సిద్దిపేట,తెలంగాణ)గొల్ల

>>2

## చంద్రబాబు ప్రమాణ స్వీకారం ఉ.11.27 గం.

వేదిక: కేసరపల్లి ఐటిపార్క్ గ్రౌండ్స్

ప్రత్యేక అతిథులు: ప్రధాని మోడీ, కేంద్ర హోంమంత్రి అమిత్‌షా, నడ్డా, చిరంజీవి, రజనీకాంత్

### భారీ భద్రతా ఏర్పాట్లు

**గన్నవరం, జూన్ 11, ప్రభాతవార్త:** రాష్ట్రముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు నాల్గవసారి ప్రమాణస్వీకారం చేస్తున్న చారిత్రక ఘట్టానికి సర్వంసిద్ధం అయ్యింది. గన్నవరం మండలం కేసరపల్లి ఐటి పార్కు సమీపంలో ప్రమాణస్వీకారోత్సవానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా దేశ ప్రధాని నరేంద్రమోడీ, హోం మంత్రి అమిత్‌షా తదితర ప్రముఖులు హాజరుకానున్నందున భారీభద్రతా ఏర్పాట్లు చేస్తున్నారు. ప్రమాణస్వీకారోత్సవ బహిరంగసభ వద్ద ప్రధాన వేదికను పూలతో ప్రత్యేకంగా అలంకరించారు. బహిరంగసభా ప్రాంగణంలో భారికేడ్లు ఏర్పాటు చేసి వివిఐపిలు, విఐపిలు, మీడియా, అధికారులు, పార్టీకార్యకర్తలను ప్రజల కోసం ప్రత్యేకంగా గ్యాలరీలు సిద్ధం చేసారు. గ్యాలరీల్లోకి చేరుకునేందుకు ప్రత్యేక మార్గాలను ఏర్పాటు చేసారు. గత ఐదురోజులుగా వివిధ ప్రభుత్వశాఖల కార్యదర్శులు, కమిషనర్‌లు, ఐఏఎస్, ఐపిఎస్ అధికారులు ప్రమాణ స్వీకారోత్సవ ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు. ఈ

>>2



చంద్రబాబు ప్రమాణస్వీకారానికి సిద్ధమైన వేదిక



మంగళవారం గవర్నర్ నజీర్‌ను కలుసుకొని లేఖ అందజేస్తున్న కూటమి నేతలు అచ్చెన్నాయుడు, మనోహర్, పురందేశ్వరి

## చంద్రబాబుకు గవర్నర్ ఆహ్వానం

### ఎన్డీయే పక్షనేతగా ఎన్నిక లేఖను అందజేసిన కూటమి నేతలు

**విజయవాడ,జూన్ 11,ప్రభాతవార్తప్రతినిధి:** ఎన్డీఏ శాసనసభాపక్ష నేత నారా చంద్రబాబుని ప్రభుత్వం ఏర్పాటు చేయాల్సిందిగా ఏపీ గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ ఆహ్వానించారు. చంద్రబాబునాయుడు సోమవారం సాయంత్రం ఆయనను కలుసుకుని ప్రభుత్వం ఏర్పాటు

>>2

## ప్రజలు మెచ్చేపాలన అందిద్దాం

### అభివృద్ధిని సమష్టిగా ముందుకు తీసుకు వెళ్దాం: జనసేన అధినేత పవన్ కల్యాణ్

**విజయవాడ,జూన్11,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర అభివృద్ధిని సమిష్టిగా ముందుకు తీసుకుని వెళ్ళాల్సిన బాధ్యత,అవసరం ఎన్డీఏ భాగస్వామ్యపక్షాలపై ఉందని జనసేన అధినేత పవన్ కల్యాణ్ అన్నారు.రాష్ట్ర ప్రజలు కూటమికి అద్భుతమైన మేజార్టీని ఇచ్చారు.అయిదు కోట్ల ప్రజలు మన మీద ఆశలు పెట్టుకున్నారన్నారు. వ్యక్తిగగతదూషణలకు, కక్షసాధింపులకు ఇది సమయం కాదన్నారు.మనమంతా అపార పరిపాలన దక్షుడు చంద్రబాబు నేతృత్వంలో ముందుకు అడుగులు వేద్దామన్నారు.విజయవాడ ఏ-వన్ కన్వెన్షన్ హల్:లో జరిగిన ఎన్డీఏ కూటమిలో పవన్ ఉద్వేగంతో మాట్లాడుతూ అహంకారులకు ప్రజలు తగిన గుణపాఠం చెప్పారు.తప్పు చేసిన వారిని వదలం చట్టపరమైన చర్యలుంటాయి.అయితే ఎవ్వరిపైనా వ్యక్తిగతంగా కక్షసాధింపు చర్యలుండవన్నారు.కూటమి అంటే ఎలా ఉండాల్లో ఎలా పనిచేయాలో కలిసికట్టుగా చూపించామని చెప్పారు.ఇదే రీతిలో రాష్ట్రాన్ని అభివృద్ధిపథంలో ముందుకు తీసుకుని వెళ్దామన్నారు.ఈ సమిష్టి విజయాన్ని నేను ముందే చెప్పాను.ఇప్పటంలో నేను నొక్కి చెప్పాను ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీలనివ్వని,అందు కోసం అందరిని కలుపుకుని ముందుకు సాగిపోతానన్నారు.అదే మాటపై నిలబడ్డాం,ఒడిదుడుకులను ఎదుర్కొన్నాం, ధైర్యంగా నిలబడ్డాం,గెలుపును అందుకున్నా మన్నారు.ప్రజల పక్షాన నిలిచినందున చంద్రబాబుగారిని జైళ్ళోపెట్టారు.ఇబ్బందులు పెట్టారు.ఆయన భయపడలేదు.,మనం భయపడలేదు.ఆయనతోనే కలిసి ముందుకు నడుస్తామన్నారు.అనుకున్నవి సాధించి తీరతామన్నారు.ప్రజలకు ఇచ్చిన మాట నిలుపుకునే ఆత్మస్థయిర్యం మాకుంది.అనుకున్నవి చేసి చూపిస్తామన్నారు.మనం విడివిడి పార్టీలుగా ఉన్నా కూటమి భాగస్వాములం ఆ దిశలో కలిసి ముందుకు సాగుదామన్నారు..మనం సాధించిన విజయాలకు ప్రధాని మోడీ,అమిత్‌షా అండగా నిలిచారన్నారు.కేంద్రంలో మన మంత్రులు ముగ్గురు కీలక శాఖలో ఉన్నారు.మన రాష్ట్రానికి రావాల్సిన పథకాలు,నిధులు,హామీలు రప్పించుకుందామన్నారు.ఈ కార్యక్రమానికి ముందు మంగళగిరిలోని జనసేన పార్టీ కార్యాలయంలో జరిగిన ఆ పార్టీ ఎంఎల్‌ఏల సమావేశంలో పవన్ కల్యాణ్‌ను జెఎస్పీ శాసనసభా పక్షనేతగా ఎన్నుకున్నారు.ఆయన పేరును తెనాలి శాసనసభ్యుడు నాదెండ్ల మనోహర్ ప్రతిపాదించారు.ఈ సందర్భంగాను జనసేనాని మాట్లాడుతూ మన నిర్ణయాలన్ని సమిష్టిగా ఉండాలతన్నారు.ప్రతి ఆలోచించిన తరువాత ఆ దిశలో నిర్ణయం తీసుకుం దామన్నారు.



మంగళవారం విజయవాడలో జరిగిన కూటమి సమావేశంలో మాట్లాడుతున్న జనసేన అధినేత పవన్ కల్యాణ్



## 24 నుంచి ప్రత్యేక పార్లమెంటు!

**న్యూఢిల్లీ, జూన్ 11:** కేంద్రంలో ప్రధాని నరేంద్రమోడీ నేతృత్వంలో కొత్త ప్రభుత్వం కొలువుతీరింది. ఈ క్రమంలో లోక్‌సభ కార్యకలాపాలు నిర్వహించేందుకు స్పీకర్‌ను ఎన్నుకోవాల్సి ఉంది. అంతకంటే ముందుగా కొత్తగా ఎన్నికైన ఎంపిలు ప్రమాణ స్వీకారం చేయాల్సి ఉంది. వీటికోసం పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలు జరగనున్నాయని సంబంధిత వర్గాలు వెల్లడించాయి. జూన్ 24 నుంచి జులై 3 వరకు వీటిని నిర్వహించనున్నట్లు తెలుస్తోంది. జూన్ 24,25 తేదీల్లో

>>2



మంగళవారం చంద్రబాబు నివాసంలో కేంద్రమంత్రులు అమిత్‌షా, నడ్డా తదితరులు

## అమిత్‌షాతో బాబు భేటీ

### అమరావతి చేరుకున్న పలువురు కేంద్రమంత్రులు

**విజయవాడ,జూన్11,ప్రభాతవార్తప్రతినిధి:** కేంద్ర హోంమంత్రి అమిత్‌షా,బుధవారం సీఎంగా బాధ్యతలను స్వీకరిస్తున్న చంద్రబాబు నడుమ మంగళవారం రాత్రి పొద్దుపోయే సమయంలో ఓ ప్రత్యేక లాంచ్‌లో కీలక బేటీ జరిగింది.రాష్ట్రంలో టీడీపీ,జనసేన,బిజెపికూటమిగా ఉన్న మంత్రివర్గ కూర్పు,ఆయా వాగ్దానాల అమలుపై స్పష్టతతో పాటు,ల్యాండ్ టైటిల్ యాక్ట్, ముఖ్యంగా మహిళలకు ఉచిత ప్రయాణం ఇతరంశాలకు సంబందించి కార్యచరణను పాటించడం. ప్రమాణ స్వీకారం అనంతరం సంతకం చేసే ఫైల్స్,ఎన్డీఏ జాతీయస్థాయి విధానాలకు భిన్న విధానాలు ప్రకటించకుండాపై అమిత్‌షా,చంద్రబాబు నడుమ చర్చ జరిగిందన్నారు.బేటీ అంశాలపై ఇంకా స్పష్టత లేదు.అమిత్‌షా ఈ రోజు బిజెపి జాతీయ అధ్యక్షుడు, కేంద్రమంత్రి జెపీ నడ్డా, కాపు జాగృతి నేత,బిజెపి తెలంగాణ మాజీ అధ్యక్షుడు, కేంద్ర మంత్రి బండిసంజయ్,కింజరపు రామ్మోహన నాయుడుతో పాటు ఈ రాత్రి ప్రత్యేక విమానంలో విజయవాడ(గన్నవరం) విమానాశ్రయానికి చేరుకున్నారు.ఆయనకు ఇతర మంత్రులు టీడీపీ జాతీయ కార్యదర్శి నారా లోకేష్ ఆధ్వర్యంలో టీడీపీ నేతలు భారీ స్వాగతం పలికారు.బిజెపి నేతలు సీఎం రమేస్,సుజనా చౌదరి, సత్యకుమార్,టీజీ వెంకటేష్ తదితరులు స్వాగతం పలికిన వారు ఉన్నారు. కేంద్రమంత్రులు అమిత్‌షా, జెపి నడ్డా, ఎంపి దగ్గుబాటి పురందేశ్వరి, సిదా ర్థసింగ్, బిఎల్ సంతోష్‌లకు చంద్రబాబు ఘనస్వాగతం పలికారు. కాగా బుధవారం సిఎంగా చంద్రబాబు ప్రమాణ స్వీకార కార్యక్రమానికి అతిరథ మహారథులు హాజరుకానున్నారు. ప్రధాని మోడీతోపాటు కేంద్ర మంత్రులు అమిత్‌షా, జెపి నడ్డా, జితిన్‌రామ్

>>2



కాన్వాయ్ వెంట పరుగు తీసిన మహిళతో కరచాలనం చేస్తున్న చంద్రబాబు

## బాబును చూడాలంటూ కాన్వాయ్ వెంట మహిళ

కారును ఆపి పలుకరించిన చంద్రబాబు 2లో

# వార్త

ఏ రాయిని విసిరాం అని కాదు చూడాల్సింది.
యుద్ధానికి అది తనవంతు సాయం
చేసిందా లేదా అనేది చూడాలి.

-విండ్సర్

## సూత్రధారులే మూలం

చట్టాలకు సామాన్యులు లోకువ. సమర్థులకు చట్టాలు లోకువ అంటారు. ఏ సందర్భంలో ఎవరిని ఉద్దేశించి అన్నారో కానీ మారిన కాలమాన పరిస్థితుల్లో ఇది అక్షరాల నిజమనిపిస్తున్నది. ఆర్థిక, అంగ, అధికార రాజకీయ బలం ఉన్నవారుతప్పు చేస్తే చర్యల సంగతి అటుంచి వేలెత్తిచూపడానికి కూడా జంకే దురదృష్టపు పరిస్థితులు దాపురించాయి. మిగిలిన విషయాలు ఎలాఉన్నా మానవజాతిని పట్టిపీడిస్తున్న మాదకద్రవ్యాల వినియోగం, వ్యాపారాన్ని నియంత్రించడంలో అధికార యంత్రాంగం సమర్థవంతంగా వ్యవహరించలేకపోతున్నదేమోననిపిస్తున్నది. దేశవ్యాప్తంగా ఎంతో పోలీసు సిబ్బంది ఉంది. నిఘా వ్యవస్థలు ఉన్నాయి. నార్కోటిక్ కంట్రోల్ బ్యూరోఉంది. ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ లాంటి విభాగాలు ఎన్నో ఉన్నాయి. నిత్యం నిఘా పెడుతున్నారు. ఇటీవల కాలంలో చెన్నై, ముంబాయి, బెంగళూరు, తదితర నగరాల్లోని విమానాశ్రయాల్లో తరచుగా మాదకద్రవ్యాలు పట్టుబడుతూనే ఉన్నాయి. వాటి విలువ యేడాదికి వెయ్యి కోట్లకుపైనే ఉంటుందని అధికారులు అంచనా వేస్తున్నారు. ఆ మధ్య ఒకసారి కేరళ సమీపంలో అరేబియా సముద్రంలో నౌకాదళం స్వాధీనం చేసుకున్న మాదకద్రవ్యాల విలువ అంతర్జాతీయ మార్కెట్లో దాదాపు నాలుగువేల కోట్ల రూపాయలకుపైగా ఉంటుందని అధికార వర్గాల అంచనా. మొన్న బెంగళూరులో ఒక రేవ్‌పార్టీలో పాల్గొన్నవారిలో అధిక శాతం మాదకద్రవ్యాలు సేవించిన వారేనని దర్యాప్తులో బయటపడింది. దాదాపు వందమందికిపైగా అక్కడ రేవ్ పార్టీలు చేసుకుంటున్నా పోలీసులు కానీ, నిఘా విభాగం కానీ పసిగట్టలేకపోయాయి. అర్థరాత్రి మత్తు మైకంలో వారు సృష్టించిన శబ్దాల హోరుతో ఆ ప్రాంతమంతా తల్లడిల్లింది. దీంతో ఆ ప్రాంతంలో కాలనీవాసులు స్థానిక పోలీసులకు సమాచారం ఇచ్చారు.పోలీసులు వచ్చి అక్కడ పరిస్థితి చూసి విస్తుపోయి పైఅధికారులకు సమాచారం ఇచ్చారు. దాదాపు మహిళలతో కలిపి వందమందికిపైగా పాల్గొన్నవారిని అదుపులోకి తీసుకున్నారు. కేసు నమోదు చేసి పరీక్షలు చేయిస్తే మత్తుసేవించినట్లు బయటపడింది. అందులో ఒక సినీ నటికూడా ఉండడంతో ఆమెనుకూడా అదుపులోకి తీసుకున్నారు. విమానాశ్రయాల్లోపట్టుబడుతున్నది కానీ, ఇలా రేవ్‌పార్టీలతో బయటకు వస్తున్నది కానీ అధికారుల తనిఖీల్లో పట్టుబడుతున్నాయే తప్ప ఏదో వ్యూహం ప్రకారం వలపన్ని పట్టుకున్నవి కావు. ఇంత జరుగుతున్నా కొన్నిసార్లు పట్టుబడి జైళ్లకు వెళ్లినా ఈ రవాణా మాత్రం ఆగడం లేదు. మొన్న ఆ మధ్య ఇద్దరు మహిళలు సూట్‌కేస్‌లో రహస్యంగా వైర్‌బండిళ్ల మాటున తరలించే ప్రయత్నం చేశారు. ఆహారముసుగులో మత్తు పదార్థాలు పంపిణీ చేస్తున్న బాగోతం అసోంలో వెలుగు చూసింది. మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్, పంజాబ్, హర్యానా, తదితర రాష్ట్రాల్లో మత్తుపదార్థాల వినియోగం అంతకంతకు పెరిగిపోతున్నట్లు అధికారవర్గాలే అంగీకరిస్తున్నాయి. ముంబాయి మహానగరం కొకైన్ కేంద్రంగా మారినట్లు మాదకద్రవ్యాల నియంత్రణ సంస్థ అంగీకరించకతప్పడం లేదు. ఇక గంజాయిసాగు అనేక రాష్ట్రాలతోపాటు తెలుగు రాష్ట్రాల్లో కూడా భారీగానే సాగు చేస్తున్నట్లు సమాచారం. అప్పుడప్పుడు ఎక్సైజ్ అధికారులు దాడులు చేసి గంజాయి పంటను ధ్వంసంచేస్తున్నా మళ్లీ యధావిధిగా సాగులోకి వస్తున్నాయి. అడవుల్లో ఉన్న ప్రభుత్వ భూముల్లో సాగు చేసే స్మగ్లర్లు పట్టుబడగానే అదృశ్యమైపోతున్నారు. కేవలం ఆ ప్రాంతంలో ఉన్న రైతులు, రైతుకూలీలు ఈ కేసుల్లో ఇరుక్కుపోతున్నారు. అత్యంత విలువైన మాదకద్రవ్యాల వ్యాపారంలో కూడా పట్టుబడుతున్నది పాత్రధారులే. వారు వెనుక ఉండే సూత్రధారులను పట్టుకోలేకపోతున్నారు. మాదకద్రవ్యాలు అఫ్ఘనిస్థాన్ నుండి ఆఫ్రికా మీదుగా భారత్ చేరుకొని వివిధ మార్గాల ద్వారా భారత్‌లోని అన్ని నగరాలకు సరఫరా అవుతున్నాయి. కొన్ని మాదకద్రవ్యాల ముఠాలు ఈశాన్య భారతంలో వివిధ తీవ్రవాద బృందాలకు నిధులు అందిస్తున్నాయి. ఇది దేశ భద్రతకు అత్యంత ప్రమాదకరంగా మారింది.మొత్తంమీద సరఫరా ముఠాల కదలికలపై నిఘా వేసి నియంత్రించాల్సిన నార్కోటిక్ కంట్రోల్ బ్యూరో, ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగం, పోలీసులు తదితర శాఖల మధ్య సమన్వయం లేకపోవడం కూడా ఈ మత్తుపదార్థాల విస్తరణకు కారణమవుతున్నది. తెలంగాణాలో మత్తుపదార్థాల వినియోగం కానీ, రవాణాను కానీ ఉక్కుపాదంతో అణచివేయాలని ముఖ్యమంత్రి ఆదేశాలు ఇచ్చారు. గట్టిగానే ప్రయత్నాలు చేస్తున్నట్లు చెప్తున్నారు. ఆచరణలో ఆ పరిస్థితులు కన్పించడం లేదు. ఈ మహమ్మారి దేశవ్యాప్తంగా ఆ మాటకొస్తే ప్రపంచవ్యాప్తంగా విస్తరించింది. చాపకిందనీరులా ఈ స్మగ్లర్లు తమ సామ్రాజ్యాన్ని పెంచుకుంటూపోతున్నారు. లక్షలాది కోట్ల రూపాయల వ్యాపారం జరుగుతున్నది.ఈ జాడ్యం ఇలా విస్తరించడం మానవ జాతికే అత్యంత ప్రమాదకరం. మాదకద్రవ్యాలను నిరోధించే విషయంలో మాటలకే పరిమితం కాకుండా ఆచరణలో చూపించాల్సిన తరుణమిది. అన్నింటికంటే ముఖ్యంగా దర్యాప్తులో జరుగుతున్న జాప్యం, సాక్ష్యాల సేకరణలో లోపం తదితర కారణాలతో అధికశాతం కేసులు వీగిపోతున్నాయి. దీంతో చట్టమన్నా, సంబంధిత అధికారులన్నా భయభక్తులు లేకుండాపోతున్నాయి. చట్టానికి మరింత పదును పెట్టాల్సిన సమయమిది. పట్టుబడుతున్న పాత్రధారులు కాకుండా సూత్రధారులను కూడా వెలికితీయాలి. అప్పటివరకు ఇవి ఆగే పరిస్థితులు కన్పించడం లేదు. ఇందులో ఏమాత్రం జాప్యం చేసినా యువతపై తీవ్ర ప్రభావం చూపి నేర ప్రవృత్తి పెరిగి అరాచకం ప్రబలే ప్రమాదం ఉంది.

ఒకరితో స్నేహం చేసేటప్పుడు నెమ్మదిగా ప్రారంభించాలి. స్నేహం కలిసిన తర్వాత మరెన్నడూ విడిచిపెట్టకూడదు.



సోక్రటీస్

ఏదైనా పనిలో లీనమైనప్పుడు, ప్రపంచంలోని ఏ విషయమూ నీలో చొరబడకూడదు.



చార్లెస్ కింగ్స్‌లే

# ప్రజావాక్కు



### చెరువు భూముల రీసర్వే జరగాలి!

రాష్ట్రంలో చాలా ప్రాంతాల్లో గతఅయిదు సంవత్సరాలుగా చెరువులు,కుంటలు ప్రభుత్వ పెద్దలసహకారంతో ఆక్రమణలకు గురైనా రెవెన్యూ అధికారులు పట్టించుకోలేదు. కొన్ని చోట్ల వారి సహకారంతో కూడా ఆక్రమణలు చోటు చేసుకున్నాయి. మరికొన్ని చోట్ల ఇళ్లస్థలాలకు కూడా కేటాయింపులు జరిగినట్లు వార్తలు వచ్చాయి. చెరువులు ఆక్రమణలకు గురైతే పర్యావరణ సమతుల్యం దెబ్బతినడమే కాకుండా నీటివనరులు లేకుండాపోయే ప్రమాదం ఉంది. భూగర్భజలాలు అడుగంటి తీవ్ర నీటికొరత ఎదుర్కోవలసిన దుస్థితి దాపురిస్తుంది. కొత్తగా అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం ప్రతి గ్రామంలో చెరువు భూముల సమగ్ర సర్వేచేయించి ఆక్రమణలను తొలగించాలి. అంతే కాకుండా చెరువులకు వర్షపు నీరు పారే వాగులు, వంకలను కూడా ఆక్రమణల నుంచి కాపాడాలి.

-గరిమెళ్ల రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

### అప్రెంటిస్ విధానాన్ని రద్దు చేయాలి

గత ప్రభుత్వం ద్వారా 6100 బోధనా స్థానాల కోసం జారీ చేసిన డిఎస్సీ నోటిఫికేషన్ 2024లో చాలాలోపాలు ఉన్నాయి. తక్కువ పోస్టులతో టీచర్స్ నోటిఫికేషన్ విడుదల చేయడమే కాకుండానూతనంగా ఎంపికైన ఉపాధ్యాయులు రెండు సంవత్సరాల బోధన,శిక్షణా కాలంలో కేవలం నామమాత్రపు భృతిని మాత్రమే పొందవలసిన గత ప్రభుత్వ ఉత్తర్వుల వలన అనేక మంది నిరుద్యోగుల ఆశయాలకు అన్యాయం చేయడం జరిగింది. అనేక ఉపాధ్యాయుల ఉద్యమాలు, పోరాటాల ద్వారా సాధించుకున్నహక్కు ఈ అప్రెంటీస్ విధానాన్ని రద్దుచేయడం. ప్రస్తుతం ఏర్పాటు కాబోతున్న ప్రభుత్వం ఈషరతులను పునఃసమీక్షించి, అప్రెంటిస్ నిబంధనలను రద్దు చేయాలి.

-బడగల సురేష్, శ్రీకాకుళంజిల్లా

### ఉగ్రదాడి పిరికిపంద చర్య

జమ్మూకాశ్మీర్‌లోని రియాసీ జిల్లాలో యాత్రికుల బస్సుపై జరిగిన ఉగ్రదాడిఘటన పిరికి పందచర్య.బస్సు ప్రమాద వార్త ప్రతీ ఒక్కరిని తీవ్రంగాకలచివేసింది. ఈ క్రూరమైన చర్య మానవత్వానికి వ్యతిరేకంగా చేసిననేరం. ఉగ్రవాదులను పూర్తిగా మట్టుబెట్టాలి. ప్రతీ ఒక్కరూ ఈ ఘటనను ఖండించాలి. ఉగ్రవాదాన్ని కూకటివేళ్లతో తొలగించాలి.

-కామిడి సతీష్‌రెడ్డి, భూపాలపల్లిజిల్లా

### ప్రైవేట్ పెత్తనం

పాఠశాలలు తలుపులు తెరిచాయి. ప్రభుత్వ పాఠశాలల్లో ఎన్ని సౌకర్యాలు మెరుగుపరిచినా తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రైవేట్ పాఠశాలలకే పంపిస్తున్నారు. దీనికి అనేక కారణాలు ఉనప్పటికీ ప్రధాన కారణం ప్రభుత్వ పాఠశాలలో టీచింగ్ ఉంటుంది, ప్రైవేట్ పాఠశాలలో కోచింగ్ ఉంటుంది. ప్రభుత్వ పాఠశాలలో పిల్లలకు లీజర్ ఎక్కువగా ఉంటుంది. ప్రభుత్వాలు మారినప్పుడు ప్రభుత్వ విధానాలు, అత్యంత విధేయత కలిగిన ఉన్నతస్థాయి అధికారుల అత్యాశ,ఉత్తీర్ణత చూపించాలనే నిబంధన, ప్రభుత్వ పాఠశాలల్లోకి విద్యార్థిని విద్యార్థులను రానివ్వకుండా చేస్తున్నాయి. విద్యార్థిని విద్యార్థులకు ఎక్కువ వర్క్ ఉండేలా ఉపాధ్యాయులకు తక్కువ వరకు ఉండేలాంటి విధానాలు అవసరం. అప్రెంటీస్ విధానం వల్ల డిఎస్సీ 1996 సీనియర్ టీచర్లకు చాలాఅన్యాయం జరిగింది.దాదాపుగా 95 డిఎస్సీ వాళ్లకు మినహా ఎవరికీ పెద్దగా ప్రయోజనం కలగలేదు.

-వీరగంట భాస్కర్‌రావు, బొబ్బిలి

### అగ్నిమాపక కేంద్రాల కొరత

ప్రాణం పోయాల్సిన ఆస్పత్రులు, వినోదాన్ని అందించాల్సిన ప్లేజోన్లు చిన్నారుల ప్రాణాలను బలిగొనడం అత్యంత విషాదకరం. గుజరాత్‌లోని రాజ్‌కోట్‌లో తొమ్మిది మంది చిన్నారులతో సహా 28 మంది బూడిద కుప్పగా మారడం, డిఎన్ఎ ఆధారంగా వారిని గుర్తించాల్సిన దుస్థితి రావడం బాధాకరం. అదే రోజు ఢిల్లీలోని వివేక్ విహార్‌లోని బాలల ఆస్పత్రిలో ఏడుగురు నవజాత శిశువులు సజీవ దహనమయ్యారు. 2018 నాటి ఫిక్కి అధ్యయనం ప్రకారం మనదేశంలోని పట్టణప్రాంతాల్లో అవసరమైన అగ్నిమాపక కేంద్రాలకంటే 40 శాతం కంటే తక్కువగా ఉన్నాయి.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### ఇంటిగ్రేటెడ్ స్కూళ్లను ప్రారంభించాలి

చాలా పార్టీలు ఎన్నికలలో అధికారమే లక్ష్యంగా హామీలు ఇస్తుంటాయి. పైసలు అన్ని పప్పు బెల్లాలుగా పంచుతామని హామీలు గుప్పిస్తాయి. అది తమిళనాడులో మొదలు ఆంధ్రా, తెలంగాణ వరకు విస్తరించిన విషయమే. అయితే అలా కాకుండా కల్యాణ లక్ష్మి, షాది ముబారక్, కెసిఆర్ కిట్ లాంటి పథకాలు అమ్మఒడి లాంటి పథకాలు నిరంతరాయంగా చిరంతరాయంగా ఉండి తీర్చాల్సిన పథకాలు. ఉదాహరణకు కల్యాణలక్ష్మి పథకం వల్ల పేదింటి ఆడబిడ్డ తండ్రికి వేన్నీళ్లలో చన్నీళ్లుగా ఉంటుంది.

-భారత అవినాష్, జనగామ

**ఎడిట్ పేజీకి..**

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు e-mail: editpage@vaartha.com

# బాలకార్మిక వ్యవస్థను అంతం చేయడమెలా?

*మారిన కాలానికి అను గుణంగా విద్య నేర్చుకోకపోవడం వలన పనిచేసే రంగంలో నాణ్యతను కోల్పోయి అక్కడినుండి నెట్టబడి నిరుద్యోగులుగా తయారవుతారు. తరువాత వీరికి ఉపాధి దొరకక దొంగలుగా, స్మగ్లర్లుగా, గుండాలుగా, మాఫియా ముఠా సభ్యులుగా తయారయ్యే అవకాశాలుంటాయి. అసంఘటిత రంగంలో పనిచేసే కారణాన్న హక్కులు, కనీస వసతులు మృగ్యమవుతాయి. తేలిగ్గా మోసానికి గురవుతారు. వారికి కష్టానికి తగిన వేతనం లభించదు.శ్రమదోపిడీకి గురవుతారు. సామాజిక భద్రతాచర్యలు వర్తించవు. వేతనాలు అతి తక్కువ. పని పరిస్థితులు భయంకరంగా ఉంటాయి. పేదరికాన్ని తగ్గించాలి. తల్లిదండ్రులు, కుటుంబంలో వయోజనులు జీవనోపాధి పొందితే పిల్లలు పనిచేయాల్సిన అవసరం ఉండదు. పని చేసే బాలకార్మికులను గుర్తించి విద్యనందించాలి. చట్టాలను ఉల్లంఘించే వ్యక్తుల మీద, సంస్థల మీదచర్యలు తీసుకోవాలి. వీళ్లకు ప్రత్యేక పాఠశాలలు తెరవాలి.*

**డి.జయరామ్**

రష్యా, ఉక్రెయిన్, పాలస్తీనా ఇజ్రాయిల్ యుద్ధాల వలన ఆయా దేశాల్లో ఎన్నో పాఠశాలలు మూతపడ్డాయి. ఎంతో మంది స్థానభ్రంశం చెందారు. అధిక సంఖ్యలో పిల్లలు తల్లిదండ్రులను కోల్పోయారు. వీరందరూ బతుకు తెరువుకు తప్పకుండా ఏదో ఒక పని చేయవలసిందే. వీళ్లందరూ రేపటి బాలకార్మికులే. యుయన్ సుస్థిర అభివృద్ధి లక్ష్యం 8.7ని ప్రపంచదేశాలు 2025 సంవత్సరం నాటికి బాలకార్మికుల నిర్మూలన చేయాలని లక్ష్యించింది. కాని ఇవే పరిస్థితులు కొనసాగితే ఈ లక్ష్యాన్ని చేరుకోవడం అసాధ్యం. బాలకార్మిక వ్యవస్థ నిర్మూలన కోసం అంతర్జాతీయ కార్మిక వ్యవస్థ 2002 సంవత్సరంలో ప్రపంచ బాలకార్మిక వ్యతిరేక దినోత్సవాన్ని జూన్ 12గా నిర్ణయించింది. ఈ సంవత్సరం మన కట్టుబాట్లపై పనిచేద్దాం, బాలకార్మికులను అంతం చేద్దాం' అనే ఇతి వృత్తాన్ని తీసుకున్నారు. ఈరోజు బాలకార్మికులపై అవగాహన పెంచడానికి మార్పుకోసం ఉద్యమానికి, బాలకార్మికులు లేని భవిష్యత్తుకు సహకరించడానికి నిర్ణయాలు తీసుకుంటారు. కొన్ని దేశాలలో ఐదు నుండి 14 సంవత్సరాల మధ్య వయస్సు ఉన్నవారిని, ఇంకొన్ని దేశాలలో ఐదు నుండి 18సంవత్సరాల మధ్యలో ఉన్న వారిని బాలలుగా పరిగణిస్తారు. బాల్యాన్ని నాశనం చేసే రీతిలో బాలల శారీరక, మానసిక అభివృద్ధికి ఆటంకమై కనీస అక్షరాస్యతను వినోదాన్ని కూడా పొందని వారిని బాలకార్మికులని అంటారు. బాలకార్మిక వ్యవస్థ ఒక భారత దేశానికే పరిమితం కాలేదు.అభివృద్ధి చెందిన దేశాల్లో సైతం బాలకార్మికులు ఉన్నారు.అంతర్జాతీయ కార్మిక సంస్థ నివేదిక ప్రకారం వ్యాప్తంగా 16 కోట్ల బాలకార్మికులున్నారు. వీరిలో 6.3 కోట్లు బాలికలు, 9.7 కోట్లు బాలురు. వీరిలో 7.9 కోట్లు ప్రమాదకరమైన పరిశ్రమలలో పనిచేస్తున్నారు. ప్రపంచంలో వీరు ప్రతీ పది మందిలో తొమ్మిది మంది ఆఫ్రికా, ఆసియా, పసిఫిక్ ప్రాంతాలలో ఉన్నారు. అత్యధికంగా సబ్‌సహారాన్ ఆఫ్రికా ప్రాంతంలో 8.66కోట్లు నమోదయ్యారు. వీరిలో 70 శాతం వ్యవసాయరంగంలో 20 శాతం సేవారంగంలో, 10శాతం ఇతర పరిశ్రమలలో పనిచేస్తున్నారు. గ్రామీణ ప్రాంతాలలో బాలకార్మికుల ప్రాబల్యం పట్టణ ప్రాంతాల్లో కంటే మూడు రెట్లు ఎక్కువ. నాడు, నేడు ఎప్పుడైనా ప్రధాన కారణం పేదరికమే. ఈ సమస్య 16, 17వ శతాబ్దాల నాటికే ఉందని చరిత్ర చెబుతుంది. పేద దేశాలలో పేద ప్రజలు వారి పిల్లలను ఆర్థిక అవసరాల కోసం వేరొకరికి అమ్మేసేసారు. కొనుగోలుదారులు పనులు చేయించుకునేవారు.ఇలాంటి బానిసలందరూ బాలకార్మికులే. పారిశ్రామిక విప్లవం తరువాత ఫ్యాక్టరీలలో పెద్దల కంటే తక్కువవేతనానికే పిల్లలు పనులలో కుదరడం వలన వీరి సంఖ్య పెరిగింది. తరువాత కాలంలో అన్నిరంగాల్లో బాల కార్మికులు పెరుగుతూ వచ్చారు. కోవిడ్ అనంతరం పెరిగిన ఆర్థిక అవసరాలు,పాఠశాలలు మూసివేతలు,ఇంటిపెద్దఉపాధి కోల్పోవడం, వ్యాపారంలో నష్టాలు, తల్లిదండ్రులమరణాలు, యుద్ధాలు, ప్రకృతి వైపరీత్యాలు బాలకార్మిక సంఖ్య వృద్ధికి దోహదపడ్డాయి. 2023సంవత్సరం చివరినాటికి వీరి శాతం పెరుగుతుందని ఐయల్ఓ తెలిపింది. నేడు ఎక్కువగా వ్యవసాయరంగం, గృహసంబంధ పనులు, బాణాసంచా, వస్త్ర, బొమ్మలు, గొడుగులు తయారీలోను, గనులు మైనింగ్ లాంటి రంగాలలో అధికంగా ఉన్నారు. ఇంకా వ్యవసాయ,




పాడి, మత్స్య, అటవీ, రిటైల్ రంగాలలో,రెస్టారెంట్, వస్తువులు లోడింగ్, చెత్తఏరుకోవడం, బూట్లు పాలిష్ చేయడం, పారిశ్రామిక యంత్రాల ఆపరేటింగ్‌లో, ఉప్పు,అద్దాలతయారీ పరిశ్రమలలోనూ ఉన్నారు. చైల్డ్‌ట్రాఫికింగ్ వలన అమ్మాయిలు వేశ్యవృత్తులలోకి, అబ్బాయిలను బిచ్చగాళ్లుగా మారుతున్నారు. కొన్నికుటుంబాలలో సంపాదించే వ్యక్తులు తక్కువగానూ, వారి మీద ఆధారపడేవారు ఎక్కువ మంది ఉండడం, చిన్నప్పుడే తల్లిదండ్రులు మరణించడం, రోడ్ల మీద వదిలివేయబడిన పిల్లలు, తప్పిపోయిన పిల్లలు, తల్లిదండ్రుల నిరక్షరాస్యత, తరచూ పిల్లలతో పనికోసం వలసలు వెళ్లడం, పాఠశాలలు దూరంగా ఉండడం, వ్యవసాయరంగంలో పెద్దలకు సాయంగా పిల్లలను తోడుగా ఉంచుకోవడం మొదలైన కారణాలవలన పిల్లలు బాలకార్మికులుగా తయారవుతున్నారు. పద్దెనిమిది సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్నవారికి అంతర్జాతీయ మానవ హక్కుల సంస్థ కొన్ని హక్కులు ప్రసాదించింది. వీటిని బాలలకు అందచేయడంలో ప్రపంచం విఫలమైంది. హక్కులలో కొన్ని చూసినట్లయితే లింగ, జాతి, మతం, కులం, హోదాలతో సంబంధం లేకుండా అందరికీ విద్యను అందచేయాలి. పిల్లలకు వారికి నచ్చిన రంగంలో చదువుకోవచ్చు. ఇంకా జీవించే హక్కు, ఆర్థిక సామాజిక, పర్యావరణ, అభివృద్ధి హక్కులున్నాయి. కాని ఇవి కాగితాలకే పరిమితం అవుతున్నాయి. ఇక మన దేశంలో రాజ్యాంగం బాలలకు కొన్ని హక్కులు కల్పించింది. ఆర్టికల్ 14లో సమానత్వం హక్కు, ఆర్టికల్ 15లో వివక్షతను వ్యతిరేకంగా ఉండే హక్కు, ఆర్టికల్ 21లో వ్యక్తిగత జీవించే హక్కు, ఆర్టికల్ 21(ఎ)లో ఆరుసంవత్సరాల నుండి 14 సంవత్సరాలలోపు పిల్లలందరూ నిర్బంధ ఉచిత విద్యను పొందేహక్కు,ఆర్టికల్ 23లో శ్రమదోపిడీ నుండి రక్షించబడే హక్కు. ఆర్టికల్ 24లో 14 సంవత్సరాల వయసు లోపు గల చిన్నపిల్లల చేత పరిశ్రమలలోనూ, గనులలోనూ, ఇతర ప్రమాదభరిత ఉత్పత్తి ప్రక్రియలలోను పనిచేయించరాదని, ఆర్టికల్ 45లో పిల్లలకు ఉచిత నిర్బంధ విద్యను అందించడం వంటి హక్కులున్నాయి. అలాగే బాలకార్మిక వ్యతిరేక చట్టం 1986లో మనదేశం రూపొందించింది.మనదేశం చాలావరకూ బాలకార్మికులను తగ్గించింది. బాలకార్మికులు ఎక్కువగా ఉండడం వలన ఆయా దేశాల్లో వీరు విద్యకు నోచుకోకపోవడం వలన పేదరికంలోనికి నెట్టబడతారు. సరైన పోషకాహారం లేకపోవడం వలన శారీరకంగానూ, మానసికంగానూ, మేధోపరంగానూ అభివృద్ధి చెందలేరు. ఇవి అనేక వ్యాధులను కలిగిస్తాయి. మారిన కాలానికి అనుగుణంగా విద్య నేర్చుకోకపోవడం వలన పనిచేసే రంగంలో నాణ్యతను కోల్పోయి అక్కడినుండి నెట్టబడి నిరుద్యోగులుగా తయారవుతారు. తరువాత వీరికి ఉపాధి దొరకక దొంగలుగా, స్మగ్లర్లుగా, గుండాలుగా, మాఫియా ముఠా సభ్యులుగా తయారయ్యే అవకాశాలుంటాయి. అసంఘటిత రంగంలో పనిచేసే కారణాన్న హక్కులు, కనీస వసతులు మృగ్యమవుతాయి. తేలిగ్గా మోసానికి గురవుతారు. వారికి కష్టానికి తగిన వేతనం లభించదు.శ్రమదోపిడీకి గురవుతారు. సామాజిక భద్రతాచర్యలు వర్తించవు.వేతనాలు అతి తక్కువ. పని పరిస్థితులు భయంకరంగా ఉంటాయి.పేదరికాన్ని తగ్గించాలి. తల్లిదండ్రులు, కుటుంబంలో వయోజనులు జీవనోపాధి పొందితే పిల్లలు పనిచేయాల్సిన అవసరం ఉండదు. పని చేసే బాలకార్మికులను గుర్తించి విద్యనందించాలి. చట్టాలను ఉల్లంఘించే వ్యక్తుల మీద, సంస్థల మీదచర్యలు తీసుకోవాలి. వీళ్లకు ప్రత్యేకపాఠశాలలు తెరవాలి.సరైన పోషకాహారం అందేటట్లు చూడాలి.మానసిక వైద్యులచే కౌన్సిలింగ్ ఇప్పించాలి. కేవలం ప్రభుత్వాలు మాత్రమే ఈ పనిని చేయలేవు. స్వచ్ఛంద సంస్థలు సమాజంలో ప్రతీ ఒక్కరూ సామాజిక బాధ్యతగా తీసుకోవాలి. ఈ అనాగరిక బాలకార్మిక వ్యవస్థను అంతం చేయాలి. ●

# ఢిల్లీలో సామాజికం, గల్లీలో భూస్వామికం!

**బారి అశోక్ యాదవ్**

ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో దేశవ్యాప్తంగా ప్రచార హస్త్రాలుగా కాంగ్రెస్‌పార్టీ తీసుకున్న రాజ్యాంగ రక్షణ, సామాజిక న్యాయం, కులగణన అనేఅంశాలు ఆ పార్టీకి జీవగంజిపోశాయి. దశాబ్దాలుగా ఆదరణకు నోచుకోని వెనుకబడిన కులాల అభ్యున్నతే కాంగ్రెస్‌ని తిరిగి నిలుపగలదని, చారిత్రకంగా వెనుకబడిన కులాలను వారు విస్మరించిన విధానాన్ని సమీక్షించుకోవడంలో తప్పులేదు. వివిధ రాష్ట్రాల్లో అఖిలేష్ యాదవ్, సిద్ధా రామయ్య, స్టాలిన్ లాంటి నాయకుల సహకారాలతోనే వారు ఈ రోజు గౌరవించదగ్గ సీట్లు గెలిచారన్నది వాస్తవం. ఉత్తరప్రదేశ్‌లో మండల్ ఉద్యమ వారసుడు అఖిలేష్ యాదవ్ ధాటికి రాజకీయ ఉద్దండులు ఎవరు తాలలేకపోయారు. దేశవ్యాప్తంగా కాంగ్రెస్‌లో ఇటువంటి పరిస్థితులు పరిణమిస్తున్న సమయంలో తెలంగాణ రాష్ట్రంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం భిన్న వైఖరిని కనబరుస్తుంది.సామాజిక తెలంగాణ, ప్రజాపాలన పేరుతో ఏర్పడిన ప్రభుత్వం సామాజిక న్యాయాన్ని కేవలం ముఖ్యమంత్రి సామాజిక వర్గానికి పరిమితం చేసుకోని వారివారి కుటుంబాలలో సమాన వాటాలు పంచుకుంటున్నారన్న విమర్శలు వస్తున్నాయి. మెజారిటీ వర్గపు ప్రజల ప్రాతినిధ్యం లేని ప్రజాప్రభుత్వం నడపడం తెలంగాణ కాంగ్రెస్‌కే సాధ్యమవుతుంది. ఎమ్మెల్యే ఎన్నికల్లో గెలుపు గుర్రాల పేరుతో అగ్రకులాలకే పట్టంకట్టిన పార్టీలు ఎంపి నామినేటెడ్ పదవుల్లో పూర్తిగా విస్మరించి బిసిలను కేవలం ఓట్లేసే యంత్రాలుగానే చూస్తున్నాయి. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు దూషించిన నాయకులను,అధికారులనే తిరిగి నియమించుకుంటూ ఆరునెలలోనే ప్రజామన్నలను కోల్పోయిందిప్రభుత్వం. ప్రభుత్వ ఏర్పాటే లక్ష్యంగా భారీ ప్రజాకర్షణ హామీలిచ్చిన కాంగ్రెస్ వాటి అమలులో సతమతమవుతుంది. ఉద్యమకారులకు ప్రభుత్వం లోభాగస్వామ్యం చేస్తామన్న ప్రభుత్వం వారిని గుర్తించడంలోనే విఫలమైంది. ప్రభుత్వ ఏర్పాటులో విద్యార్థి నిరుద్యోగుల పాత్ర ఎనలేనిది. ప్రభుత్వం ఏర్పడిన మొదటి సంవత్సరంలోనే రెండులక్షల ఉద్యోగాలు కల్పిస్తామన్న నాయకులు ఇప్పటికీ




కొత్తగా ఒక్క నోటిఫికేషన్ కూడా ఇవ్వలేకపోవడంవారిప్రభుత్వ ప్రతిష్టకు నిదర్శనం. విద్యావ్యవస్థను పునరుద్ధరిస్తామన్న ప్రభుత్వ నూతన విద్యాసంవత్సరం మొదలవుతున్నా ఇంతవరకు పాఠశాల, ఉన్నత విద్యను పట్టించుకున్న పాపానపోలేదు. రుతుపవనాల ఆగమనంతో గ్రామాలలో వ్యవసాయ పనులుమొదలు పెట్టి సన్న,చిన్నకారు రైతులు పెట్టుబడి సాయానికి ఎదురు చూస్తున్నారు. రైతుభరోసా పేరున యేటా ఎకరానికి 15వేలు ఇస్తామన్న కాంగ్రెస్ గెలిచాకవస్తున్న రెండో కారుపంటకుకూడా హామీలను అమలుచేసే ఆలోచనచేయట్లేదు. రాష్ట్రంలో 60శాతానికి పైగా ఓట్లు కలిగిన వెనుకబడిన కులాలను ఆకర్షించ డానికికర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధారామయ్య సమక్షంలో కామారెడ్డి బిసి డిక్లరేషన్‌ని ప్రకటించారు. ఇన్నిరోజులు రాజకీయ అధికార విస్మరణకు గురైన బిసికులాలకు సామాజిక తెలంగాణ నిర్మాణంపేరుతో అధికారంలో భాగస్వాములను చేస్తామన్న హామీలతో ఆశలుచిగురించి కొత్తప్రభుత్వాన్ని ఏర్పాటు చేశారుప్రజలు. కోరుకోని తెచ్చుకున్న నూతన ప్రభుత్వంలో ఆశించిన హామీలేని ఇంకా ఆచరణకు నోచుకోలేదు. ఎన్నికలముందు కులగణన చేస్తామన్న నాయకులు అధికారమొచ్చాక సాధ్యాసాధ్యా లను పరిశీలించకుండానే కేవలం బిసికులగణన చేస్తామని అసెంబ్లీలో తీర్మానంచేయడం ఆశ్చర్యకరం.అత్యంత వెనుకబడిన కులాలకు మంత్రిత్వశాఖను ఏర్పాటు చేస్తామని బిసికార్పొరేషన్ నుండిపదిలక్షల రుణసౌకర్యం కల్పిస్తామన్న ప్రభుత్వం పూర్తిగా విస్మరించింది. స్థానిక సంస్థలతోపాటు ప్రభుత్వసివిల్ కన్‌స్ట్రక్షన్‌లలో మేయింటెనెన్స్ కాంట్రాక్టులలో 42శాతంరిజర్వేషన్లు అమలుచేస్తామన్న ప్రభుత్వం వీటినిఅమలు చేయకుండానే స్థానికసంస్థల ఎన్నికలు నిర్వహించి చేతులుదులుపుకునే ప్రయత్నంచేస్తుంది. ఇకనైనా బిసిలు జాగురుకతతో ఉండివారి వాటాకోసం పోరు చేయాలి. ●

# ప్రభుత్వ ఏర్పాటులో ప్రాంతీయ పార్టీలే కీలకం



డాక్టర్
తిరునహరి శేషు

పద్దెనిమిదోవ లోక్‌సభ ఎన్నికల ఫలితాలలో ఏ పార్టీకి ప్రభుత్వ ఏర్పాటుకు కావలసిన మెజార్టీరాలేదు. గత రెండులోక్‌సభ ఎన్నికలలో భారతీయ జనతాపార్టీ స్వయంగాప్రభుత్వ ఏర్పాటుకు కావలసిన మెజార్టీని సాధించినా ఈ లోక్‌సభ ఎన్నికలలో 240 లోక్‌సభ స్థానాలలో గెలిచి మెజార్టీకి 32 స్థానాల దూరంలో నిలబడిపోయింది. కాబట్టి ఒక దశాబ్దం తర్వాత మరొకసారి కేంద్రంలో సంకీర్ణ ప్రభుత్వం ఏర్పాటు అయింది. 2014, 2019లో కేంద్రంలో ఏర్పాటు అయిన ఎన్డీయే ప్రభుత్వానికి ప్రస్తుతం ఏర్పాటు అవుతున్న ఎన్డీయే సంకీర్ణ ప్రభుత్వానికి స్పష్టమైన తేడా కనిపిస్తుంది. బిజెపికి ప్రభుత్వ ఏర్పాటుకు కావలసిన మెజార్టీ లేకపోవడం వలన ఎన్డీయే మిత్రపక్షాల సహకారంతో మాత్రమే ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయగలుగుతుంది. కాబట్టి గత రెండు ఎన్డీయే ప్రభుత్వాలకి భిన్నంగా ఈ ఎన్డీయే సంకీర్ణ ప్రభుత్వం కనిపిస్తుంది. ఈ లోక్‌సభ ఎన్నికలకు ముందు జాతీయ స్థాయిలో 28 పార్టీలతో ఏర్పాటైన ఇండియా కూటమి కూడా అనూహ్య విజయాలను సాధించి బలమైన పక్షంగా ఎదగడంతో భవిష్యత్తులో దేశ రాజకీయాలలో కీలక పరిణామాలు చోటుచేసుకునే అవకాశాలు కనిపిస్తున్నాయి. జాతీయ రాజకీయాలలో రెండు బలమైన కూటములు రాజకీయాలను రక్తి కట్టించబోతున్నాయి. భారతీయ జనతాపార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడానికి మరొక 32 లోక్‌సభ స్థానాలు అవసరమవుతాయి. అయితే భారతీయ జనతాపార్టీతో ఉన్నఎన్డీయే భాగస్వామ్యపక్షాలు 52లోక్‌సభ స్థానాలలో విజయం సాధించాయి. కాబట్టి ప్రభుత్వ ఏర్పాటులో భాగస్వామ్యపక్షాలు కీలకం కాబోతున్నాయి. మొత్తం ఎన్డీయే భాగస్వామ్య పక్షాలు గెలిచిన 52 లోక్‌సభ స్థానాలలో తెలుగుదేశం పార్టీ గెలిచిన 16 లోక్‌సభ స్థానాలు, జెడియు గెలిచిన 12 లోక్‌సభ స్థానాలు, శివసేన గెలిచిన 7లోక్‌సభ స్థానాలు, లోక్‌జనశక్తి పార్టీ గెలిచిన 5 లోక్‌సభ స్థానాలు కీలకపాత్ర పోషించబోతున్నాయి. ఈ నాలుగు పార్టీలు గెలిచిన 40లోక్‌సభ స్థానాలే ప్రభుత్వ ఏర్పాటులో కీలక భాగస్వామ్యం. ఈ నాలుగు పార్టీల మద్దతు లేకుండా బిజెపి ప్రభుత్వాన్ని ఏర్పాటుచేసే అవకాశాలు దాదాపులేవు. ఎన్డీయే గెలిచిన 292 లోక్‌సభ స్థానాల నుండి ఈనాలుగు పార్టీల మద్దతును మినహాయిస్తే ఎన్డీయే బలం 252 లోక్‌సభ స్థానాలకే పరిమితం అవుతుంది.కాబట్టి కేంద్రంలో బిజెపి తన ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలంటే చంద్రబాబు నాయుడు, నితీష్‌కుమార్ ఏక్‌నాథ్ షిండే చిరాగ్ పాశ్వాన్‌ల మద్దతు కీలకంగా మారింది. 38పార్టీల ఎన్డీయే కూటమిలో బిజెపి తరువాత చెప్పుకోదగిన లోక్‌సభ స్థానాలు గెలిచింది కూడా ఈ నాలుగు పార్టీలే. ఈ నాలుగు పార్టీలు తమ 40 లోక్‌సభ స్థానాల బలంతో ఇండియా కూటమికి మద్దతు



ఇచ్చినా ఇండియా కూటమి కూడా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయగలుగుతుంది. కాబట్టి కొత్త ప్రభుత్వ ఏర్పాటులో ఈ నాలుగు పార్టీలే కీలకం. అలాగే ఈ నాలుగుపార్టీల అధినేతలు దేశ రాజకీయాలలో భవిష్యత్తులో చక్రం తిప్పబోతున్నారు. కాబట్టే కేంద్రమంత్రివర్గ ఏర్పాటులో ఈ నాలుగు పార్టీలకు అవకాశం కల్పించి ఆరుమంత్రి పదవులు కేటాయించారు. దేశంలో ఉన్న ఆరు జాతీయ పార్టీలు 346 లోక్‌సభ స్థానాలలో గెలుపొందితే ప్రాంతీయ పార్టీలు 196 లోక్‌సభ స్థానాలలో విజయం సాధించి ఈ లోక్‌సభ ఎన్నికలలో తమ బలాన్ని పెంచుకున్నాయి. ఎన్డీయే కూటమిలోని ప్రాంతీయ పార్టీలు 52లోక్‌సభ స్థానాలలో విజయంసాధిస్తే ఇండియా కూటమిలో కూడా ప్రాంతీయ పార్టీలదే హవా. ఇండియా కూటమిలోని ప్రాంతీయ పార్టీలు దరిదాపు 128 లోక్‌సభ స్థానాలలో జయకేతనం ఎగరవేసినాయి. ఏ కూటమిలో లేని మరొక ఏడు పార్టీలు 10 లోక్‌సభ స్థానాలలో విజయం సాధించినాయి. సమాజ్‌వాది లాంటి ప్రాంతీయ పార్టీ 37 లోక్‌సభ స్థానాలలో విజయం సాధించి బిజెపి, కాంగ్రెస్‌పార్టీల తరువాత లోక్‌సభలో మూడవ అతిపెద్ద పార్టీగా అవతరించింది.అలాగే తృణమూల్ కాంగ్రెస్, ద్రవిడ మున్నేట్ర కజగం కూడా లోక్‌సభలో తమ ప్రాతినిధ్యాన్ని పెంచుకొని సత్తాచాటాయి. ప్రాంతీయ పార్టీల సహకారం లేకుండా ఏ కూటమి కూడా ప్రభుత్వం ఏర్పాటుచేసే స్థితిలో లేకపోవడం ప్రాంతీయ పార్టీలబలాన్ని చాటిచెబుతుంది. మోడీ ప్రధానిగా మూడోసారి ఏర్పడుతున్న ఎన్డీయే సంకీర్ణ ప్రభుత్వ సుస్థిరతపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ప్రభుత్వ మనుగడ చంద్రబాబు నాయుడు, నితీష్‌కుమార్, ఏక్‌నాథ్ షిండే,చిరాగ్ పాశ్వాన్‌లపై ఆధారపడిఉంది. మహారాష్ట్రలో ఏక్‌నాథ్ షిండే ప్రభుత్వం నిలబడే అవకాశం మళ్లీ గెలిచే అవకాశాలు కనిపించడంలేదు.పల్టీరామ్‌గా పేరుగాంచిన నితీష్‌కుమార్ ఎంతకాలం మోడీప్రభుత్వానికి మద్దతిస్తారో అనే విషయంలో స్పష్టత లేదు. గతంలో మోడీ ప్రభుత్వం రామ్‌విలాస్ పాశ్వాన్ మరణించిన తర్వాత అతని సోదరుడు పశుపతి పాశ్వాన్‌నీ కేంద్రమంత్రివర్గంలోకి తీసుకొని చిరాగ్ పాశ్వాన్‌నీ ఘోరంగా అవమానించింది. అలాగే ఆంధ్రప్రదేశ్‌కి ప్రత్యేకహోదా లాంటి కీలక హామీ విభజన చట్టంలో ఉన్నహామీలు నెరవేర్చకపోతే చంద్రబాబు నాయుడు మద్దతు కొనసాగడంపైకూడా అనుమానాలు ఉన్న నేపథ్యంలో గతంలో చంద్రబాబు నాయుడు, నితీష్‌కుమార్ కాంగ్రెస్‌తోకూడా కలిసిపనిచేసిన నేపథ్యంలో ఎన్డీయే ప్రభుత్వమనుగడ ప్రశ్నార్థకమయ్యే అవకాశాలు కూడా లేకపోలేదు. కేంద్రమంత్రివర్గ ఏర్పాటు తరువాత ఎన్డీయే భాగస్వామ్య పక్షమైన నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీకి ఒక్క మంత్రి పదవి, అది సహాయ మంత్రి పదవి కేటాయించడంతో నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ నేత ప్రఫుల్లపటేల్ అసంతృప్తి వ్యక్తం చేశారు.భాగస్వామ్య పార్టీలకు సముచితమైన స్థానం కల్పించడం కోరుతున్న మంత్రిత్వశాఖలు కేటాయించడం కూడా మోడీకి అంతసులభం కాదు. రాబోయే ఐదుసంవత్సరాలలో భాగస్వామ్య పార్టీలను సంతృప్తిపరచడం వారి డిమాండ్ల పట్ల సానుకూలంగా స్పందించడం వారిలో అసంతృప్తి వ్యక్తం కాకుండా చూసుకోవడం ప్రతిపక్షాల నుండి ఎదురయ్యే రాజకీయ సవాళ్లను ఎదుర్కోవడం మోడీకి కత్తి మీద సాము లాంటిదే. రాజకీయాలు ఎలా ఉన్నా లోక్‌సభలోని రెండు బలమైన పక్షాలు దేశం కోసం దేశ సమస్యల పరిష్కారం కోసం పనిచేస్తాయని ఆశిద్దాం. ●

# ఒడిశా తొలి బిజెపి సీఎంగా మోహన్‌చరణ్ మాఝీ

## డిప్యూటీ సీఎంలుగా కనకవర్ధన్ సింగ్‌దేవ్, ప్రవతి ఫరీదా



**భువనేశ్వర్, జూన్ 11:** ఒడిశాలో మొట్టమొదటిసారి ఏర్పడుతున్న బిజెపి ప్రభుత్వానికి కొత్త సీఎం అభ్యర్థిని ఎంపికచేసారు. మంగళవారం జరిగిన పార్టీ శాసనసభా పక్ష సమావేశంలో నాలుగు సార్లు ఎమ్మెల్యేగా గెలిచిన గిరిజన నాయకుడు మోహన్‌చరణ్‌మాజీని బిజెపిశాసనసభా పక్ష నాయకునిగా ఎంపికచేసారు. కియోంఝర్ నియోజకవర్గం నుంచి మాఝీ నాలుగుసార్లు ఎన్నికయ్యారు. 52 ఏళ్ల వయసున్న మాఝీ ఒడిశా బిజెపికి తొలిసిఎం కావడంతోపాటు పిన్నవయసులోనే సీఎం పదవిని అధిష్టించిన నేతగా రికార్డుసాధించారు. ఆయనతోపాటే కనక్‌వర్ధన్ సింగ్ దేవ్, ప్రవటి ఫరీదాలు డిప్యూటి ముఖ్యమంత్రులుగా ఎంపికయ్యారు. కొత్తసీఎం, డిప్యూటి సీఎంలు బుధవారం సాయంత్రం ప్రమాణస్వీకారంచేస్తారని బిజెపి ఒడిశా ఇన్‌ఛార్జి విజయ్‌పాల్‌సింగ్ తోమర్ చెప్పారు. ముఖ్యమంత్రి ఎంపికకోసం నియమించిన సీనియర్ కేంద్ర మంత్రులు రాజ్‌నాద్‌సింగ్; భూపేందర్ యాదవ్‌లు ఉదయంనుంచి కూడా భువనేశ్వర్‌లో కొత్తగా ఎన్నికయిన ఎమ్మెల్యేలతో అభిప్రాయాలు స్వీకరించారు. బుధవారం ఉదయం కూడా ఎమ్మెల్యేలతో సమావేశం అనంతరం గవర్నర్‌ను కలిసి లేఖ ఇస్తారు. సాయంత్రం మాఝీ ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారంచేస్తారని తోమర్ చెప్పారు. కేంద్ర మంత్రులుగా ప్రమాణం చేసిన అశ్విని వైష్ణవ్, ధర్మేంద్రప్రధాన్, జువల్ ఓరమ్‌లు కూడా సమావేశానికి వచ్చారు. 147 మంది సభ్యులున్న ఒడిశా అసెంబ్లీలో బిజెపి 78 స్థానాలు గెలుచుకుంది. అయితే ఇప్పటివరకూ పార్టీపరంగా సీఎం అభ్యర్థిని నిర్ణయించడంలో జాప్యం జరిగింది. మోడీ.3.0 ప్రభుత్వంలో కేబినెట్ మంత్రిగా ధర్మేంద్రప్రధాన్ ప్రమాణం చేయడంతో ఒడిశా సీఎంం అవకాశాలు లేకుండాపోయాయి. ఆ తర్వాత బ్రజరాజ్‌నగర్ ఎమ్మెల్యే సురేష్ పూజారిపైనా చర్చలు నడిచాయి. ఒకదశలో కాగ్ చీఫ్ గిరిష్ చంద్రముర్మును కూడా ఒడివశా సీఎంగా ఎంపికచేస్తారన్న వార్తలు కూడా నడిచాయి. అయితే ఆయన పేరు ఎక్కడా కేంద్ర పరిశీలకుల వద్దకానీ సమావేశంలో కానీ ప్రస్తావనకు రాలేదు. బిజెపి లెజిస్లేచర్ పార్టీలోనే అభ్యర్థి నిర్ణయం జరుగుతుందని చెప్పిన తోమర్ మంగళవారం సీఎం, డిప్యూటిసీఎంల పేర్లను వెల్లడించడంతో ఒడిశా సీఎం ఎవరన్న సస్పెన్స్‌కు తెరపడింది. ఎమ్మెల్యేల బృందం జగన్నాథ మందిరానికి వెళ్లి ప్రమాణస్వీకారానికి దేదేవుడిని ఆహ్వానించారు. అన్ని శుభకార్యాలకు ఒడిశాలో జగన్నాథుడిని ఆహ్వానించడం సాంప్రదాయం. అందువల్లనే పార్టీ ఆయన ఆశీస్సులు కూడా తీసుకుంటుందని పరీదా చెప్పారు. బిజెపి రాష్ట్ర అద్యక్షుడు మాట్లాడుతూ ఒడిశా పిసిసి చీఫ్‌ను ఇతర రాజకీయ పార్టీలను కూడా ప్రమాణ స్వీకారోత్సవానికి ఆహ్వాని స్తున్నట్లు తెలిపారు. మాజీ సీఎం నవీన్ పట్నాయక్‌ను కూడా ప్రమాణస్వీకారానికి రావాలని ఆహ్వానించారు. ఐదుగురు సభ్యులున్న బిజెపి ఒడిశా యూనిట్ అధ్యక్షుడు మన్మోహన్ సమాల్ ఆధ్వర్యంలో నవీన్ నివాసానికి వెళ్లారు. సాయంత్రం ఐదు గంటలకు జరిగే ప్రమాణ స్వీకార కార్యక్రమానికి రావాలని ఆహ్వానించారు. సీనియర్ నాయకులు సురేష్ పూజారి, బసంత పాండా, సమీర్ మొహభంతి, నిత్యానంద గోండ్ వంటివారు సమాల్ వెంట వెళ్లారు.

# 18న వారణాసికి ప్రధాని మోడీ

## రైతులతో సమావేశం!



**లక్నో, జూన్ 11:** ప్రధాని నరేంద్ర మోడీ మూడో సారి ప్రధానిగా ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం ఈ నెల 18న తొలిసారిగా తన నియోజకవర్గం వారణాసికి వెళ్లనున్నారు. అక్కడ ఆయన 'కిసాన్ సమ్మేళన్'లో పాల్గొనే అవకాశం ఉందని తెలిపారు. మూడోసారి ప్రధానిగా ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత మోడీ వారణాసి వెళ్లడం ఇదే తొలిసారి. వారణాసిలోని రోహానియా లేదా సేవాపురి అసెంబ్లీ నియోజకవర్గంలో రైతుల సదస్సు నిర్వహించే అవకాశం ఉన్నట్లు స్థానిక బీజేపీ నేతలు తెలిపారు. వేదిక ఏర్పాటుకు స్థలం ఎంపిక జరుగుతోందని పేర్కొన్నారు. ప్రధాని మోడీ వారణాసి పర్యటనకు సంబంధించి ఏర్పాట్ల కోసం గులాబ్ బాగ్‌లోని పార్టీ కార్యాలయంలో జిల్లా అధికారుల సమావేశం జరిగిందని కాశీ ప్రాంతానికి బీజేపీ అధ్య క్షుడిగా వ్యవహరిస్తున్న దిలీప్ పటేల్ తెలిపారు. అందుకు సన్నాహాలు ప్రారంభించామన్నారు. వారణాసిలో ప్రధానికి ఘన స్వాగతం పలికేందుకు సిద్ధం కావాలని బీజేపీ కార్యకర్తలను కోరామన్నారు. 2014 లోక్‌సభ ఎన్నికల్లో ప్రధాని మోడీ వరుసగా మూడోసారి వారణాసి స్థానం నుంచి పోటీ చేసి విజయం సాధించారు. ఆయనకే ప్రత్యర్థిగా పోటీ చేసి కాంగ్రెస్ నేత అజయ్‌రాయ్‌ను 1.5లక్షల ఓట్ల తేడాదో ఓడించారు. ఎన్నికల్లో ఎన్డీయే కూటమి గెలుపొంది ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. జూన్ 9న మోడీ మూడోసారి ప్రధానిగా ప్రమాణస్వీకారం చేశారు.

# విమానం అదృశ్యం కథ విషాదాంతం

## మలావీ ఉపాధ్యక్షుడు సౌలస్ షిలియా సహా 10 మంది దుర్మరణం



**బ్లాంటైర్, జూన్ 11:** ఆఫ్రికా దేశమైన మలావీలో విమానం అదృశ్యమైన ఘటన విషాదాంతమైంది. అది పర్వత ప్రాంతాల్లో కూలిపోయిందని, ఈ ఘటనలో ఉపాధ్యక్షుడు సౌలస్ షిలియా సహా 10 మంది దుర్మరణం చెందినట్లు ఆ దేశాధ్యక్షుడు లాజరస్ చక్వేరా వెల్లడించారు. గల్లంతైన విమానం శకలాలను గుర్తించామని.. అందులో ఎవరూ ప్రాణాలతో లేరని తెలిపారు. మలావీ ఉపాధ్యక్షుడు, మరో తొమ్మిది మందిని తీసుకెళ్తున్న సైనిక విమానం జూన్ 10న అదృశ్యమైంది. రాజధాని లిలోంగ్వే నుంచి బయలుదేరిన ఆ విమానం 370 కిలోమీటర్ల దూరంలోని జుజు అంతర్జాతీయ విమానాశ్రయంలో దిగాల్సి ఉంది. ప్రయాణ సమయం 45 నిమిషాలు. అయితే, ప్రతికూల వాతావరణం కారణంగా అక్కడ దిగవద్దని తిరిగి లిలోంగ్వేకు వెళ్లిపోవాలని ఎటిసి సూచించింది. ఈ క్రమంలోనే రాడార్‌తో విమానం సంబంధాలు తెగిపోయాయి. గల్లంతైన విమానం కోసం మలావీ సైన్యం భారీ సెర్చ్ ఆపరేషన్ చేపట్టింది. ప్రతికూల వాతావరణం ఉన్నప్పటికీ వందల మంది సైనికులు, పోలీసులు, అటవీ అధికారులతో ముమ్మరంగా గాలించింది. పొరుగు దేశాల హెలికాప్టర్లు, డ్రోన్లను రంగంలోకి దించింది. అంగోలా దేశ అంతరిక్ష కేంద్రం సహాయాన్ని కోరింది. అమెరికా, బ్రిటన్, నార్వే, ఇజ్రాయెల్ కూడా సహాయం అందించేందుకు ముందుకు వచ్చాయని మలావీ ప్రభుత్వం వెల్లడించింది. ఈ క్రమంలోనే కూలిపోయిన విమాన శకలాలను గుర్తించినట్లు తెలిపింది.

# ఒడిశా పిసిసిచీఫ్ భక్తచరణ్‌దాస్ రాజీనామా




**భువనేశ్వర్, జూన్ 11:** ఒడిశా ఎన్నికల్లో పార్టీ పరాజయంపై కాంగ్రెస్ నేత కేంద్రమాజీ మంత్రి భక్తచరణ్‌దాస్ ఒడిశా పిసిసి పదవికి రాజీనామా చేసారు. అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీఘోర పరాజయానికి నైతిక బాధ్యత వహిస్తూ రాజీనామా చేస్తున్నట్లుప్రకటించారు. అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికల్లో కూడా పార్టీ పనితీరు అధ్వాన్నంగా ఉన్న సంగతి తెలిసిందే. ఎఐసిసి అధ్యక్షుడు మల్లిఖార్జున్‌ఖర్గేకు రాసిన లేఖలో భక్తచరణ్‌దాస్ మాట్లాడుతూ తాను ఒడిశా పిసిసి కమిటీకి చీఫ్‌గా ఈ ఏడాది మార్చి 22వ తేదీ నియమితులయ్యానని, తనపై ఎంతో నమ్మకంతో తనకు పిసిసి పదవి ఇచ్చినందుకు సదా కృతజ్ఞతలు తెలుపుకుంటున్నానని, తనపై నమ్మకంతో పదవి ఇచ్చినందుకు తనశాయశక్తులా అసెంబ్లీ పార్లమెంటు ఎన్నికల్లో పనిచేసానని దురదృష్టం కొద్దీ పార్టీ అఈంచనాలకు తగినట్లుగా ఫలితాలు రాలేదన్నారు. కాంగ్రెస్ అద్యక్షుడుగా మీనుంచి, మాజీ అధ్యక్షుడు రాహుల్‌గాంధీ, ఇతర ఎఐసిసి నాయకులనుంచి అనితరసాధ్యమైన మద్దతు లభించిందని అయినప్పటికీ ఒడిశా ప్రజల తీర్పును శిరసావహించాల్సి వచ్చిందని, తన రాజీనామాను ఆమోదించాల్సిందిగా కోరుతూ దాస్ ఎఐసిసి నేత ఖర్గేకు లేఖరాసారు.

# ముంబయి విమానాశ్రయంలో 33 కేజీల బంగారం పట్టివేత



**ముంబయి, జూన్ 11 :** అంతర్జాతీయ విమానాశ్రయంలో జరిపిన తనిఖీల్లో భారీగా బంగారం పట్టుబడింది. ముంబయి విమానాశ్రయంలో రూ.19కోట్ల విలువైన 33 కేజీల బంగారు కడ్డీలను కస్టమ్స్ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం ముంబయి విమానాశ్రయానికి చేరుకున్న నైరోబీకి చెందిన ఇద్దరు మహిళలు బంగారాన్ని లోదుస్తుల్లో దాచి అక్రమంగా తరలిస్తుండటాన్ని అధికారులు గుర్తించారు. విమాన ప్రయాణికుల నుంచి ఇంత పెద్ద మొత్తంలో బంగారం స్వాధీనం చేసుకోవడం ఈ ఏడాది ఇదే మొదటిసారి అని తెలిపారు. విమానం దిగిన తర్వాత గ్రీన్ ఛానల్ నుంచి బయటకు వెళ్తున్న మహిళా ప్రయాణికురాలు అంజల్ అబ్ది కాలా (26)ను అధికారులు అనుమతి లేని వస్తువుల గురించి ప్రశ్నించగా ఆమె దురుసుగా ప్రవర్తించారు. దాంతో అనుమానం వచ్చిన మహిళా అధికారులు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మహిళ లోదుస్తుల్లో 8 బంగారు కడ్డీల ముక్కలు, హ్యాండ్‌బాగ్‌లో టేప్‌తో చుట్టిన 20 బంగారు కడ్డీల ముక్కలను గుర్తించారు. స్వాధీనం చేసుకున్న బంగారం విలువ మొత్తం రూ.19 కోట్లు ఉంటుందని అధికారులు తెలిపారు. అదే విమానంలో వచ్చిన మరో మహిళా ప్రయాణికురాలు సైదా హుస్సేన్ (24) వద్ద టేప్‌తో చుట్టిన దాచిన 61 బంగారు కడ్డీలను గుర్తించామని అధికారులు పేర్కొన్నారు. ఆమె వద్ద మొత్తం 21.4 కిలోల బంగారం స్వాధీనం చేసుకున్నామన్నారు. ఈ ఇద్దరు మహిళలపై కస్టమ్స్ అధికారులు కేసు నమోదు చేసి కోర్టులో హాజరు పరిచి జ్యుడిషియల్ కస్టడీకి తరలించారు. ప్రాథమిక విచారణలో వారు బంగారం తమది కాదని తెలిపినట్లు అధికారులు పేర్కొన్నారు. అంజల్ తరఫు న్యాయవాది ప్రభాకర్ త్రిపాఠి మాట్లాడుతూ అంజల్ ఎనిమిది నెలల గర్భిణి అని ఈ కేసు అన్యాయంగా ఆమెపై నేరం మోపారని అన్నారు. సైదా అనే మహిళ తన సామాను తీసుకెళ్లమని అంజల్‌ను అభ్యర్థించడంలో ఆమెకు సహాయం చేయబోయి ఈ కేసులో ఇరుక్కున్నారని పేర్కొన్నారు. ఓ గర్భిణి 20 కేజీల బంగారాన్ని శరీరం పైన ఎలా మోయగలదని ప్రశ్నించారు.

# తీరు మారని మొయిజ్జు, ఇటు భారత్‌లో పర్యటన.. అటు ఒప్పందాలపై దర్యాప్తు



**న్యూఢిల్లీ, జూన్ 11:** మహమ్మద్ ముయిజ్జు మాల్దీవులకు అధ్యక్షుడిగా ఎన్నికైన దగ్గరి నుంచి మన దేశంతో దౌత్యపరమైన సంబంధాల్లో ఒడిదొడుకులు నెలకొన్నాయి. ఈక్రమంలోనే కేంద్రంలో కొత్త సర్కార్ ప్రమాణస్వీకర కార్యక్రమంలో కోసం ఢిల్లీ వచ్చిన ఆయన మన నేతలతో కరచాలనాలు చేశారు. అభినందన సందేశాలు పంపారు. ఇక్కడ ఆయన పర్యటిస్తోన్న సమయంలో.. మాల్దీవుల పార్లమెంట్ ఒక తీర్మానాన్ని ఆమోదించింది. తమ గత ప్రభుత్వం భారత్ చేసుకున్న ఒప్పందాలను సమీక్షించే ఉద్దేశంతో తీసుకు వచ్చారు. ఇది రెండు దేశాల సంబంధాలను మరింత దిగజార్చుతుందనే ఆందోళన వ్యక్తం అవుతోంది. హైడ్రోగ్రాఫిక్ సర్వే, ఉతురు థిలా ఫాల్హు డాక్‌యార్డ్ ప్రాజెక్ట్ నిర్మాణం, మానవతాసాయం, సహాయక చర్యల నిమిత్తం మాల్దీవుల సైన్యానికి ఇచ్చిన డార్నియర్ విమానం వంటి వాటి కోసం ఇరుదేశాల మధ్య గత ప్రభుత్వంలో కుదిరిన ఒప్పందాలను ఇప్పుడు పార్లమెంటరీ కమిటీ పరిశీలించనుంది. ఈ ఒప్పందాలు మాల్దీవుల సార్వభౌమత్వానికి ముప్పు కలిగిస్తాయని ఆరోపించడం గమనార్హం. మరోసారి విదేశాంగ మంత్రిగా బాధ్యతలు చేపట్టిన ఎస్.జైశంకర్‌ను దీనిపై పాత్రికేయులు ప్రశ్నించారు. ముయిజ్జుతో నేను సమావేశమయ్యాను. ఆయన ప్రధాని మోడీతో కూడా భేటీ అయ్యారు. విదేశాంగ విధానంలో చర్చల ద్వారా ఈ అంశాలపై ముందుకు వెళ్లాలనుకుంటున్నాను అని చెప్పారు. చైనా అనుకూలుడిగా పేరున్న ముయిజ్జు అధ్యక్షుడిగా ఎన్నికైనప్పటి నుంచి భారత్‌తో అంటీముట్టనట్లుగా వ్యవహరిస్తోన్న విషయం తెలిసిందే. ఇదివరకటి అధ్యక్షుల్లా భారత్‌లో కాకుండా తన తొలి పర్యటన తుర్కియే, ఆ తర్వాత చైనాలో జరిపారు. ఇంకో పక్క భారత్ బలగాలు మాల్దీవులను విడిచి వెళ్లిపోవాలని షరతు విధించారు. దేశంలో చేపడుతున్న పరిశ్రమలు, నిర్మాణ ప్రాజెక్టుల కోసం చైనా వైపు మొగ్గు చూపుతున్నారు. వీటన్నింటి మధ్య భారత్‌తో సన్నిహిత సంబంధాలను మరింత పటిష్టం చేసుకునే దిశగా ప్రధాని మోడీతో కలిసి పనిచేసేందుకు ఎదురు చూస్తున్నట్లు చెప్పారు. ఇరుదేశాల మధ్య సంబంధాలు సానుకూల దిశలో సాగుతున్నాయనే సందేశం తన పర్యటన ద్వారా నిరూపితం అవుతుందని వ్యాఖ్యానించారు. పార్లమెంటరీ కమిటీ దర్యాప్తు చూస్తుంటే ఆయన రెండు నాల్కల ధోరణి తేటతెల్లం అవుతోంది.

# 18న జమ్మూ నుంచి వైష్ణోదేవి ఆలయానికి హెలికాప్టర్ సర్వీసులు



**జమ్మూ, జూన్ 11:** జమ్మూ నుంచి త్రికూట పర్వతాల్లోని మాతా వైష్ణోదేవి క్షేత్రానికి ఈ నెల 18 నుంచి నేరుగా హెలికాప్టర్ సేవలను ప్రారంభించనున్నట్లు ఎస్ఎంవిడిబి ప్రకటించింది. భక్తులకు ఉత్తమ సేవలు అందించాలన్న ఉద్దేశంతో డైరెక్టుగా జమ్మూ నుంచి భవన్ వరకు హెలికాప్టర్ సర్వీసులను మొదలుపెట్టినట్లు వైష్ణోదేవి ఆలయ బోర్డు సిఇఒ అన్షుల్ గార్గ్ తెలిపారు. హెలికాప్టర్ సర్వీసు ప్యాకేజీ బుక్ చేసుకున్నవాళ్లకు బ్యాటరీ కార్ సేవ, ప్రత్యేక దర్శనం, ప్రసాదం, రోప్‌వే సేవలు కూడా కల్పించనున్నారు. వైష్ణోదేవి బోర్డు వెబ్‌సైట్ ద్వారా హెలికాప్టర్ ప్యాకేజీని బుక్ చేసుకోవచ్చు. ఆలయం వద్ద ఉన్న పంచీ హెలిప్యాడ్‌లో ల్యాండ్ అయిన తర్వాత భక్తులను నేరుగా భవన్ కు తీసుకెళ్తారు. దర్శనం తర్వాత భైరన్ ఆలయానికి వెళ్లేందుకు కేబుల్ కార్ టికెట్‌ను కూడా కల్పిస్తారు. ప్రస్తుతం కాట్రా, సంజిచాట్ నుంచి మాత్రమే వైష్ణోదేవి ఆలయానికి హెలికాప్టర్ సేవలు అందుబాటులో ఉన్నాయి. రయిసి జిల్లాలో ఉన్న వైష్ణోదేవి ఆలయానికి ప్రతి యేడాది కోటి మంది భక్తుల వరకు వస్తుంటారు.

# ఎంపిగా ఉంటా.. ఎమ్మెల్యే సీటు వదిలేస్తా

## సమాజ్‌వాది పార్టీ చీఫ్ అఖిలేష్ యాదవ్



**న్యూఢిల్లీ, జూన్ 11:** సమాజ్‌వాది పార్టీ అధ్యక్షుడు అఖిలేష్ యాదవ్ కీలక నిర్ణయం తీసుకున్నారు. ఇటీవల ఘన విజయం సాధించిన యూపిలోని కన్నౌజ్ లోక్‌సభ నియోజకవర్గం ఎంపిగా ఆయన కొనసాగనున్నారు. ఉత్తరప్రదేశ్ కర్హల్ అసెంబ్లీ సీటుకు రాజీనామా చేయనున్నారు. ఈ విషయాన్ని అఖిలేష్ యాదవ్ ప్రకటించారు. కాగా, కర్హాల్, మెయిన్‌పురి కార్యకర్తలను తాను కలుసుకున్నానని, రెండో చోట్ల ఎన్నికల్లో గెలిచినందున ఒక సీటును వదులుకోవాల్సి ఉంటుందని తెలియజేశానని అఖిలేష్ తెలిపారు. త్వరలోనే విధాన సభను వదులుకోనున్నట్లు చెప్పారు. మరోవైపు, సమాజ్‌వాది పార్టీ ప్రధాన ప్రతినిధి రాజేంద్రచౌదరి మీడియాతో మాట్లాడుతూ, అఖిలేష్ యాదవ్ లోక్‌సభలో పార్టీ నేతగా వ్యవహరించనున్నారని, ఇందుకు సంబంధించిన లాంఛనాలను ఢిల్లీలో పూర్తి చేయనున్నారని చెప్పారు. ఇందుకుగాను పార్లమెంటరీ పార్టీ నేత ఎంపిక జరగాల్సి ఉందని, అఖిలేష్ అధ్యతక్షతన కొత్తగా ఎన్నికైన ఎంపి లతో సమావేశం ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. ఇండియా కూటమి భాగస్వామిగా సమాజ్‌వాది పార్టీ ఇటీవల జరిగిన ఉత్తరప్రదేశ్ లోక్‌సభ ఎన్నికల్లో 37 స్థానాలను కైవసం చేసుకుంది.

# క్రిమినల్ చట్టాలు, భారతీయ న్యాయ సంహిత 2023 అమలుకు తొలి ప్రాధాన్యత: అమిత్ షా



**న్యూఢిల్లీ, జూన్ 11:** ప్రధానమంత్రి నరేంద్రమోడీ సారథ్యంలో కేంద్ర హోం మంత్రిగా రెండోసారి అమిత్ షా పదవీ బాధ్యతలు స్వీకరించారు. 2019 నుంచి ఆయన హోంమంత్రిగా ఉన్నారు. తిరిగి మోడీ 3.0 ప్రభుత్వంలోనూ అదే శాఖలో ఆయన కొనసాగుతున్నారు. కొత్తగా రూపొందించిన క్రిమిలన్ చట్టాలు, భారతీయ న్యాయ సంహిత 2023, భారతీయ నాగరిక్ సురక్షా సంహిత 2023, భారతీయ సాక్ష్య అధినియం 2023లను తక్షణం అమల్లోకి తీసుకురావడం ఆయన ప్రాధాన్యతా క్రమాల్లో ఒకటిగా ఉంది. అమిత్ షా 2019లో 370వ అధికరణ రద్దు, పౌరసత్వ సవరణ చట్టం తీసుకురావడంలో మోడీ ప్రభుత్వంలో కీలక పాత్ర పోషించారు. ఈసారి పదవీకాలంలో భారతీయ శిక్షాస్మృతి, కోడ్ ఆఫ్ క్రిమినల్ ప్రొసీజర్ అండ్ ద ఇం డియన్ ఎవిడెన్స్ యాక్ట్ స్థానే మరింత సమర్థవంతమైన చట్టలాను అమల్లోకి తీసుకురావడంపై దృష్టి సారించనున్నారు. గత అయిదేళ్లలో ఈశాన్య ప్రాంతాల్లో వ్యూహాత్మక శాంతి ఒప్పందాల ద్వారా శాంతి పునరుద్ధరణ మావోయిస్టుల హింసాకాండకు ముకుతాడు వేయడానికి గట్టి కృషి చేశారు. బిజెపి సిద్ధాం తాల పట్ల అంకితభావం, పార్టీ ఎదుగుదలలో కీలక భూమి పోషించిన అమిత్ షా ప్రధాన మంత్రి మోడీ తర్వాత రెండవ కీలక వ్యక్తిగా ఎదిగారు.

# 'సరదా' కోసం విమానానికి బాంబు బెదిరింపు..13యేళ్ల బాలుడు అదుపులోకి


**న్యూఢిల్లీ, జూన్11 :** ఢిల్లీ నుంచి టొరంటో వెళ్లే 'ఎయిర్ కెనడా' విమానానికి బాంబు బెదిరింపు కేసులో 13 ఏళ్ల బాలుడిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అతడిని విచారించగా.. పలు ఆశ్చర్యకర విషయాలు బయటపడ్డాయి. తనను పట్టుకుంటారా? లేదా? అని చెక్ చేసేందుకు సరదా కోసమే ఢిల్లీ ఎయిర్‌పోర్ట్‌కు తప్పుడు ఈ మెయిల్ పంపినట్లు చెప్పాడని పోలీసులు తెలిపారు.. 'గతంలో ముంబయి విమానాశ్రయంలో చోటు చేసుకున్న ఇలాంటి ఘటన గురించి బాలుడు తెలుసుకున్నాడు. ఈ క్రమంలోనే తప్పుడు బాంబు బెదిరింపు ఈ మెయిల్ పంపాలనే ఆలోచన వచ్చింది. ఇలా చేస్తే పోలీసులు పట్టుకుంటారా లేదా చూడాలనుకున్నాడు. బెదిరింపులకు కొన్ని గంటల ముందే తన ఫోన్‌లో ఈ మెయిల్ ఐడీ సృష్టించాడు. తనతల్లిఫోన్ వైఫై ఉపయోగించి ఉపయోగించి మెయిల్ పంపడు. అనంతరం ఆ ఐడీని డిలీట్ చేశాడు' అని పోలీసులు వెల్లడించారు. భయంతో తల్లిదండ్రులకు ఈ విషయం చెప్పలేదని మరుసటి రోజు బాంబు బెదిరింపు వార్తలు చూసి ఉత్సాహ పడ్డానని అతడు చెప్పినట్లు తెలిపారు. విమానంలో బాంబు ఉదంటూ ఢిల్లీ ఎయిర్‌పోర్ట్‌కు జూన్ 4న రాత్రి ఓ ఈమెయిల్ వచ్చింది. దీంతో విమానాశ్రయంలో హై అలర్ట్ ప్రకటించారు. ఫ్లైట్‌లో తనిఖీలు చేపట్టగా.. ఎలాంటి అనుమానస్పద వస్తువు కనిపించలేదు. 'ఎయిర్ కెనడా' ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేశారు. ఈ క్రమంలో ఉత్తరప్రదేశ్ మేరఠ్‌లో బాలుడిని పట్టుకున్నారు. అతడిని జువనైల్ జస్టిస్ బోర్డు ఎదుట ప్రవేశపెట్టామని తెలిపారు. రెండు ఫోన్‌లను స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు.

# విషవాయువు పీల్చి ముగ్గురు మృతి, మరికొందరి పరిస్థితి విషమం



**పాండిచేరి, జూన్ 11:** కలుషిత వాయువు పీల్చడంతో ఇద్దరు మహిళలు, 15 ఏళ్ల బాలిక మృతి చెందారు. వారి నివాసాల్లోని బాత్‌రూమ్‌లనుంచి వచ్చిన ఈ కలుషిత గ్యాస్ లీక్ అయి ఆ వాయువును పీల్చడం వల్లనే ఈ మరణాలు సంభవించినట్లు అధికారులు నిర్ధారించారు. పుదుచ్చేరిలోని రెడ్డియార్‌పళయంవదనద ఉన్న పుదునగర్‌లో ఈ సంఘటన చోటుచేసుకుంది. మృతులు సెంతమరయి (72), ఆమె కుమార్తె కామాట్చి(55) పొరుగుననే ఉన్న 15 ఏళ్ల సెల్వరాణిలుగా అధికారులు గుర్తించారు. మరో ఇద్దరు భాగ్యలక్ష్మి, ఆమె కుమార్తె కామాట్చిలు కూడా ఈ గ్యాస్‌ను పీల్చడంవల్ల స్పృహ తప్పి పడిపోయారు. వారిని నగరంలోని ఇందిరాగాంధీ ప్రభుత్వ వైద్యకళాశాల పరిశోధనా సంస్థలో చేర్పించారు. మంగళవారం ఉదయం ఎనిమిది గంటలకే ఈ ప్రమాదం జరిగిందని పోలీసులు తెలిపారు. సెంతామార్రై టాయిలెట్‌కు వెళ్లగానే స్పృహ తప్పింది. ఆమె కుమార్తె ఈ వృద్ధురాలిని రక్షించేందుకు మరుగుదొడ్డిలోకి వెళితే ఆమె కూడా ఈ గ్యాస్ పీల్చడంతో స్పృహతప్పి పడిపెఓయింది. పొరుగుననే ఉన్న ఆరోగ్యదాస్ కుమార్తె సెల్వరాణి కూడా ఇదే పరిస్థితిలో స్పృహ తప్పినట్లు అధికారులు తెలిపారు. భాగ్యలక్ష్మి ఆసుపత్రిలోని ఐసియులో ఉంది. రాజేష్‌ఖన్నా అనే వ్యక్తికి ఇందిరా మెడికల్ కళాశాలలో చికిత్సజకరుగుతోంది. జిల్లా కలెక్టర్ ఎ కులోతుంగన్ ఆప్రాంతంలోని నివాసితులను ఖాళీచేయించారు. సుమారు 40 కుటుంబాలు పుదునగర్ నాలుగో వీధిలో నివసిస్తున్నాయి. నివాసితులు మాస్కులు ధరించాలని, ప్రజాపనులశాఖ సిబ్బంది వెంటనే భూగర్భడ్రైనేజిలో వారి మరమ్మతులు ప్రారంభించారు. పైపులైన్లలో ఏర్పడిన బ్లాక్‌లే ఈ దుర్వాసనకు కారణం అయినట్లుగా అధికారులు చెపుతున్నారు. వైద్యులు, నర్సులతో కూడిన బృందం ఇంటింటా పర్యటించి సర్వేలుచేస్తున్నారు. ముఖ్యమంత్రి ఎన్ రంగసామి, ప్రజాపనులశాఖ మంత్రి లక్ష్మీనారాయణన్ సంఘటన ప్రాంతాన్ని సందర్శించి పరిస్థితిఇ తెలుసుకున్నారు. నివాసితులు వారి మరుగుదొడ్లను నేరుగా డ్రైనేజి లైన్లకు కలిపారని, మధ్యలో ఎలాంటి టాయిలెట్‌ఛాంబర్ లేకుండానే కనెక్ట్‌చేయడంవల్లనే ఇలా జరిగిందని చెప్పారు. సంఘటనకు సంబంధించి విచారణ జరిపిస్తున్నామని, విషవాయువు లీక్‌వల్ల మరణం జరిగిందా మరే ఇతర కారణాలు ఉన్నాయా అన్నదానిపైనా విచారణ చేయాలని ఆదేశించినట్లు తెలిపారు.

# లోక్‌సభకు గెలవడంతో పది రాజ్యసభ స్థానాలు ఖాళీ



**న్యూఢిల్లీ, జూన్ 11:** సార్వత్రిక ఎన్నికల్లో పలువురు రాజ్యసభ సభ్యులు పోటీచేసి విజయం సాధించడంతో ఆసభలో ఇపుడు పదిస్థానాలు ఖాళీ అయ్యాయి. రాజ్యసభ సెక్రటేరియట్ ఈ వివరాలను మంగళవారం వెల్లడించింది. 18వ లోక్‌సభకు ఎన్నికైన నేపథ్యంలో జూఇన్4నుంచి వారిరాజ్యసభ సభ్యత్వం నిలిచిపోయినట్లు తెలిపింది. అస్సాం, బీహార్, మహారాష్ట్రలనుంచి రెండేసి స్థానాలు, హర్యానా, మధ్యప్రదేశ్, రాజస్థాన్, త్రిపురలనుంచి ఒక్కొక్కటిచొప్పున ఖాళీ అయ్యాయి. రాజ్యసభ సభ్యులుగా కామాఖ్య ప్రసాద్ తాసా, శరబానంద సోనోవాల్(అస్సాం) బీహార్‌నుంచి మీసాభారతి వివేక్‌కుమార్, మహారాష్ట్రనుంచి ఉదయన్‌రాజే భోంస్లే పియూష్ గోయల్, హరియానానుంచి దీపేందర్‌సింగ్ హుడా, రాజస్థాన్‌నుంచి కేసి వేణుగోపాల్; త్రిపురనుంచి బిప్లబ్‌కుమార్ దేవ్, మధ్యప్రదేశ్‌నుంచి జ్యోతిరాదిత్య సింధియాలు న్నారు. వీరంతా లోక్‌సభ ఎన్నికల్లో ఆయా స్థానాలనుంచి గెలిచారు. రాజ్యసభ సెక్రటేరియట్ నుంచి నోటిఫికేషన్ వెలువడిన నేపథ్యంలో ఈ ఖాళీలభర్తీకి ఎన్నికల కమిషన్ తేదీలు ప్రకటించేందుకు కసరత్తులుచేస్తోంది.

# ఇజ్రాయెల్ దళాలు ముందుకు సాగితే బందీలు బతకరు: హమాస్ హెచ్చరిక



**టెల్అవీవ్, జూన్ 11:** ఇజ్రాయెల్, హమాస్ మధ్య యుద్ధం ప్రారంభమై పది నెలలు కావొస్తున్నా ఇంకా ఆగలేదు. తగ్గేదే లేదంటూ.. ఒకరిపై మరొకరు పరస్పర దాడులు జరుపు కుంటున్నాయి. మరీ ముఖ్యంగా.. హమాస్‌ను అంతమొందించాలన్న లక్ష్యంతో ఇజ్రాయెల్ భీకర దాడులకు పాల్పడుతోంది. అమాయక ప్రజలు చనిపోతున్నా, ప్రపంచ దేశాల నుంచి అభ్యం తరాలు వ్యక్తమవుతున్నా.. వెనక్కు తగ్గకుండా దాడుల పరంపరను కొనసాగిస్తోంది. ఇలాంటి తరుణంలో.. హమాస్ ఓ హెచ్చరిక జారీ చేసింది. ఇజ్రాయెల్ దళాలు ముందుకు సాగితే.. బందీలను చంపాలని హమాస్ నాయకులు ఆదేశాలు జారీ చేశారు. ఇజ్రాయెల్ అధికారుల్ని ఉటంకిస్తూ.. న్యూయార్క్ టైమ్స్ పేర్కొంది. 'ఇజ్రాయెల్ దళాల కదలికలపై అనుమానాలు వచ్చిన వెంటనే..బందీలను హతమార్చండి' అని ముష్కరులకు హమాస్ నాయకుల నుంచి ఆదేశాలు అందాయని ఇజ్రాయెల్ అధికారులు పేర్కొన్నారంటూ న్యూయార్క్ టైమ్స్ వెల్లడించింది. ఇటీవల సెంట్రల్ గాజాలోని నుసెయిరత్ నుంచి నలుగురు బందీలను ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్సెస్ (ఐడిఎఫ్) రక్షించిన తర్వాత.. ముష్కరులకు ఆ దేశాలు అందినట్లు తెలిసింది. ఇదే సమయంలో..ఇజ్రాయెల్ వైమానిక దాడుల వల్లే ముగ్గురు బందీలు చనిపోయారన్న హమాస్ వాదనల్ని ఇజ్రాయెల్ అధికారులు తోసిపుచ్చారు. తమ పోరుల్ని బంధించిన ముష్కరులే.. ఆ ముగ్గురిని హతమార్చారని వాళ్లు ఆరోపించారు. కాగా.. ఇజ్రాయెల్ ఇప్పటిదాకా ఏడుగురు బందీలను విడిపించగలిగింది. కానీ, చాలామంది దాడుల కారణంగా మరణించారు. ఇదిలా ఉండగా ఈ యుద్ధం కారణంగా గాజాలో వేలాది మంది అమాయక ప్రజలు చనిపోతుండటంతో కాల్పుల విరమణకు అమెరికా తీర్మానించింది. దీనిని ఐక్యరాజ్య సమితి భద్రతా మండలి ఆమోదించింది. మే 31న అమెరికా అధ్యక్షుడు జోబైడెన్ రూపొందించిన ఈ తీర్మానానికి 14 ఓట్లు అనుకూలంగా పడ్డాయి. కాల్పుల విరమణకు పిలుపునివ్వడంతో పాటు బందీలను విడుదల చేయాలని ఈ తీర్మానం చేశారు. ఎలాంటి షరతులు లేకుండా, ఆలస్యం చేయకుండా నిబంధనల్ని పూర్తిగా అమలు చేయాలని ఈ తీర్మానం కోరింది. ఇందుకు ఇజ్రాయెల్, హమాస్ అంగీకారం తెలిపాయి. అయితే.. ఈ సంఘర్షణకు శాశ్వత ముగింపునకు హామీ ఇవ్వాలని హమాస్ డిమాండ్ చేయగా.. అందుకు ఇజ్రాయెల్ నిర్ద్వంద్వంగా తిరస్కరించింది. అందుకే యుద్ధం కొనసాగుతోంది.

# హత్యకేసులో ప్రముఖ నటుడు అరెస్టు



**బెంగళూరు,జూన్ 11:** హత్యకేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న ప్రముఖ కన్నడ నటుడు దర్శన్ విచారణ నిమిత్తం పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. మంగళవారం మైసూర్‌లో ఆయనతోపాటు మరో పదిమందిని బెంగళూరు పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. విచారణ నిమిత్తం బెంగళూరుకు తరలించినట్లు స్థానిక మీడియా వెల్లడించింది. పోలీసులు వెల్లడించిన వివరాల ప్రకారం జూన్ 8న రేణుకాస్వామి అనే వ్యక్తి హత్యకు గురయ్యాడు. ఈ కేసు దర్శన్‌పై ఆరోపణలు వచ్చాయి. విచారణలో భాగంగా నిందితుడు దర్శన్ పేరు వెల్లడించారని చెప్పారు. అతడితో నటుడు నిరంతరం టచ్‌లో ఉండేవాడని తెలుస్తోంది. దాంతో దర్యాప్తు నిమిత్తం అయన్ను కస్టడీలోకి తీసుకున్నట్లు వెల్లడించారు.

పశ్చిమగోదావరి,ఏలూరు
వార్త

# తాయిలాలు ఇచ్చి తవ్వేస్తున్నారు...

ఉండి. జూన్11. ప్రభాతవార్త: ఉండి మండలంలో అధికారులకు తాయిలాలు ఇచ్చి యదేచుగా మట్టిని తవ్వేస్తున్నారు. ఈరోజు కనిపించిన మట్టి మరుసటి రోజుకి కనుమరుగవుతుంది. మట్టి మాఫియా కన్ను పడితే మరుచుట్టి రోజుకు మట్టి కనుమరుగు కావాల్సిందే. అది మట్టి దెబ్బ అయినా, చెరువుగట్టైనా, చెరువులో మట్టి అయినా, చేలో మట్టైనా, కాలువ గట్టైనా , పుంత గట్టైనా, మట్టి మాఫియాకు తరిగి, కరిగి పోవాల్సిందే. ఇంత దారుణంగా మట్టి అక్రమ రవాణా భీమవరం పరిసర ప్రాంతాలకు టిప్పర్లు లారీలు ట్రాక్టర్లు మీద తరలిపోతుంటే చూసేవారే గాని ఆపే వారే లేరని విమర్శలు మండలంలో సర్వత్ర వ్యక్తం అవుతున్నాయి. మట్టి అక్రమ రవాణాకు అడ్డుకట్ట వే సే అధికారి లేడనే విమర్శలు మండలంలో జోరుగా వినిపిస్తున్నాయి. దీంతో అక్రమ మట్టి వ్యాపారం మండలంలో మూడు పూలు ఆరు కాయలుగా జోరుగా సాగుతుందని అధికారులే అక్రమ మట్టి రవాణాకు కొమ్ముకాస్తున్నార నే ప్రశ్నలు సర్వత్ర మండలంలో వ్యక్తం అవుతున్నాయి. దీంతో మట్టి మాఫియా రోజురోజుకు చెల్లరేగిపోతుందని వారికి అడ్డుకట్ట వేసే నాధుడే లేడని పలువురు అభ్యుదయవాదులు, ప్రజాసంఘాల నాయకులు వాపోతున్నారు, .దీంతో ప్రభుత్వానికి మైనింగ్ ద్వారా రావాల్సిన ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండిపడుతుందని విమర్శలు సర్వత్రయత్తమవుతున్నాయి. మండల పరిధిలోని ఉండి, పెదపులేరు, చిన్న పుల్లేరు, బొండాడ డ్రైన్ ఆనుకొని ఉన్న ఆయికట్టు ,ఉప్పుగుంట, గ్రామాలలో అక్రమ మట్టి తవ్వకాలు జోరుగా సాగుతున్నాయి. ఆయా గ్రామాల్లో ఈరోజు కనిపించిన మట్టి మరుచుటి రోజుకు కనుమరుగవుతుంది. రోజు టిప్పర్లు, లారీలు, ట్రాక్టర్లు, భీమవరం పరిసర ప్రాంతాలకు మట్టిని అక్రమంగా తరలించేస్తున్నారు. రోజు టిప్పర్లు, లారీలు, ట్రాక్టర్లు, జాతీయ రాష్ట్రీయ, రహదారిపై, పరిమితికి మించిన మట్టి లోడుతో రాకపోకలు సాగిస్తున్న అటువైపు కన్నెత్తి చూసే నాధుడే లేడ నే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. భీమవరం పరిసర ప్రాంతాల్ల మట్టికి మంచి గిరాకీ ఉండటంతో మట్టి వ్యాపారం మూడు పూలు ఆరు కాయలుగా సాగటమే కాకుండా మట్టి మాఫియా కు హద్దు లేకుండా పోతుంది. పరిమితికి మించిన మట్టిలోడుతో లారీలు, టిప్పర్లు ,ట్రాక్టర్లు, రోడ్లపై రాకపోకలు సాధించడంతో మట్టి గడ్డలు రోడ్లపై పడి పలు ప్రమాదాలు సంభవించిన సంఘటనలు మండలంలో కోక్కల్లాలుగా ఉన్నాయి. ఎప్పుడు ఏ రూపంలో మట్టి వాహనాల ద్వారా ప్రమాదం సంభవిస్తుందోనని వాహనదారులు, బాట చారులు, భయందోళనలకు గురి అవుతున్నారు. మట్టి వాహనాల స్పీడ్



కు బెంబేలెత్తిపోతున్నారు. మట్టి వాహనాల రాకపోకలకు స్పీడుకు ఎప్పుడు బ్రేకులు పడతాయోనని ఆశగా ఎదురుచూస్తున్నారు. ఇప్పటికైనా మండల, జిల్లా స్థాయి అధికారులు స్పందించి చెలరేగిన మట్టి మాఫియాకు అడ్డుకట్ట వేసి మట్టి అక్రమ తవ్వకాలను, అక్రమ మట్టి రవాణాను, మట్టి ట్రాక్టర్లు, లారీలు స్పీడ్ కు బ్రేకులు వేసి, రోడ్లు ధ్వంసం కాకుండా, ప్రాణం నష్టం జారకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ప్రజాసంఘాల నాయకులు స్వచ్ఛంద సంస్థ నాయకులు అభ్యుదయవాదులు కోరుకుంటున్నారు.

## చంద్రబాబు కార్యక్రమంలో పాల్గొనడం నా అదృష్టం - ఎమ్మెల్యే

జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : తెలుగుదేశం పార్టీ అధినాయకుడు చంద్రబాబు నాయుడు ను శాసనసభ పక్షనేతగా ఎన్నుకునే మహోన్నత కార్యక్రమంలో పాలు పంచుకోవడం ఎంతో అదృష్టంగా భావిస్తున్నానని చింతలపూడి ఎమ్మెల్యే సొంగా రోషన్‌కుమార్ ఆనందాన్ని వ్యక్తం చేశారు. విజయవాడలో మంగళవారం జరిగిన టీడీపీ సమావేశంలో ఎమ్మెల్యే రోషన్‌కుమార్ పాల్గొన్నారు. టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌ను మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు.




## మీర్జాపురంలో బైక్ ను ఢీకొన్న కారు ఇద్దరు మృత్యువాత

నూజివీడు, జూన్11 ప్రభాతవార్త: బైకు ను కారు ఢీ కొట్టిన సంఘటనలో ఇద్దరు వ్యక్తులు మృతి చెందిన విషాద సంఘటన మంగళవారం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం ఏలూరు జిల్లా నూజివీడు మండలం మిర్జాపూర్ గ్రామం వద్ద రోడ్డు ప్రమాదం ద్విచక్ర వాహనాన్ని కారు ఢీకొట్టడంతో ఈ ప్రమాదం జరిగింది.కృష్ణా జిల్లా పమిడిముక్కల మండలం కపిలేశ్వరం గ్రామానికి చెందిన కొండేటి ఆదిశేషు (63)మైనం అశోక్ (34) లు నూజివీడు మండలం జంగంగూడెంలో అన్నప్రాసన వేడుకలు చూసుకొని తిరిగి వెళుతుండగా ఈ ప్రమాదం జరిగింది. నూజివీడు రూరల్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## కేంద్రమంత్రి శ్రీనివాస్ వర్మ తండ్రి స్వల్ప గాయాలు

### - ఆసుపత్రిలో చేరిక.. ఢిల్లీ నుంచి హుటా హుటిన భీమవరం వచ్చిన శ్రీనివాస వర్మ

భీమవరం జూన్ 11ప్రభాత వార్త కేంద్రమంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ తండ్రి సూర్యనారాయణ రాజు నివాసంలో జారిపడి స్వల్ప గాయాలు పాలవడంతో చికిత్స నిమిత్తం ఆయన్ను భీమవరంలోని ప్రైవేట్ ఆస్పత్రిలో చేర్చారు. సమాచారం అందుకున్న శ్రీనివాస్ వర్మ హుటాకుటిన ఢిల్లీ నుంచి భీమవరం చేరుకున్నారు.. తండ్రి సూర్యనారాయణరాజు చికిత్స పొందుతున్న ప్రైవేట్ ఆస్పత్రికి చేరుకుని ,ఆయనకు జరిగిన ప్రమాదాన్ని తెలుసుకుని చలించి పోయారు.. కంటనీరు పెట్టుకున్నారు. ప్రమాదం వివరాలు తెలుసుకుని చికిత్స వివరాలను వైద్యులను అడిగి తెలుసుకున్నారు. కేంద్రమంత్రి పదవి స్వీకరించిన తర్వాత తొలిసారి శ్రీనివాస్ వర్మ భీమవరం వచ్చారని తెలుసుకుని బిజెపి, టిడిపి నాయకులు పెద్ద ఎత్తున



ఆసుపత్రికి చేరుకున్నారు. మాజీ ఎమ్మెల్యే బండారు మాధవ నాయుడు, పాక వెంకట సత్యనారాయణ ,కోళ్ల నాగేశ్వరరావు, జమీందారు తదితర పలువురు నాయకులు హాజరయ్యి వర్మను పరామర్శించారు.

## చింతలపూడిలో లైవ్ స్క్రీన్ ఏర్పాటు

జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎన్డీయే కూటమి తరపున సీఎం చంద్రబాబు నాయుడు, మంత్రిమండలి బుధవారం ఉదయం 11.27 గంటలకు ప్రమాణ స్వీకారం జరగనున్న సందర్భంగా ఈ ప్రమాణ స్వీకారాన్ని తిలకించడానికి నియోజకవర్గ కేంద్రమైన చింతలపూడి మెయిన్ రోడ్డు గాంధీ బొమ్మ సెంటర్‌లో లైవ్ స్క్రీన్ ఏర్పాటు చేశామని ఎమ్మెల్యే సొంగా రోషన్‌కుమార్ మంగళవారం మీడియాకు తెలిపారు. ప్రతీ ఒక్కరూ ఉదయం 9 గంటలకు విచ్చేసి ప్రమాణ స్వీకార మహోత్సవాన్ని జయప్రదం చేయాలని ఎమ్మెల్యే రోషన్ కోరారు.



## 20% శాతం గీత కార్మికులకు రాయితీ కేటాయించాలి



పోడూరు (పాలకొల్లు ) జూన్-11, ప్రభాతవార్త: మద్యం దుకాణాల కేటాయింపులో గీత కార్మికులకు 20% రిజర్వేషన్ అమలు చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును కోరినట్లు మాజీ శాసన మండల సభ్యులు అంగర రామ్మోహన్ రావు తెలిపారు. మంగళవారం ఉండవల్లిలో చంద్రబాబును కలసిన అంగర ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయనున్న సందర్భంలో శుభాకాంక్షలు తెలిపినట్లు అంగర తెలిపారు.

## మున్సిపల్ కార్యాలయంపై రాజశేఖర్‌రెడ్డి బోర్డు తొలగింపు



జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : జంగారెడ్డిగూడెం పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం వద్ద గల డాక్టర్ వైఎస్.రాజశేఖర్‌రెడ్డి పేరుతో ఉన్న బోర్డును మంగళవారం తొలగించడం జరిగిందని మండల టీడీపీ నాయకులు మీడియాకు తెలిపారు. ఈ మున్సిపల్ కార్యాలయానికి 2019 ఫిబ్రవరి 13వ తేదిన మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ నందమూరి తారక రామారావు పురపాలక సంఘ కార్యాలయం అని నామకరణం చేశారు. అనంతరం వైసీపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఆ పార్టీ నాయకులు అడ్డగోలుగా వైఎస్సార్ పేరు పెట్టారని గుర్తు చేశారు. ఈ కార్యాలయానికి వెంటనే ఎన్టీఆర్ పేరును పెట్టాలని మండల టీడీపీ నాయకులు డిమాండ్ చేశారు.



## నారా లోకేష్‌ను కలిసిన శేషు

జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : ఉండవల్లిలోని తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు నివాసంలో మంగళవారం టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌ను రాష్ట్ర అధికార ప్రతినిధి దాసరి శ్యామ్ చంద్రశేషు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

## భీమవరం సుంకర పద్దయ్య వీధిలో అన్న సమారాధన



భీమవరం జూన్ 11 ప్రభాతవార్త :భీమవరం స్థానిక సుంకరపద్దయ్య వీధిలో ఆంజనేయస్వామి జయంతి ఉత్సవాల్లో భాగంగా దేవాలయం నందు మంగళవారం అఖండ అన్నసమారాధన కార్యక్రమాన్ని కొటికలపూడిగోవిందరావు ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు కొటికలపూడిగోవిందరావు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భీమవరం పట్టణ అధ్యక్షులు చెనమల్ల చంద్రశేఖర్ జనసేన నాయలకు పాల్గొన్నారు.

## జగన్ ఐదేళ్ల పాలన లో పరిశ్రమలు తరలిపోయాయి

### - చంద్రబాబుహయాంలో పరిశ్రమల ఏర్పాటుకు కృషి చేస్తా
### - కేంద్ర ఉక్కు భారీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీనివాస వర్మ

భీమవరం జూన్ 11 ప్రభాతవార్త జగన్మోహన్ రెడ్డి హయాంలో రాష్ట్రంలో ఐదేళ్ల పాలనలో ఒక్క పరిశ్రమ కూడా వచ్చిన సందర్భం లేకపోగా మరోవైపు.. ఉన్న పరిశ్రమలు కూడా పక్క రాష్ట్రాలకు తరలిపో పోయిన పరిస్థితిని చూశాం.... కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల శాఖ మంత్రి భూపతి రాజు శ్రీనివాస వర్మ విమర్శించారు. అందుకు అమర్ రాజా బ్యాటరీ ఉదాహరణగా చెప్పవచ్చని అన్నారు.. మంత్రి శ్రీనివాసవర్మ మంగళవారం నాడు భీమవరం వచ్చారు. ఆయన్ని కలిసిన మీడియాతో కొద్దిసేపు మాట్లాడారు. గత ప్రభుత్వం అనుసరించిన విధానాలు వల్ల రాష్ట్రంలో ఉద్యోగులు నిరుద్యోగులుగా మారే పరిస్థితి ఏర్పడిందన్నారు. ఇటువంటి పరిస్థితుల్లో రాష్ట్రంలో కొత్తగా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ప్రభుత్వం ఏర్పడబోతుందన్నారు. ఈ పరిస్థితిని ఆయన దృష్టికి తీసుకువెళ్లి ఆయనతో మాట్లాడతానని చెప్పారు. నిన్ననే కేంద్రమంత్రి కుమారస్వామి తో కూడా దీనిపై చర్చించినట్లువర్మ చెప్పరు. చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి బాధ్యతలు చేపట్టిన తర్వాత కొత్త పరిశ్రమల ఏర్పాటుకు మాట్లాడతామన్నారు. కొత్త పరిశ్రమంలో ఏర్పాటు చేయడానికి ముందుకు వచ్చే పరిశ్రమగా వేత్తలకు మంచి ప్రోత్సాహం ఇస్తామన్నారు. నిబంధనలను సులభతరం చెయ్యాలి.. అన్ని అనుమతులు ఇవ్వాలి, వెంటనే భూములు కేటాయింపు చేయాలి.. పరిశ్రమలు స్థాపించే వ్యక్తులకు సంస్థలకు భరోసా ఇవ్వాలి అని.. ఈ రకమైన భరోసా ఇచ్చినప్పుడే సంస్థలు పరిశ్రమల ఏర్పాటుకు ముందుకు వస్తాయని గమనించాలన్నారు. కొత్త పరిశ్రమల ఏర్పాటు ద్వారానే రాష్ట్రంలో యువతకు ఉద్యోగాలు వస్తాయన్నారు. ఏదిఏమైనా కొత్త పరిశ్రమల ద్వారానే రాష్ట్రంలో నిరుద్యోగులకుయువతకు ఉపాధి అవకాశాలు, ఉద్యోగాలు పెరిగితాయని అన్నారు. కేంద్ర మంత్రి సదానంద గౌడ సహకారంతో పరిశ్రమలు ఏర్పాటుకు కేంద్ర మంత్రిగా తాను కృషి చేస్తానన్నారు. అలాగే తెలుగుదేశం పార్టీ నుంచి ఇద్దరు కేంద్ర మంత్రులు ఉన్నారని వారి సహకారం తీసుకుని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సహకారంతో రాష్ట్రంలో పెద్ద ఎత్తున పరిశ్రమల ఏర్పాటుకు తీసుకుంటామన్నారు.కొత్తగా పరిశ్రమల ఏర్పాటుకు నా శక్తివంచన లేకుండా కృషి చేస్తానని వర్మ హామీ ఇచ్చారు. తనకు సోమవారం నాడే కేంద్రంలో రెండు శాఖలు భారీ పరిశ్రమ ఉక్కు పరిశ్రమలు కేటాయించారని ఈ రెండు కీలకమైనవేనని పేర్కొన్నారు. రాబోయే ఐదేళ్లలో నియోజవర్గంలోని ప్రజలు అందరి కోసం, వారి ఆకాంక్షల మేరకు శక్తి వంచన లేకుండా పనిచేసే వారి రుణం తీర్చుకుంటాననిఅన్నారు. నేను కేంద్ర మంత్రివర్గంలో స్థానం సంపాదించాలంటే నరసాపురం పార్లమెంటు



సభ్యుడుగా ఎన్నిక కావడమే అన్నారు.. అత్యధిక మెజార్టీతో నరసాపురం పార్లమెంట్ లోని ప్రజలందరూ గెలిపించారని వారందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు చెబుతున్నానని పేర్కొన్నారు. అదేవిధంగా ఆ బిజెపి టీడీపీ జనసేన పార్టీ కార్యకర్తలు నాయకులకు కూడా కృతజ్ఞతలు చెబుతున్నానని అన్నారు. భారతీయ జనతా పార్టీలో సిద్ధాంతం ఆధారంగా పనిచేసే ఒక సాధారణ కార్యకర్తకి తప్పనిసరిగా అవకాశం వచ్చినప్పుడు పార్టీ ప్రోత్సహిస్తుందని చెప్పటానికి తానే చక్కటి ఉదాహరణ అని వర్మ చెప్పారు. తనకు కేంద్ర మంత్రి పదవి రావడం రాష్ట్రంలో ఉన్న లక్షలాదిమంది బిజెపి అసలు సిసలైన సాధారణ కార్యకర్తలకు లభించిన గౌరవం అని భావిస్తున్నానని చెప్పారు.. నాపై నమ్మకం ఉంచి కేంద్రంలో మంత్రి పదవి ఇచ్చిన ప్రధాని మోడీకి, కేంద్ర నాయకత్వానికి ,రాష్ట్ర నాయకత్వానికి కృతజ్ఞతలు తెలుపుకుంటున్నానని శ్రీనివాస వర్మ చెప్పారు.

## హామీ నిలబెట్టుకున్న పార్థసారథి


చనుబండ(చాట్రాయి), జూన్ 11, ప్రభాతవార్త : చాట్రాయి మండలం చనుబండ గ్రామంలోని ఎస్సీ కాలనీలో విద్యుత్ స్తంభం లేక ఇబ్బంది పడుతున్నామని ఎన్నికల సమయంలో కోరగా ఆ హామీని తెలుగుదేశం పార్టీ నాయకులు నిలబెట్టుకున్నారు. విద్యుత్ స్తంభం లేకపోవడం వల్ల వైర్లు కిందకి వెళ్తూ ప్రమాదాలు జరుగుతున్నాయని ఎన్నిసార్లు మొర పెట్టుకున్న అధికారులు గాని నాయకులు గాని స్పందించలేదని ప్రచారాలలో పాల్గొనేందుకు వచ్చినా అభ్యర్థి కొలుసు పార్థసారథికి కాలనీవాసులు పెట్టుకున్నారు. ఎన్నికలు అయిన అనంతరం స్తంభం వేయించి సమస్య పరిష్కరిస్తానని ప్రస్తుతం ఎన్నికల కోడ్ ఉన్నందున చేయుటానికి వీలుపడదని చెప్పారు. ఎన్నికలు



ముగియడంతో పాటు నూజివీడు ఎమ్మెల్యేగా పార్థసారథి ఘనవిజయం సాధించడంతో ఏలూరు జిల్లా తెలుగు రైతు ప్రధాన కార్యదర్శి మోరంపూడి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో మంగళవారం స్తంభం ఏర్పాటు చేయడంతో కాలనీవాసులు హర్షం వ్యక్తం చేస్తూ పార్థసారథికి అభినందనలు తెలియజేశారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చేందుకు అహర్నిశలు శ్రమిస్తామని ఈ సందర్భంగా మోరంపూడి ప్రజలకు హామీ ఇచ్చారు. చనుబండ పంచాయతీలో ఎన్నో సమస్యలు ఉన్నాయని అవకతవకలు కూడా జరిగాయని ఆయన ఆరోపించారు. తెలుగుదేశం పార్టీ ప్రజలకు సంక్షేమ పాలనతో పాటు గ్రామాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారిస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు జక్కంపూడి ప్రదీప్ కుమార్, విస్సంపల్లి ప్రసాద్, రాము, కల్లేపల్లి తరుణ్, విద్యుత్తు లైన్ మాన్ సురేష్ కాలనీవాసులు మహిళలుతదితరులు పాల్గొన్నారు.

## భక్తులతో కిటకిటలాడిన మద్ది దేవాలయం

జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : మండలంలోని గురవాయిగూడెం శ్రీమద్ది ఆంజనేయస్వామి వారి ఆలయంలో మంగళవారం స్వామివారికి ప్రీతికరమైన రోజు కావడంతో తెల్లవారు జాము నుంచి ఆలయ అర్చకులు స్వామివారికి వివిధ పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం స్వామివారు ప్రత్యేక అలంకరణతో భక్తులకు దర్శనమిచ్చారు. స్వామివారికి ప్రీతికరమైన తమలపాకులతో అష్టోత్తర పూజలు నిర్వహించారు. భక్తులు ఆలయం చుట్టూ 108 ప్రదక్షిణలు చేసి, మొక్కులు చెల్లించుకున్నారు. ఏలూరు జిల్లా నుంచే కాకుండా పరిసర జిల్లాల నుంచి తెలంగాణా రాష్ట్రం నుంచి కూడా విచ్చేసిన భక్తులతో ఆలయం కిటకిటలాడింది. భక్తులకు మజ్జిగ చలివేంద్రాలను ఏర్పాటు చేశారు. తడికలపూడికి చెందిన భక్తాంజనేయ భజన మండలి వారిచే హనుమాన్ చాలీసా పారాయణ నిర్వహించారు. దేవస్థానానికి వివిధ సేవల రూపేణా రెండు లక్షల 11వేల 72 రూపాయలు సమకూరిందని ఆలయ కార్యనిర్వహణాధికారి ఆకుల కొండలరావు తెలిపారు. సుమారు 1200మంది భక్తులు స్వామివారి నిత్యాన్నదాన సత్రంలో అన్నప్రసాదాన్ని స్వీకరించారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా పర్యవేక్షకులు జవ్వాది కృష్ణ, కురగంటి రంగారావుల పర్యవేక్షణలో తగిన ఏర్పాటు చేయించామని ఈవో కొండలరావు తెలిపారు.



## సాంఘిక సంక్షేమ వసతి గృహాలలో విద్యార్థుల ప్రవేశాల పురోగతి పై సదస్సు

ప్రభాతవార్త... నరసాపురం : స్థానిక శ్రీ వై ఎన్ కళాశాలలో కళాశాల మరియు సామాజిక సేవా విభాగ సంయుక్త ఆధ్వర్యంలో సాంఘిక సంక్షేమ సచివాలయ సహాయకులకు సదస్సును నిర్వహించారు. ఈ సదస్సులో సహాయ సాంఘిక సంక్షేమ సాధికారత అధికారి శ్రీమతి కె. బాలు సాధన మాట్లాడుతూ, సాంఘిక సంక్షేమ వసతి గృహాలలో విద్యార్థినీ, విద్యార్థుల ప్రవేశాలను ఈ సంవత్సరం మరింత ఎక్కువ చేయాలని, దీని కొరకు మీరందరూ ప్రతీ గ్రామానికి, ఏరియాకు వెళ్లి ప్రజలలో, తల్లిదండ్రులలో వసతి గృహాలలో వసతి ఏర్పాట్లపై అవగాహన కల్పించి వంద శాతం అడ్మిషన్లను చేయాలని, వసతి గృహాలలో ఏటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉండేందుకు చర్యలు ఎప్పటి కప్పుడు చేపట్టి విద్యార్థులకు మరిన్ని అవసరాలను తీర్చుతూ, ఇంటి కన్నా హాస్టల్ మెరుగు అనే భావనను వారిలో కల్పించినట్లయితే అది రాబోయే కాలంలో విద్యార్థులే మనకు పబ్లిసిటీ ఇస్తారని, తద్వారా మనం మరిన్ని ప్రభుత్వ పథకాలను, సౌకర్యాలను కల్పించవచ్చని, వారి అభివృద్ధికి మనం బాటలు వేయవచ్చని ' అన్నారు. ఈ కార్యక్రమాన్ని కళాశాలలో నిర్వహించినందుకు కళాశాల సెక్రెటరీ అండ్ కరస్పాండెంట్ డా సి సత్యనారాయణ రావు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్య క్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి.ఎస్.వి.ఎస్.సాయిబాబా, వైస్ ప్రిన్సిపాల్ బెజవాడ వెంకట రత్నం, కళాశాల డీన్ డా. గంధం శ్రీ రామ కృష్ణ, కళాశాల కార్యాలయ పర్యవేక్షకులు తోట ఏడుకొండలు, మరియు అయిదు మండలాల సచివాలయ సహాయకులు సుమారు వందమంది హాజరయ్యారు.



## టీడీపీ మహిళలు పాదయాత్ర

**జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త :** రాష్ట్ర ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు ఎన్డీయే కూటమి అభ్యర్థిగా ఎన్నికై సీఎంగా ప్రమాణ స్వీకారం చేస్తున్న సందర్భంగా మంగళవారం కొయ్యలగూడెం మండలం గవరవరం నుంచి 50 మంది మహిళలు పాదయాత్ర చేస్తూ జంగారెడ్డిగూడెం మండలం గుర్వాయిగూడెం శ్రీమద్ది ఆంజనేయస్వామి వారి దేవాలయానికి విచ్చేశారు. స్వామివారిని దర్శించుకొని పూజలు జరిపించారు. మార్గమధ్యలో జంగారెడ్డిగూడెంలోని డీసీసీబీ మాజీ చైర్మన్ కరాటం రాంబాబును కలుసుకుని ఆయన అభినందన, ఆశీస్సులు అందుకున్నారు. పాదయాత్ర చేస్తున్న మహిళలను రాంబాబు అభినందించారు. కొయ్యలగూడెం మండల టీడీపీ అధ్యక్షుడు తోట రవి, నాయకులు చుక్కల శోభన్‌బాబు, ఆకుల శ్రీను, రాఘవరాజు నారాయణ, ఆకుల రాము, మహిళా కార్యకర్తలు వద్దిరెడ్డి అలేఖ్య, ఆకుల పద్మ, హేమ, సుధ, ఆకుల భారతి, మార్గాని నీలిమ, మల్లిపూడి దుర్గ తదితరులు పాల్గొన్నారు. గవరవరం నుంచి మద్ది క్షేత్రం వరకు 30 కిలో మీటర్ల పాదయాత్ర చేశారు.



# ప్రభుత్వ పాఠశాలల్లో సౌకర్యాలు వినియోగించుకోండి



అత్తిలి – జూన్ 11:( ప్రభా. వార్త ): బడి ఈడు గల బాలబాలికలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పి ప్రభుత్వం అందించే సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని మంచిలి గ్రామ పెద్ద శీతల వెంకట శ్రీనివాస్ కోరారు. గ్రామంలో ఉపాధ్యాయులు , గ్రామ పెద్దలతో కలసి ర్యాలీని నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలని కోరారు. ర్యాలీ లో కలిగితి దయానంద మూర్తి , ములకపాటి వీర్రాజు, ఉంద్రు శివయ్య , ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నేలపాటి వెంకటరమణ , కెవివి రామారావు, జె. వెంకటేశ్వరరావు , కె. గోపినాధ్, జి. సుధాకర్ ఇతర ఉపాధ్యాయులు , తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ కేంద్రాలకు పిల్లలను పంపండి.



అత్తిలి– జూన్ 11( ప్రభాత వార్త ): అంగన్వాడీ కేంద్రాలకు పిల్లలను తప్పనిసరిగా పంపాలని ఐసిడిఎస్ తణుకు ప్రాజెక్ట్ సిడిపిఓ బి. ప్రమోదాకుమారి కోరారు. అత్తిలి మండలం ఆరవల్లి అంగన్వాడీ కేంద్రంలో గ్రాడ్యుయేషన్ రోజును నిర్వహించారు. మంచిలి పర్యవేక్షకురాలు పి . మహాలక్ష్మి , అంగన్వాడీ కార్యకర్త ఉండ్రాజవరపు రాణి తదితరులు పాల్గొన్నారు.

# జన్మిస్తూ బిడ్డ , తల్లి మరణించరాదు



అత్తిలి – జూన్ 11( ప్రభాత వార్త ) :జన్మిస్తూ బిడ్డ మరణించకూడదని , తల్లి మరణించకూడదని అందుకు త్వరగా గర్భవతులు నమోదు చేసి పౌష్టికాహారం , ఆరోగ్య పరీక్షలపై అవగాహనా కార్యక్రమాన్ని అత్తిలి ప్రాధమిక ఆరోగ్యకేంద్రంలో నిర్వహించారు. గర్భిణీలు , అంగన్వాడీ కార్యకర్తలు ఆరోగ్య సిబ్బంది పాల్గొన్న ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ తణుకు ప్రాజెక్ట్ సిడిపిఓ బి. ప్రమోద కుమారి , పర్యవేక్షకురాలు ఎం.కుమారి , కె. కుమారి , పిహెచ్సి వైద్యకారు కిరణ్మయి , మురళి ప్రమీలాదేవితదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే రఘురామను సత్కరించిన రెవెన్యూ ఉద్యోగులు....



ఉండి .జూన్11. ప్రభాతవార్త.: నియోజకవర్గ ఎమ్మెల్యే కనుమూరి రఘురామకృష్ణం రాజును ఉండి రెవెన్యూ ఉద్యోగులు రఘురామ కార్యాలయంలో మంగళవారం మర్యాదపూర్వకంగా కలుసుకొని పూల బొకే, దుస్సాలు వ తో, సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా రఘురామ కృష్ణంరాజు మాట్లాడుతూ రెవెన్యూ సిబ్బంది ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని సూచించారు. తన సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయని తెలిపారు. విధి నిర్వహణలో అలసత్వం వహించిన, సహించేది లేదన్నారు. మనమంతా ఒకరు నొకరు సహకరించుకొని రైతులకు ప్రజలకు మెరుగైన సేవలు అందిద్దామని తెలిపారు.

## సమాచార హక్కు చట్టం-2005 బోర్డుకు నోచుకోని కార్యాలయం



జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : కేంద్ర ప్రభుత్వం రూపొందించిన సమాచార హక్కు చట్టం–2005 బోర్డు జంగారెడ్డిగూడెం మున్సిపల్ కార్యాలయంలో గత ఆరు నెలలపై నుంచి అధికారులు ఏర్పాటు చేయకపోవడంపై పలువురు సమాచార హక్కు చట్టం అభిమానులు విమర్శిస్తున్నారు. ఈ బోర్డు గురించి మంగళవారం సాయంత్రం స్థానిక మున్సిపల్ కమిషనర్ నరేంద్రకుమార్ దృష్టికి ప్రభాతవార్త విలేఖరి రమణరావు తీసుకురాగా ఆయన స్పందిస్తూ వెంటనే సమాచార హక్కు చట్టం బోర్డు ఏర్పాటుకు చర్యలు తీసుకుంటానని తెలిపారు. మున్సిపల్ మేనేజర్ కేవీ.రమణకు వెంటనే బోర్డు పెట్టించాలని ఆదేశించారు.

## ఉపాధి హామీలో సమస్యలు ఉంటే ఫిర్యాదు చేయండి

ప్రభాత వార్త పెరవలి మండలం : పెరవలి మండలం మంగళవారం ఉపాధి హామీ పనులకు సంబంధించి పిట్టలవేమవారం మల్లేశ్వరం అన్నవరప్పాడు కడింపడు పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధి హామీ పనులకు సంబంధించి ఏవిధమైన ఇబ్బందులు ఉన్నా ఆయనకు 7030620797 నంబర్ ద్వారా సమాచారం అందించాలని కోరారు.

## ఈనెల 13న గ్రామ రెవెన్యూ అధికారుల సమావేశం

పెనుమంట్ర, జూన్–11, ప్రభాతవార్త: ఈనెల 13వ తేదీన గురువారం ఉదయం10.00.గం. లకు గ్రామ రెవెన్యూ అధికారుల రాష్ట్ర అత్యవసర సమావేశం గాంధీనగర్, ప్రెస్ క్లబ్ విజయవాడ నందు ఏర్పాటు చేయడం జరుగుతుందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు భూపతిరాజు రవీంద్ర రాజు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం అప్పలనాయుడు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. కావున రాష్ట్ర ఆఫీస్ బేరర్స్ రాష్ట్ర కమిటీ సభ్యులు, జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు అందరూ తప్పనిసరిగా హాజరు కావలసిందిగా కోరారు.

### మార్టేరులో ప్రమాణ స్వీకారం ప్రత్యక్ష ప్రసారం

పెనుమంట్ర, జూన్–11, ప్రభాతవార్త: మండలంలోని మార్టేరులో కూడలిలో నేడు ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు ప్రమాణ స్వీకారణ కార్యక్రమం మరియు మంత్రి వర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమం ప్రత్యక్ష ప్రసారం ఎల్ సి డి ద్వారా ఏర్పాటు చేయటం జరిగిందని మండల పరిషత్ అభివృద్ధి అధికారి పి పద్మజ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. కావున మండలంలోని ప్రజలు అందరూ ఈ కార్యక్రమాన్ని సద్వినియోగ పరచుకోవలసినదిగా కోరారు.


**పంజాబ్ నేషనల్ బ్యాంక్** ... విశ్వాసానికి మరో పేరు ! (భారత ప్రభుత్వ రంగ సంస్థ)

సర్కిల్ శాస్త్ర సెంటర్, విశాఖపట్నం, డి.నెం. 9-13-45/2/9/1, 8వ అంతస్తు, ఎంవిఆర్ వినాయగర్ సెంటర్, విఐపి రోడ్డు, విశాఖపట్నం-530003

**స్వాధీనత ప్రకటన**

Annexure-13 (Revised SI-10 ) (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ప్రకారము పంజాబ్ నేషనల్ బ్యాంక్ (బ్రాంచ్ పేరు: తాడేపల్లిగూడెం (388800)) యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 నందలి సెక్షన్ 13కు అనుబంధమైన రూలు 3 ప్రకారము సంక్రమించిన అధికారములతో ఋణగ్రహీత: మెస్సర్స్ ఆల్ఫా ఫుడ్ ప్రొడక్ట్స్, ప్రొప్రయిటర్: ఎమ్. విజయ్ కుమార్ వారు తేది. 21-02-2024 నాటికి (అసలు + వడ్డీ) చెల్లించవలసిన బకాయి మొత్తం అకౌంట్ నెం.3888008700100560 (క్యాష్ క్రెడిట్), 388800IL00000082(టెర్మ్‌లోన్), 388800NG00032218 (వెహికల్ లోన్) రూ.32,39,241.53 పై (అక్షరాల ముప్పై రెండు లక్షల ముప్పై తొమ్మిది వేల రెండు వందల నలభై ఒక్క రూపాయల యాభై మూడు పైసలు మాత్రమే) + తేది.01-02-2024 నుండి తదుపరి వడ్డీ వ్యయాలు, ఛార్జీలు మరియు ఇతర ఖర్చులతో కలిపి నోటీసు తేది నుండి 60 రోజులలోగా చెల్లించవలసినదిగా తేది.21-02-2024న డిమాండ్ నోటీసు జారీ చేయబడినది (తేది.30-01-2024న ఎన్.పి.ఏ అయినది).

ఋణగ్రహీత బకాయి సొమ్మును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఈ దిగువ సంతకందారు సదరు చట్టములోని సెక్షన్ 13(4)కు అనుబంధమైన సదరు రూల్స్ నందలి రూలు 8 ప్రకారము తేది.06-06-2024న దిగువ పేర్కొన్న ఆస్తిని స్వాధీన పరచుకోవడమైనదని ప్రత్యేకంగా ఋణగ్రహీత/హామీదారులు/తనఖాదారులు మరియు సాధారణ ప్రజానీకమునకు ఇందుమూలముగా తెలియజేయడమైనది.

సదరు చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8) నిబంధనల ప్రకారం ఋణగ్రహీతలు తమ తనఖా ఆస్తులను విడిపించుకోవడానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించుకొనుటకై శ్రద్ధ వహించవలెను.

ఈ ఆస్తి విషయమై ఎవరు ఎటువంటి లావాదేవీలు జరుపరాదని, ఎటువంటి లావాదేవీలైనా తేది.21-02-2024 నాటికి చెల్లించవలసిన బకాయి మొత్తం రూ.32,39,241.53 పై (అక్షరాల ముప్పై రెండు లక్షల ముప్పై తొమ్మిది వేల రెండు వందల నలభై ఒక్క రూపాయల యాభై మూడు పైసలు మాత్రమే) + తేది.01-02-2024 నుండి తదుపరి వడ్డీ, వ్యయాలు, ఛార్జీలు మరియు ఇతర ఖర్చులు పంజాబ్ నేషనల్ బ్యాంక్ వారి ఛార్జికి లోబడి వుండునని ఇందుమూలముగా ప్రత్యేకించి ఋణగ్రహీత/హామీదారులు/తనఖాదారులు మరియు సాధారణ ప్రజానీకానికి హెచ్చరించడమైనది. డిమాండ్ నోటీసు జారీచేసిన తరువాత చెల్లించిన మొత్తములు తీసివేయబడును.

**స్థిరాస్తి వివరములు**

1. శ్రీ మంజుల వెంకటేశ్వరరావు గారి పేరున గల ఆస్తి : సమాన తనఖాలో గల పశ్చిమ గోదావరి జిల్లా, గణపవరం మండలం, ఎ.గోపవరం, మెయిన్ రోడ్డు, డోర్ నెం.1-4డి, ఆర్.ఎస్.నెం.60-1 వద్ద 150 చ||గ||ల విస్తీర్ణం గల నివాస భూమి మరియు భవనం యావత్తు ఆస్తి. ఆస్తి హద్దులు : తూర్పు : 12 లింకుల వెడల్పు ఉమ్మడి దారి – 52 లింకులు, దక్షిణం: మంజుల వీరయ్య గారి స్థలం – 60 లింకులు, పడమర : ఆత్మకూరి వి. సుబ్రహ్మచార్యులు – 52 లింకులు, ఉత్తరం : పంట బోదె – 58.5 లింకులు.

2. పారేపల్లి దనలక్ష్మి గారి పేరున గల ఆస్తి : సమాన తనఖాలో గల పశ్చిమ గోదావరి జిల్లా, కొయ్యలగూడెం మండలం, నరసన్నపాలెం పంచాయితీ, బయ్యనగూడెం గ్రామం, డోర్ నెం.2-136, ఆర్.ఎస్.నెం.166/3 వద్ద 463.4 చ||గ||ల విస్తీర్ణం గల ఖాళీ స్థలం. ఆస్తి హద్దులు : తూర్పు : 6 అ||ల వెడల్పు రోడ్డు – 86 అ||లు, దక్షిణం : మిరియాల సుబ్బారావు గారి స్థలం – 48.6 అ||లు, పడమర : పారేపల్లి రామారావు గారి స్థలం – 86 అ||లు, ఉత్తరం : ఇనుమల మహేష్ గారి స్థలం – 48.6 అ||లు.

తేది : 06-06-2024
ప్రదేశం: విశాఖపట్నం

సం/- చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి
పంజాబ్ నేషనల్ బ్యాంక్



**DEBTS RECOVERY TRIBUNAL VISAKHAPATNAM**
Ground & 1st Floor, 31-31-21, Sai Baba Street, Narayana Bhawan, Dabagardens, Visakhapatnam-530020.

**Case No. O.A. 64/2024**

Summons under sub-section (4) of section 19 of the Act, read with sub-rule (2A) of rule 5 of the Debt Recovery Tribunals (Procedure) Rule, 1993

SBI (SARB) Represent by it's Chief Manager
VS
M/s. Kamakshi Enterprises & Others

To
D1: M/s. Kamakshi Enterprises, Rep.by it's Managing Partner : Sri K. Kaleswara Rao, S/o. Venkateswarlu & Partner : Sri Chinnam Dasu, S/o. Venkata Ratnam, D.No.5-365, Chenchu Colony, Venkatapuram Panchayat, Eluru, W.G. Dist - 534001.
D2: Shri Kamadula Kaleswara Rao, S/o. Venkateswarlu , Managing Partner : M/s. Kamakshi Enterprises, D.No.5-365, Chenchu Colony, Venkatapuram Panchayat, Eluru, W.G. Dist - 534001.

**SUMMONS TO DEFENDANTS BY PAPER PUBLICATION**

WHEREAS, OA/64/2024 was listed before Hon'ble Presiding Officer/ Registrar on 28/06/2024.

WHEREAS this Hon'ble Tribunal is pleased to issue summons / notice on the said Application under Section 19(4) of the Act, (OA) filed against you for recovery of debts of Rs.4,44,28,108.25 Ps (Application along with copies of documents etc.annexed).

In accordance with sub-section (4) of section 19 of the Act, you, the defendants are directed as under : -

(i) To show cause within 30 days of the service of summons as to why relief prayed for should not be granted;
(ii) To disclosed particulars of properties or assets other than properties and assets specified by the applicant under serial number 3A of the original application;
(iii) You are restrained from dealing with or disposing of secured assets or such other assets and properties disclosed under serial number 3A of the original application, pending hearing and disposal of the application for attachment of properties;
(iv) You shall not transfer by way of sale, lease or otherwise, except in the ordinary course of his business any of the assets over which security interest is created and / or other assets and properties specified or disclosed under serial number 3A of the original application without the prior approval of the Tribunal;
(v) You shall be liable to account for the sale proceeds realized by sale of secured assets or other properties in the ordinary course of business and deposit such sale proceeds in the account maintained with the bank or financial institution holding security interest over such assets.

You are also directed to file the written statement with a copy thereof furnished to the applicant and to appear before Presiding Officer/Registrar on 28-06-2024 at 10:30 A.M. failing the application shall be heard and decided in your absence.

Given under my hand and the seal of this Tribunal on this 10th June, 2024

Sd/- Signature of the Officer
Authorized to issue summons


# ముగిసిన భోదన మరియు పరిశోధన పై వర్క్ షాపు

ప్రభాతవార్త నరసాపురం : స్థానిక శ్రీ వై.ఎన్.కళాశాలలో కళాశాల మరియు ఐ.క్యూ.ఏ.సి. సంయుక్త ఆధ్వర్యంలో రెండవ రోజు సదస్సు వేడుకలు ఘనంగా ముగిసినవి. "బోధన మరియు పరిశోధన పద్దతి " అనే అంశముపై గత రెండు రోజులుగా వర్క్ షాపును నిర్వహిస్తున్న విషయము విదితమే. ఈ వర్క్ షాపులో రెండవ రోజు మూడవ విభాగంలో ముఖ్య అతిధిగా రిటైర్డ్ సైంటిస్ట్ మరియు కళాశాల రీసెర్చ్ ఎడ్వైజర్ ఆర్.వి. సుబ్బారావు విచ్చేసి, 'భోదన పద్ధతులలో నూతన పోకడలు' అనే అంశముపై అధ్యాపకులను ఉద్దేశించి మాట్లాడుతూ, ",ఈ శతాబ్దపు విద్యావేత్తలు నేటి ప్రపంచంలో అభివృద్ధి చెందడానికి అవసరమైన నైపుణ్యాలతో విద్యార్థులను సన్నద్ధం చేయడానికి కొన్ని వినూత్న విధానాలు తెలుసుకోవాలని అవి – యాక్టివ్ లెర్నింగ్, బ్లెండింగ్ లెర్నింగ్ , సహకార అభ్యాసం, విభిన్న సూచన, డ్రామా– ఇన్ ఫార్మ్ టీచింగ్ , సామాజిక–భావోద్వేగ అభ్యాసం, గేమిఫికేషన్ వంటి వాటిని నేటి విద్యావిధానంలో అమరిక చేసి, విద్యార్ధుల ఐ.క్యూ స్థాయిలను పెంపొందించి, వారి జీవిత గమనానికి బాటలు వేయవలసిన అవసరం ఉందని, మెరుగైన అభ్యాసం మరియు సహకారం కోసం కొన్ని సాధనాలుగా ఫ్లిప్ గ్రిడ్, ఒట్టర్.ఐ., డ్రా–ఐ.ఓ, కహూత్ వంటి వేదికలను కూడా అనుసరించవలసిన అవసరం నేటి విద్యావిధానంలో ఎంతో అవసరమని' ఉద్ఘాటించారు. నాల్గవ విభాగంలో ముఖ్య అతిధిగా కళాశాల పి.జి. అసిస్టెంట్ డైరెక్టర్ మరియు మేనేజ్ మెంట్ స్టడీస్ హెడ్ డా. రంగినీడి పార్ధసారధి 'పరిశోధన పద్దతి' అనే అంశముపై మాట్లాడుతూ, 'పరిశోధన పద్దతి అనేది పరిశోధకుడు తమ పరిశోధనను ఎలా నిర్వహించాలనుకుంటున్నారో వివరించే మార్గమని, ఇది పరిశోధన సమస్యను పరిష్కరించడానికి తార్కిక, క్రమబద్ధమైన ప్రణాళికగా, ఒక పద్ధతి ద్వారా లక్ష్యాలను పరిష్కరించే విశ్వసనీయమైన మరియు చెల్లుబాటు అయ్యే ఫలితాలను నిర్ధారించడానికి పరిశోధనకు పరిశోధకుడి విధానం వివరిస్తుందని,




ముఖ్యంగా మనం, ఏ అంశంపై పరిశోధన చేయాలి ? అని ఆలోచించి, ఇప్పటి వరకు రాని, లేని అంశముపై సరైన పరిశోధన చేసినట్లైతే అది భావి తరాల వారికి మరిన్ని పరిశోధనలను చేసేలా ఉంటుందని, తద్వారా అనేక కొత్త విషయాలను ఎప్పటికప్పుడు ప్రశ్నాపత్ర రూపంలో మనం చేసే సర్వేల ద్వారా తెలుసుకోవచ్చని' విశ్లేషించారు. తదుపరి ఐ.క్యూ.ఏ.సి. కో ఆర్డినేటర్ డా. ఎం. మాణిక్యం మాట్లాడుతూ, 'నాక్ విధి, విధానాలను మరియు రాబోయే రోజులలో నాక్ ప్రశ్నావళి మార్పులను దృష్టిలో ఉంచుకుని, ఇప్పటి నుండి మనం దానికి తగినట్లుగా వివరాలను పొందుపరచుకుంటూ, ఫైళ్లను తయారుచేసుకోవాలని' సూచించారు. అటు పిమ్మట సదస్సు ముగింపు వేడుకలను ఘనంగా నిర్వహించారు. చివరగా కళాశాల వైస్ ప్రెసిడెంట్ పొన్నపల్లి శ్రీ రామారావు గారు ముగింపు సభకు అధ్యక్షత వహించి మాట్లాడుతూ, 'భోధన మరియు పరిశోధన పద్ధతులు అనే అంశం ఎప్పటి కప్పుడు కొత్తగానే ఉంటుందని, అది నిరంతర ధారావాహిక అని' చమత్కరించి, ఇటువంటి సదస్సును నిర్వహించిన కళాశాల ప్రిన్సిపాల్ ని, ఐ.క్యూ.ఎ.సి. విభాగాన్ని అభినందించారు. ఈ కార్యక్రమం లో కళాశాల ప్రిన్సిపాల్ డా. జి.ఎస్.వి.ఎస్. సాయిబాబా, పి.జి. సెంటర్ డైరెక్టర్ డా. నిమ్మల చింతారావు, కళాశాల డీన్ డా. గంధం శ్రీ రామకృష్ణ, వైస్ ప్రిన్సిపాల్ బెజవాడ వెంకట రత్నం, హెచ్.ఆర్.డి. సెంటర్ డైరెక్టర్ డా. చినమిల్లి శ్రీనివాసు, ఆర్గానిక్ కెమిస్ట్రీ హెడ్ పి సుబ్రహ్మణ్యం, ఐ.క్యూ.ఎ.సి. కో ఆర్డినేటర్ డా. ఎం. మాణిక్యం మరియు అధ్యాపకులు పాల్గొన్నారు.


**IN THE DEBTS RECOVERY TRIBUNAL AT VISAKHAPATNAM**
Gr. & 1st Floor, Sri Narayana Bhawan, Sai Baba Street, Dabagardens, Visakhapatnam-530020.

**O.A. No.1035 / 2023**

Summons under sub-section (4) of section 19 of the Act, read with sub-rule (2A) of rule 5 of the Debt Recovery Tribunal (Procedure) Rules, 1993

Between:
State Bank of India, SME Bhimavaram Branch, Bhimavaram, West Godavari District, Rep.by it's Chief Manager ... Applicant
And:
1. M/s. Sri Venkata Lakshmi Trading Company, Rep.by it's Managing Partner : Sri Vadapalli Jagan Mohana Rao, 2. Sri Vadapalli Jagan Mohan Rao, 3. Smt. Vadapalli Bhanumathi, 4. Sri Vadapalli Venkateswara Rao, 5. Sri Vadapalli Veera Venkata Brahmaji ... Defendants
To
1. M/s. Sri Venkata Lakshmi Trading Company, Rep.by it's Managing Partner : Sri Vadapalli Jagan Mohan Rao, S/o. Krishna Rao, D.No. 18/34, West Railway Gate Road, Dumpagadapa Road, Opp: Padma Sri Rice Mill, Akiveedu, West Godavari District, Andhra Pradesh - 534325.
2. Sri Vadapalli Jagan Mohan Rao, S/o. Krishna Rao, D.No.10-142/7, Sri Krishna Devaraya Nagar, Madivada Post, Akiveedu, West Godavari District, Andhra Pradesh - 534235. .... Defendants

**SUBSTITUTED SERVICE OF SUMMONS TO THE DEFENDANTS 1 & 2 BY WAY OF PAPER PUBLICATION**

WHEREAS, OA /1035/2023 was listed before Hon'ble Presiding Officer/ Registrar on 20/09/2024.

WHEREAS this Hon'ble Tribunal is pleased to issue summons / notice on the said Application under Section 19(4) of the Act, (OA) filed against you for recovery of debts of Rs.1,71,63,863.67/- (application along with copies of documents etc. annexed).

In accordance with sub-section (4) of section 19 of the Act, you the defendants are directed as under : -

(i) to show cause within 30 days of the service of summons as to why relief prayed for should not be granted;
(ii) to disclose particulars of properties or assets other than properties and assets specified by the applicant under serial number 3A of the original application;
(iii) You are restrained from dealing with or disposing of secured assets or such other assets and properties disclosed under serial number 3A of the original application, pending hearing and disposal of the application for attachment of properties;
(iv) You shall not transfer by way of sale, lease or otherwise, except in the ordinary course of his business any of the assets over which security interest is created and / or other assets and properties specified or disclosed under serial number 3A of the original application without the prior approval of the Tribunal;
(v) You shall be liable to account for the sale proceeds realized by sale of secured assets or other assets and properties in the ordinary course of business and deposit such sale proceeds in the account maintained with the bank or financial institutions holding security interest over such assets.

You are also directed to file the written statement with a copy thereof furnished to the applicant and to appear before Presiding Officer/Registrar on 20/09/2024 at 10:30 A.M. failing the application shall be heard and decided in your absence.

Given under my hand and the seal of this Tribunal on this 06th June, 2024

Signature of the Officer
Authorized to issue summons



**IN THE DEBTS RECOVERY TRIBUNAL AT VISAKHAPATNAM**
Ground & 1st Floor, Sri Narayana Bhawan, Sai Baba Street, Dabagardens, Visakhapatnam-530020.

**O.A No. 1284/2023**

Summons under sub-section (4) of section 19 of the Act, read with sub-rule (2A) of rule 5 of the Debt Recovery Tribunal (Procedure) Rules, 1993

Between:
State Bank of India, Stressed Assets Recovery Branch, Balaji Nagar, Siripuram Junction, Administrative Unit, Visakhapatnam rep.by it's Chief Manager .... Applicant
And:
Kathula Sri Satya Vara Prasad ... Defendant
To,
Sri Kathula Sri Satya Vara Prasad, S/o. Yeko Narayana, Flat No.101, Karthikeya Apartments, Karthikeya Nagar, Narsapur Mandal, West Godavari District, Andhra Pradesh - 534275. ...Defendants

**SUBSTITUTED SERVICE OF SUMMONS TO THE DEFENDANTS BY WAY OF PAPER PUBLICATION**

WHEREAS, OA/1284/2023 was listed before Hon'ble Presiding Officer/ Registrar on 30/09/2024.

WHEREAS this Hon'ble Tribunal is pleased to issue summons / notice on the said Application under Section 19(4) of the Act, (OA) filed against you for recovery of debts of Rs.69,33,233.83/- (Application along with copies of documents etc.annexed).

In accordance with sub-section (4) of section 19 of the Act, you, the defendants are directed as under : -

(i) To show cause within 30 days of the service of summons as to why relief prayed for should not be granted;
(ii) To disclosed particulars of properties or assets other than properties and assets specified by the applicant under serial number 3A of the original application;
(iii) You are restrained from dealing with or disposing of secured assets or such other assets and properties disclosed under serial number 3A of the original application, pending hearing and disposal of the application for attachment of properties;
(iv) You shall not transfer by way of sale, lease or otherwise, except in the ordinary course of his business any of the assets over which security interest is created and / or other assets and properties specified or disclosed under serial number 3A of the original application without the prior approval of the Tribunal;
(v) You shall be liable to account for the sale proceeds realized by sale of secured assets or other assets and properties in the ordinary course of business and deposit such sale proceeds in the account maintained with the bank or financial institutions holding security interest over such assets.

You are also directed to file the written statement with a copy thereof furnished to the applicant and to appear before Presiding Officer/Registrar on 30-09-2024 at 10:30 A.M. failing the application shall be heard and decided in your absence.

Given under my hand and the seal of this Tribunal on this 06th June, 2024

Sd/- Signature of the Officer
Authorized to issue summons


# ఎన్ సిసి శిక్షణతో ఉజ్వల భవిష్యత్..



ప్రభాతవార్త : ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా సంకల్పబలం, క్రమశిక్షణ ఉంటే జీవితంలో ఏమైనా సాధించవచ్చని జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ పేర్కొన్నారు. మంగళవారం పెదవేగిలోని జవహర్ నవోదయ విద్యాలయంలో నిర్వహిస్తున్న ఎన్ సిసి వార్షిక శిక్షణా కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జీవితంలో క్రమశిక్షణ అనేది ఎంతో ముఖ్యమని విద్యార్థి దశ నుండి క్రమశిక్షణ అలవాటు చేసుకున్నట్లయితే జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చన్నారు. మానసికంగా మంచి సంకల్పాన్ని తలచుకొని ముందుకు వెళ్లితే ఉన్నత శిఖరాలకు ఎదిగేందుకు ఎవ్వరూ మనల్ని ఆపలేరని పేర్కొన్నారు. క్రమశిక్షణ, సానుకూల దృక్పదాన్ని అలవర్చుకోవడంతోపాటు సమస్య ఎదురైనప్పుడు కంగారు పడకుండా ఆసమస్య నుండి బయటపడేందుకు ఆలోచన చేయాలన్నారు. ఈ సందర్భంగా తన శిక్షణా సమయంలో హవల్దార్ సత్యరాజ్ అందించిన స్ఫూర్తిని ఎప్పటికీ మరువలేనన్నారు. తన జీవితకాలంలో సంభవించిన వివిధ పరిణామాలను వివరిస్తూ ప్రతి ఒక్కరి జీవితంలో జారుడుమెట్లు ఉంటాయని, దానితో కుంగిపోకుండా సానుకూల దృక్పదంతో ముందుకు వెళ్లే ప్రయత్నం చేయాలన్నారు. ఎన్ సిసి నేర్పేవాటిలో ముఖ్యమైనది టీమ్ స్పిరిట్ అని ఆయన పేర్కొన్నారు. అదే విధంగా ఒకరికొకరు సహాయపడే అలవాటును కూడా పెంచుకోవాలని ఇదే సమయంలో అర్టిఫిషియల్ ఇంటిలిజెన్సీ పెంచుకోవడం ద్వారా భవిష్యత్ కు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఎన్ సిసి విద్యార్థులుగా రిపబ్లిక్ డే పెరేడ్ లో పాల్గొనే అవకాశం వస్తే ఎట్టి వదులుకోవద్దని ఆయన హితువు పలికారు. ఎన్ సిసి శిక్షణా కార్యక్రమం విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్ ను కల్పిస్తుందని సి సర్టిఫికెట్ పొందడం ద్వారా ఉద్యోగ అవకాశాలను ఎంతో ఉపయోగపడుతుందన్నారు. శిక్షణ కార్యక్రమంలో అధికారులు చెప్పే ప్రతి విషయాన్ని క్షుణంగా అర్ధం చేసుకోవడంతోపాటు ఆయుధాల ఉపయోగంలో మెలకువతో శిక్షణ పొందాలని ఎన్ సిసి విద్యార్థులకు ఆయన సూచించారు. శిక్షణా సమయంలో వ్యక్తిత్వ వికాసం పెంపొందించుకునేందుకు జీవననైపుణ్యం, జాతీయ సమైఖ్యత, జాతినిర్మాణం అనే అంశాలపై అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు.

# మలేరియా వ్యతిరేక మాసోత్సవం,కార్యక్రమం



ప్రభాత వార్త పెరవలి మండలం : పెరవలి మండలం ప్రాధమిక ఆరోగ్య కేంద్రం, కానూరు పరిధిలో గల కానూరు అగ్రహారం గ్రామంలో మలేరియా వ్యతిరేక మాసోత్సవం,కార్యక్రమం మరియు ర్యాలీ నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో దోమల వల్ల ప్రజలకు వచ్చే వివిధ రకాల జ్వరాలు గురించి వివరించి దోమలను లార్వా దశలోనే నాశనం చేసే విధానం తెలియజేసి మరియు ప్రజలు దోమలు కుట్టకుండా తీసుకోవలసిన జాగ్రత్తలు వివరించితిమి. ఈ అవగాహన కార్యక్రమంలో ప్రజలు,వైద్య సిబ్బంది సూపర్వైజర్స్,హెల్త్ అసిస్టెంట్,ఆశా కార్యకర్తలు మరియు సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## పితానిని, రఘురామకృష్ణంరాజును కలిసిన భూపతి రాజు





పెనుమంట్ర–ప్రభాతవార్త : ఉండి శాసనసభ్యులుగా నూతనంగా ఎన్నికైన కనుమూరి రఘురామకృష్ణంరాజును రాష్ట్ర అధ్యక్షులు. భూపతిరాజు రవీంద్ర రాజు భీమవరం డివిజన్ అధ్యక్షులు కెనడి మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసారు. అదే విధంగా ఆచంట శాసనసభ్యులు గా గెలుపొందిన పితాని సత్యనారాయణను రాష్ట్ర గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు భూపతి రాజు రవీంద్ర రాజు కుటుంబ సమేతంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.

# రూపురేఖలు మారిన యునాని వైద్యశాల





చాట్రాయి,జూన్11, ప్రభాతవార్త : చాట్రాయి మండలం చిత్తపూరు గ్రామంలో ఉన్న యునాని వైద్యశాల రూపురేఖలు మారాయి.గత కొన్నేళ్లుగా యునాని వైద్యశాలలో వైద్యాధికారి లేక కాంపౌండర్ తోనే ఏళ్ల తరబడి ఆసుపత్రి కొనసాగింది.దీనిపై పలుమార్లు ప్రభాతవార్త పలు కథనాలు ప్రచురించిన విషయం విధితమే. అయితే నూతనంగా వైద్యాధికారిని శశికళను నియమించడం తో పాటు కేంద్ర ప్రభుత్వం ఆసుపత్రి రూపురేఖలు మార్చేందుకు నిధులు కేటాయించడంతో కళకళలాడటంతో పాటు డాక్టర్ శశికళ మంచి వైద్య సేవలు అందించడం పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. సుమారు 50 సంవత్సరాల క్రితం నుండి యునాని వైద్యానికి ఈ ప్రాంత ప్రజలు అలవాటు పడి ఉండగా వైద్యాధికారులు లేకపోవడంతో ఆసుపత్రి వెలవెల పోతూ ఉండేది. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి వైద్యాధికారిని నియమించడంపై ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా డాక్టర్ శశికళ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రజలకు తన వంతు సహాయ సహకారాలు అందించటంతో పాటు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు కృషి చేస్తానని చెప్పారు. కావున ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని రుణాన్ని వైద్య సేవలు అందుకోవాలని ఆమె కోరారు.

# భూటాన్ లో ఆధ్యాత్మిక సంగీత కీర్తనలు అందించిన ప్రసాద్ కు సత్కారం



భీమవరం జూన్ 11ప్రభాతవార్త : భూటాన్ దేశంలో 8 రోజులపాటు వివిధ ఆధ్యాత్మిక ధ్యాన కేంద్రంలో ఆధ్యాత్మిక సంగీత కీర్తనలు ఆలపించి బౌద్ధుల ఆశీస్సులు, అభినందనలు, సత్కారాలు పొంది తిరిగి స్వదేశం భీమవరం వచ్చిన పిప్పళ్ల ప్రసాద్ కు కళాకారుల సంఘం అధ్వర్యంలో మంగళవారం స్థానిక వెంకట్రామ థియేటర్ కన్వరెన్స్ హాల్లో అభినందలు తెలుపుతూ సత్కరించారు. పిప్పళ్ల ప్రసాద్ మాట్లాడుతూ ఏప్రియల్ 12న భూటాన్ దేశం ఏకత్వా స్పిరిట్యుయల్ ఆర్గనైజేషన్ చైర్మన్ ప్రబోధ్ అచ్యుత్ తనకు ఆహ్వానం పంపారని, మే నెలలో ఆయా ప్రదేశాలు ధ్యాన కేంద్రాలు తెలుపుతూ ఏర్పాట్లు చేశారని, మే 31 నుంచి జూన్ 10 వరకు భూటాన్ లోని 5 ప్రాంతాలలో సంకీర్తన కార్యక్రమాన్ని నిర్వహించామని అన్నారు. అంతర్జాతీయ ధ్యాన ప్రచార కార్యక్రమాల్లో నాకు ఈ అవకాశం వచ్చిందని, బౌద్ధులు విశేషంగా అశ్వదించారని, 150 ప్రాంతాల వారు ఈ సంకీర్తన కార్యక్రమంలో పాల్గొన్నారని తెలిపారు. కళాకారుల సంఘం కన్వీనర్ చెరుకువాడ రంగసాయి మాట్లాడుతూ గతంలో 12 దేశాల్లో ప్రసాద్ సంకీర్తన కార్యక్రమాలు నిర్వహించారని, విదేశీ కార్యక్రమాల పట్ల త్వరలో కేంద్ర మంత్రి శ్రీనివాస్ వర్మ, ఎమ్మెల్యే అంజిబాబు చేతుల మీదుగా అభినందన సత్కార కార్యక్రమాన్ని నిర్వహిస్తామని అన్నారు. అనంతరం ప్రసాద్ ను సత్కరించారు.

# 'వరదరాజు గోవిందం' ప్రీరిలీజ్



సింహరాశి, శివరామరాజు, ఎవడైతే నాకేంటి లాంటి సూపర్ హిట్ సినిమాలకు దర్శకత్వం వహించిన వి సముద్ర తాజాగా రవి జంగు హీరోగా ప్రీతి కొంగన హీరోయిన్‌గా శివమహాతేజ ఫిలిమ్స్, వి.సముద్ర మూవీస్ బ్యానర్లపై విజయలక్ష్మీ సమర్పణలో వి.సాయి అరుణ్ కుమార్ నిర్మాతగా 'వరదరాజు గోవిందం' చిత్రాన్ని రూపొందిస్తున్నారు. షూటింగ్ పూర్తి చేసుకుని పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలు జరుపుకుంటున్న ఈచిత్రం ఆగస్టులో రిలీజ్‌కు సిద్ధం అవుతోంది. కాగా ఈ చిత్రం టీజర్ రిలీజ్ కార్యక్రమం చిత్ర ప్రముఖులు, శ్రేయోభిలాషుల మధ్య ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ప్రముఖ హీరో సుమన్, నటుడు శుభలేఖసుధాకర్, హీరో రవిజంగు, హీరోయిన్ ప్రీతి కొంగన, ప్రముఖ దర్శకులు రేలంగి నరసింహరావు, ముప్పలనేని శివ, చంద్రమహేష్, రవికుమార్ చౌదరి, శివనాగు, నగేష్ నారదాసి, గోసంగి సుబ్బారావు, అమ్మరాజశేషర్ నిర్మాతల మండలి తదితరులు పాల్గొన్నారు. ప్రముఖ నిర్మాత కెకె రాధ మోహన్ మాట్లాడుతూ, 'మా బ్యానర్లో ఫస్ట్ మూవీ సముద్రతో అధినేత ఫిల్మ్‌తీశాను. అక్కడ నుంచి ఇప్పటి వరకు 14 సినిమాలు నిర్మించాను. సముద్రకి సినిమా అంటే ఫ్యాషన్, కసి. సముద్రతో మా సంస్థలో ఇంకో సినిమా చేయాలని కోరుకుంటున్నాను అన్నారు. హీరో సుమన్ మాట్లాడుతూ, సినిమా హిట్ అవ్వాలని బలంగా కోరుకుంటే అది కచ్చితంగా జరుగుతుంది. ఇక్కడకు వచ్చిన ప్రతి ఒక్కరూ సముద్ర మీద ప్రేమతో వచ్చారు. అందరూ సినిమా హిట్ అవ్వాలని దీవించారు. అది గ్యారెంటీగా హిట్ అవుతుంది. ఈ చిత్రంలో ఒక ముఖ్యమైన పాత్రలో నటించాను. అలు పెరుగని శ్రామికుడిలా సముద్ర ఎప్పుడూ సెట్లో నవ్వుతూ ఈ చిత్రాన్ని అద్భుతంగా తెరకెక్కించాడు అన్నారు. శుభలేఖ సుధాకర్ మాట్లాడుతూ, 'భగవత్ గీత అంటే భారతదేశం.. భారతదేశం అంటే భగవత్ గీత అదే ఈ సినిమా ముఖ్య ఉద్దేశం. ఈ చిత్రంలో ఒక ఇంపార్టెంట్ క్యారెక్టర్ చేశాను. సముద్ర అత్యద్భుతంగా ఈ చిత్రాన్ని తెరకెక్కించారు అన్నారు. దర్శక నిర్మాత వి.సముద్ర మాట్లాడుతూ కృష్ణుడు బ్యాక్ డ్రాప్‌లో ఈ చిత్రాన్ని రూపొందించాం. ఎన్‌టిఆర్, రవితేజ లాగా హీరో రవిజంగు ఫుల్ ఎనర్జిటిక్‌గా చేశాడు. హీరోయిన్ ప్రీతిచక్కగా కోపరేట్ చేస్తూ అద్భుతంగా చేసింది అన్నారు. కేయల్ దామోదర్ ప్రసాద్ మాట్లాడుతూ, ఇప్పుడొచ్చే సినిమాలు అన్నీ కాస్ట్ ఫెయిల్యూర్స్ అవుతున్నాయి. అదికాకుండా చూసుకుంటే బాగుంటుంది. సముద్రకి 24 క్రాఫ్ట్స్ మీద మంచి పట్టుంది. వేస్టేజీ లేకుండా సినిమా తీసే దర్శకుడు సముద్ర అన్నారు. హీరో రవి జంగు మాట్లాడుతూ, హిందీ, హర్యానా, అస్సోంలలో మూవీస్ చేశాను. తెలుగులో సినిమా చేయాలని నా డ్రీమ్. సముద్రగారు నన్ను నమ్మి ఈ సినిమాలో అవకాశం ఇచ్చారు అన్నారు. హీరోయిన్ ప్రీతి కొంగన మాట్లాడుతూ, ఈ చిత్రం లో మంచి క్యారెక్టర్ చేశాను. ఇంత మంచి ఛాన్స్ ఇచ్చిన సముద్ర గారికి థాంక్ అన్నారు.

# తెలుగు ఆడియన్స్‌కు చేరువగా 'మహారాజ'

మక్కల్ సెల్వన్ విజయ్ సేతుపతి మోస్ట్ ప్రెస్టీజియస్ 50వ మైల్‌స్టోన్ మూవీ 'మహారాజ' రిలీజ్‌కి రెడీ అయ్యింది. నితిలన్ సామినాథన్ దర్శకత్వంలో ఫ్యాషన్ స్టూడియోస్, ది రూట్ బ్యానర్స్‌పై సుధన్‌సుందరం, జగదీష్ పళనిసామి ప్రతిష్టాత్మకంగా నిర్మించారు. అనురాగ్ కశ్యప్ పవర్‌ఫుల్ రోల్‌లో నటించారు. విజయ్‌సేతుపతికి ఇది 50వ సినిమా కావడంతో మెమరబుల్ హిట్ అందించడం కోసం దర్శకుడు చాలా కేర్ తీసుకున్నాడు. నిర్మాతలు ఈ ప్రాజెక్ట్‌ని హ్యూజ్ బడ్జెట్‌తో లావిష్‌గా నిర్మించారు. ఇప్పటికే విడుదలైన టీజర్ ట్రైలర్ హ్యూజ్ బజ్‌ని క్రియేట్ చేశాయి. ప్రముఖ డిస్ట్రిబ్యూషన్ హౌస్ ఎన్‌విఆర్ సినిమా ఈ మూవీని ఏపీ, తెలంగాణలలో మ్యాసీవ్‌గా రిలీజ్ చేయనుంది. ఈ సినిమా జూన్ 14న థియేట్రికల్ రిలీజ్ కానున్న నేపథ్యంలో గ్రాండ్‌గా ప్రీ రిలీజ్ ప్రెస్ మీట్ నిర్వహించారు. ప్రీ రిలీజ్ ప్రెస్‌మీట్‌లో హీరో విజయ్ సేతుపతి మాట్లాడుతూ, అందరికీ నమస్కారం. రామోజీరావుకి అంజలి ఘటిస్తున్నాను. ఆయన మృతి ఎంతో బాధ కలిగించింది. హైదరాబాద్‌తో కంటే రామోజీ ఫిల్మ్‌సిటీతోనే నాకు మెమోరీస్ ఉన్నాయి. 2005లో ధనుష్ సినిమా కోసం తొలిసారి ఫిల్మ్‌సిటీకి వెళ్లాను. సినిమాకు సంబంధించి ఏం కావాలో అవన్నీ ఫిల్మ్‌సిటీలో కనిపించడం చూసి స్టన్ అయిపోయాను. ఎన్నో సంవత్సరాలుగా ఎంతో మంది దర్శకులు మంచి సినిమాలు తీస్తున్నారంటే అందులోని సదుపాయాలే కారణం. రామోజీరావు విజన్‌కు ఫిల్మ్‌సిటీనే నిదర్శనం. సినిమా పరిశ్రమకు ఆయన అందించిన సేవలకు కృతజ్ఞతలు. పిజ్జా ప్రమోషన్స్‌కి ఇక్కడికి వచ్చాను. చాలా ఏళ్ల తర్వాత మళ్లీ హైదరాబాద్ ప్రమోషన్స్‌కి రావడం ఆనందంగా వుంది. మహారాజ 50వ సినిమా. ఈ సినిమాపై చాలా కాన్ఫిడెన్స్‌తో వున్నాం. ఈ సినిమాని చాలా మందికి చూపించాం. చూసిన అందరికీ నచ్చింది. తెలుగు ప్రేక్షకులందరూ సినిమాని ఇష్టపడతారనే నమ్మకం వుంది. జూన్ 14న సినిమా విడుదలౌతుంది. తప్పకుండా అందరూ థియటర్స్‌కి వచ్చి సినిమాని చూడాలి' అని కోరారు. హీరోయిన్ మమతామోహన్‌దాస్ మాట్లాడుతూ.. తమిళ్‌లో కొంత బ్రేక్‌తర్వాత చేస్తున్న సినిమా ఇది. ఈ సినిమా భాగంకావడం గర్వంగా వుంది. చాలా మంచి స్క్రిప్ట్ ఇది. యూనిక్ స్క్రీన్‌ప్లే. ఇలాంటి సినిమా ఈ మధ్యకాలంలో చూడలేదు. ఆడియన్స్‌కి ఒక డిఫరెంట్ ఎక్స్‌పీరియన్స్ ఇస్తుంది. సేతుకి నేను పెద్ద ఫ్యాన్‌ని. ఆయనతో వర్క్ చేయడం ఆనందంగా వుంది. డైరెక్టర్ నితిలన్ సామినాథన్ మాట్లాడుతూ, అందరికీ నమస్కారం. మాది చిత్తూరు పక్కన చిన్న విలేజ్. చిన్నప్పటి నుంచి చిరంజీవి, బాలకృష్ణ, నాగార్జున ఇలా అందరి సినిమాలు చూస్తూ పెరిగాను. విజయ్‌సేతుపతి యాబైసినిమాతో మీ అందరినీ కలుసుకోవడం ఆనందంగా వుంది. ప్రేక్షకులు సినిమా అటలే చాలా ఇష్టం, ఫ్యాషన్. ఎన్వీ ప్రసాద్‌గారితో పాటు అందరికీ థాంక్స్' చెప్పారు. అభిరామి మాట్లాడుతూ, చాలా ఏళ్ల తర్వాత తెలుగు సినిమాతో ఇక్కడి రావడం ఆనందంగా వుంది. మంచి కథ, మాస్ ఎలిమెంట్స్, ప్రేక్షకుడికి కావల్సిన అన్ని అంశాలు ఇందులో వున్నాయి. అన్నింటికి మించి విజయ్‌సేతుపతి వున్నారు. డైరెక్టర్ అద్భుతంగా తీశారు అన్నారు.

ప్రీరిలీజ్ ప్రెస్‌మీట్‌లో హీరో విజయ్‌సేతుపతి



# 14న 'రాజధాని రౌడీ'



సంతోష్ ఎంటర్‌టైన్మెంట్ పతాకంపై నిర్మాత సంతోష్‌కుమార్ నిర్మాణంలో, సంచలన విజయం సాధించిన కెజియఫ్ ఫేమ్ హీరోగా, షీనా హీరోయిన్‌గా, కె.వి రాజు దర్శకత్వంలో నిర్మించిన చిత్రం 'రాజధాని రౌడీ' ఈ చిత్రం జూన్ 14న విడుదలకు సిద్ధమైంది. ఈ సందర్భంగా నిర్మాత సంతోష్‌కుమార్ మాట్లాడుతూ, మాదకద్రవ్యాలు, మద్యపానం బారినపడి, నలుగురు యువకులు తమ జీవితాల్ని ఎలా నాశనం చేసుకున్నారు అనే కథాంశంతో తెరకెక్కిన చిత్రం 'రాజధాని రౌడీ' వినోదానికి, సందేశాన్ని జోడించి రూపొందిన చిత్రమిది. చెడు పరిణామలను ఎత్తి చూపుతూ, ఆలోచనల రేకెత్తించే ఈ చిత్రంలో ప్రకాష్ రాజ్ పోలీస్ ఆఫీసర్‌గా అద్భుతమైన నటన ప్రదర్శించారు. ముమైత్‌ఖాన్ తన అందాలతో కనువిందు చేస్తారు. అర్జున్‌జన్య అద్భుతమైన సంగీతాన్ని అందించారు. ఇలాంటి మంచి చిత్రాన్ని తెలుగులో విడుదల చేస్తున్నందుకు గర్వంగా వుంది. అత్యధిక థియేటర్లల్లో ఈ నెల 14న విడుదల చేస్తున్నాం. తెలుగు ప్రేక్షకులందరు ఈ చిత్రాన్ని విజయవంతంచేయాలని కోరుకుంటున్నా అన్నారు.



# ఎమ్4ఎమ్ టీజర్ రిలీజ్

సస్పెన్స్, క్రైమ్, థ్రిల్లర్ జానర్ సినిమాలకు ఇప్పుడు థియేటర్, ఓటీటీలో మంచి ఆదరణ లభిస్తోంది. దర్శక నిర్మాత మోహన్ వడ్లపట్ల ఎమ్4ఎమ్ (మోటివ్ ఫర్ మర్డర్) అనే సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తున్నారు. ఈ మూవీ టీజర్‌ను ప్రమఖ నిర్మాత దిల్‌రాజు ఎమ్4ఎమ్ టీజర్‌ను అమెరికాలో లాంచ్ చేశారు. టీజర్‌తో చిత్రంపై అందరిలోనూ అంచనాలను అమాంతం పెంచేశారు. సంబీత్ ఆచార్య, జోశర్మ జంటగా నటించిన ఎమ్4ఎమ్ (మోటివ్ ఫర్ మర్డర్) టీజర్‌ను గమనిస్తుంటే హై స్టాండర్డ్ విజువల్స్‌తో, క్రైమ్, సస్పెన్స్ థ్రిల్లర్ జానర్‌లో అందరినీ ఆకట్టుకునేలా కనిపిస్తోంది. కాలిఫోర్నియా ఫ్రీమాంట్‌లో ఉన్న సినీలాంచ్ సినిమాస్ వెండి తెరపై ప్రముఖ నిర్మాత డిస్ట్రిబ్యూటర్ దిల్‌రాజు విడుదల చేసి అభినందించారు. టీజర్ చాలా ఇంట్రెస్టింగ్‌గా ఉందని, ప్రేక్షకులకు రీచ్ అవుతుందని చిత్ర యూనిట్‌ని అభినందించారు. ఇక ఈ టీజర్‌లో సంబీత్ యాక్షన్, జోశర్మ గ్లామర్ ప్లస్ యాక్టింగ్ హైలెట్ అవుతోంది. వీరిద్దరి పర్ఫామెన్స్, సినిమాలోని థ్రిల్లింగ్ ఎలిమెంట్స్ ఆడియెన్స్‌ను ఆకట్టుకుంటాయని, జోశర్మ యాక్షన్ మరింత అట్రాక్షన్‌గా నిలవనున్నట్లు టీజర్ చెబుతోంది. ఎమ్4ఎమ్ చిత్రాన్ని మోహన్ మీడియా క్రియేషన్స్ పతాకంపై అమెరికన్ కంపెనీ మెక్‌విన్ గ్రూప్‌తో కలిసి నిర్మించింది. త్వరలోనే ఈ చిత్రం తెలుగు, హిందీ, తమిళ్, కన్నడ, మలయాళం ఐదు భాషల్లో విడుదలకు సిద్ధం కానుంది.

# 'కల్కి 2898 ఎడి' ట్రైలర్

మోస్ట్ ఎవైటెడ్ ఆప్ కమింగ్ సైన్స్ ఫిక్షన్ ఎపిక్ 'కల్కి 2898ఎడి', మ్యాసీవ్ అంచనాలతో ప్రేక్షకులు ఎంతగానో ఎదురు చూస్తున్న ట్రైలర్ రిలీజ్ అయ్యింది.'కల్కి 2898 ఎడి' సినిమాటిక్ యూనివర్స్‌ని ఎక్స్‌ట్రార్డినరీ పరిచయం చేస్తూ రెండు నిమిషాల యాభై ఒక్కసెకన్ల నిడివి గల ట్రైలర్ ప్రేక్షకులను ఇండియన్ మైథాలజీ వరల్డ్‌లోకి తీసుకెళ్లింది. ఎక్స్‌యిట్మెంట్‌ని మరింతగా పెంచుతూఫ్యూజర్ వెహికల్, బెస్ట్ ఫ్రెండ్ 'బుజ్జి'తో ప్రభాస్ తన పవర్- ఫ్యాక్డ్ యాక్షన్, కెమిస్ట్రీతో అదరగొట్టారు. ట్రెయిలర్ హోరిజోన్‌లో 'నయా యుగ్' (కొత్త యుగం) రాబోయే బాటిల్ గురించి రిఫరెన్స్‌లతో నిండి ఉంది. పవర్ - ప్యాక్ట్ డైలాగ్‌లు, అద్భుతమైన బీజేఎం, టాప్ క్లాస్ వివిఎక్స్‌తో, 'కల్కి 2898 ఎడి' ట్రైలర్ ప్రేక్షకులు ఆడ్రినలిన్ - ఫ్లూయిడ్‌తో కూడిన సినిమాటిక్ జర్నీని హామీ ఇస్తుంది. ప్రతి అంశంలోనూ అద్భుతం అనిపిస్తూ, బెస్ట్ ఇంటర్ నేషనల్ సినిమా ఎక్స్‌పీరియన్స్‌ని అందిస్తూ, ట్రైలర్ రిలీజ్ సందర్భంగా దర్శకుడు నాగ్‌అశ్విన్ మాట్లాడుతూ 'ఈ రోజు నా మనసు చాలా ఎమోషన్స్‌తో నిండి ఉంది. ఒక ఫిల్మ్ మేకర్స్‌గా ఇండియాన్ మెథాలజీ, సైన్స్‌ఫిక్షన్ పట్ల నాకు చాలా ఫ్యాషన్. 'కల్కి 2898 ఎడి'లో ఈ రెండు ఎలిమెంట్స్‌ని మెర్జ్ చేయడం మా ఆర్టిస్టులు టీం అద్భుతమైన ప్రతిభ అంకితభావం వల్ల సాధ్యమైంది. ఈ కలని సాకారం చేసుకోవడానికి మాకు సమయం పట్టింది. మా నిర్మాతలు, స్టార్‌కాస్ట్ నుంచి అద్భుతమైన క్రియేటివ్ మైండ్స్,'కల్కి 2898 ఎడి' మొత్తం సిబ్బంది, ప్రతి ఒక్కరి ఈ చిత్రానికి ప్రాణం పెట్టి పని చేశారు. ఈ ట్రైలర్ తెలుగు ప్రేక్షకులను, యావత్ దేశాన్ని గర్వించేలా చేస్తోందని, సినిమాకోసం వారిని ఎక్సయిట్ చేసేలా ఉంటుందని మేము ఆశిస్తున్నాము' అన్నారు. జూన్ 27న ప్రపంచ వ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుంది.





నిధి అగర్వాల్ నయా లుక్

# రవితేజ 75వ చిత్రం పూజా కార్యక్రమం

మాస్ మహారాజా రవితేజ ఎందరో ఔత్సాహిక దర్శకులకు, నటీనటులకు స్ఫూర్తి. తన ప్రత్యేకమైన కామెడీ టైమింగ్, మాస్ యాటిట్యూడ్, విలక్షణమైన డైలాగ్ డెలివరీ ప్రేక్షకుల హృదయాల్లో చెరగని ముద్ర వేసుకున్నారు. స్వయం కృషితో స్టార్‌గా ఎదిగిన రవితేజ, యువ ప్రతిభను ప్రోత్సహించడంలో ఎప్పుడూ డెలివరీతో ప్రేక్షకుల హృదయాల్లో చెరగని ముద్ర వేసుకున్నారు. స్వయంకృషితో స్టార్‌గా ఎదిగిన రవితేజ, యువప్రతిభను ప్రోత్సహించడంలో ఎప్పుడూ ముందుంటారు. అలా యువ దర్శకులతో పనిచేసి పలు బ్లాక్‌బస్టర్ చిత్రాలను, గుర్తుండిపోయే పాత్రలను అందించారు. తెలుగు చిత్రసీమలో అత్యంత విజయవంతమైన నిర్మాణ సంస్థల్లో ఒకటైన సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాతో కలిసి రవితేజ 75వ చిత్రాన్ని ప్రొడక్షన్ నంబర్ 28గా నిర్మిస్తోంది. యువ రచయిత భాను భోగవరపు ఈ చిత్రంతో దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. మాస్ మహారాజా రవితేజ పేరు వినగానే గుర్తొచ్చేది మాస్, కామెడీ. తనదైన మాస్ యాటిట్యూడ్, కామెడీ టైమింగ్‌తోనే ఆయన ఎందరో అభిమానులను సొంతం చేసుకున్నారు. ఇప్పుడు రవితేజ తన 75వ చిత్రంలో హాస్యంతో కూడిన మాస్‌పాత్రలో కనిపించనున్నారని చిత్రబృందం వెల్లడించింది. వినోదంతో కూడిన పూర్తిస్థాయి మాస్ పాత్రలో రవి తేజను చూడాలని అభిమానులు ఎంతగానో ఎదురుచూస్తున్నారు. ఈ చిత్రంతో అభిమానుల కోరిక నెరవేరుతుందని చిత్రం బృందం హామీ ఇచ్చింది. బ్లాక్‌బస్టర్ చిత్రం'వాల్తేరు వీరయ్య'కి మాటల రచయితగా, మరో బ్లాక్‌బస్టర్ 'సామజవరగమన'కు కథ, స్క్రీన్‌ప్లే రచయితగా పనిచేసి మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. భాను బోగవరపు. నందమూరి భాలకృష్ణ కథనాయకుడిగా తెరకెక్కుతోన్న 'ఎన్‌బికె 109'కి సంభాషణలు అందిస్తున్నారు. ఇలా రచయితగా అనతికాలంలోనే తనదైన ముద్ర వేసిన భాను బోగవరపు, ఇప్పుడు రవితేజ కెరీర్‌లో ఓ మైలురాయి లాంటి ఈ చరిత్రలో దర్శకుడిగా మారుతున్నారు. ఈ చిత్రంతో అదిరిపోయే మాస్ ఎంటర్‌టైనర్ అందించడానికి సిద్ధమవుతున్నారు. ఈ సినిమాలో యువసంచలనం శ్రీలీల కథనాయికగా నటిస్తోంది. రవితేజ - శ్రీలీల జోడి గతంలో 'ధమాకా'తో బ్లాక్ బస్టర్ హిట్ అందించారు. అలాగే 'ధమాకా' విజయంలో కీలకపాత్ర పోషించిన సంగీత సంచలనం భీమ్స్ సిసిరోలియో ఈ చిత్రానికి సంగీతాన్ని సమకూరుస్తున్నారు. ప్రతిభావంతులైన సాంకేతిక నిపుణులు విధు అయ్యన్న ఛాయాగ్రాహకుడిగా వ్యవహరిస్తున్న ఈ చిత్రానికి, శ్రీ నాగేంద్ర తంగాల ప్రొడక్షన్ డిజైన్ బాధ్యతలు నిర్వహిస్తున్నారు. భాను కథ - కథనం అందించిన ఈ చిత్రానికి నందు సవిరిగాన సంభాషణలు రాస్తున్నారు. జాతీయ అవార్డు గ్రహీత నవీన్ నూలి ఈ చిత్రానికి ఎడిటర్‌గా వ్యవహరిస్తున్నారు. జూన్ 11వ తేదీన ఉదయం 07: 29 గంటలకు పూజా కార్యక్రమంతో మేకర్స్ అధికారికంగా ఈ చిత్రాన్ని ప్రారంభించారు. ముహుర్తపు షాట్‌కి శ్రీలీల క్లాప్ కొట్టగా, భాను బోగవరపు దర్శకత్వం వహించారు. నేటి నుంచే ఈ సినిమా రెగ్యులర్ షూటింగ్ ప్రారంభమైంది. శ్రీకర స్టూడియోస్ సమర్పణలో సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ సినిమాకి సంబంధించిన మరిన్ని వివరాలను త్వరలో వెల్లడించనున్నారు.



తారాగణం: రవితేజ, శ్రీలీల, కథ, కథనం, దర్శకత్వం: భాను బోగవరు, నిర్మాతలు: సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య, సంగీతం: భీమ్స్ సిసిరోలియో, ఛాయాగ్రహణం: విధుఅయ్యన్న, కూర్పు: నవీన్ నూలి, సంభాషణలు: నందు సవిరిగాన, కళ: నాగేంద్ర తంగాల, పిఆర్ఓ: లక్ష్మీవేణుగోపాల్, బ్యానర్: సితార ఎంటర్‌టైనర్‌మెంట్.

# 'నేను-కీర్తన' మంచి బ్లాక్ బస్టర్

చిమటా రమేష్‌బాబు హీరోగా, స్వీయ దర్శకత్వంలో తెరకెక్కిన 'నేన కీర్తన' ఘన విజయం సాధించాలని ఆకాంక్షించారు. సంచన దర్శకుడు - నిర్మాత సాయిరాజేష్. ఈ చిత్రంలోని 'సీతాకోకై ఎగిరింది మనసే' గీతం లిరికల్ వీడియోను విడుదల చేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ.. 'నేను -కీర్తన' లో సక్సెస్ కళ కులుమనాలిలో చిత్రీకరించిన పాట చాలా బాగుంది. చిమటా రమేష్‌బాబుకి దర్శకుడిగా, హీరోగా ఉజ్వల భవిష్యత్ ఉందనిపిస్తోంది' అన్నారు. చిమటా ప్రొడక్షన్స్ పతాకంపై చిమటా రమేష్‌బాబు('సి.ఎస్.ఎ) సమర్పణలో చిమటా లక్ష్మికుమారి నిర్మించిన చిత్రం 'నేను - కీర్తన' 'ఎంతో బిజీ షెడ్యూల్‌లో సైతం తమకోసం సమయాన్ని కేటాయించిన సాయిరాజేష్‌కు హీరో కమ్ డైరెక్టర్ చిమటా రమేష్ బాబు కృతజ్ఞతలు తెలిపారు. నేను -కీర్తన' చిత్రాన్ని అతి త్వరలో ప్రేక్షకుల ముందుకు తీసుకు వచ్చేందుకు సన్నాహాలు చేస్తున్నామని' దర్శకుడు చిమటా రమేష్‌బాబు అన్నారు. మల్టీ జోనర్ ఫిల్మ్‌గా తెరకెక్కి సెన్సార్ సహా అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకుని ఫస్ట్ కాపీతో సిద్ధంగా ఉన్న 'నేను కీర్తన' చిత్రానికి బిజినెస్ పరంగానూ మంచి క్రేజ్ ఏర్పడింది. కులుమనాలిలో చిత్రీకరించిన పాటలతోపాటు.. ఆరు రోప్‌ఫైట్స్ ఈ చిత్రానికి ప్రత్యేక ఆకర్షణలుగా నిలుస్తాయని చిత్ర బృందం చెబుతోంది. ఈ చిత్రం విడుదల తేదీ అతిత్వరలో ప్రకటించనున్నారు. సంధ్య, జీవా, విజయరంగరాజు, జబర్దస్త్ అప్పారావు, జబర్దస్త్ సన్నీ, రాజ్‌కుమార్, ఇతర ముఖ్యపాత్రలు పోషించిన ఈ చిత్రానికి పి.ఆర్‌ఓ : ధీరజ్ - అప్పాజీ, డి.ఐ : భానుప్రకాష్, వి.ఎఫ్.ఎక్స్ : నవీన్, ఎస్.ఎఫ్. ఎక్స్: ఎ. నవీన్‌రెడ్డి, పోరాటాలు : నూనెదేవరాజ్, నృత్యాలు : అమిత్‌కుమార్ - సి.హెచ్. ఆర్. పాటలు : సి.హెచ్.ఆర్ - అంచల నాగేశ్వర రావు - శ్రీరాముల, సంగీతం : ఎం ఎల్.రాజా, ఛాయాగ్రహణం : కె.రమణ, కూర్పు : వినయ్‌రెడ్డి బండారపు, సమర్పణ : చిమటాజ్యోతిర్మయి (యు.ఎస్.ఎ), నిర్మాత : చిమటాలక్ష్మికుమారి, రచన - దర్శకత్వం : చిమటా రమేష్ బాబు (సి.హెచ్.ఆర్).

దర్శక నిర్మాత సాయి రాజేష్



# నిర్లక్ష్యం చేయొద్దు !



మహిళలు ప్రతి ఉదయం వ్యాయామంలో భాగంగా అరగంటసేపు పరుగుపెడతారు. అయితే తరచూ కీళ్లనొప్పి వస్తుండటంతో వైద్యులను సంప్రదిస్తే చికిత్స తప్పనిసరైంది. పరుగు పెట్టేటప్పుడు మనం చేసే కొన్ని పొరపాట్లవల్ల ఆరోగ్యానికి బదులుగా మరిన్ని అనారోగ్యాలు చుట్టుముట్టే ప్రమాదం ఉందని నిపుణులు. హెచ్చరిస్తున్నారు. కాబట్టి కొన్ని జాగ్రత్తలతో వీటి నుంచి తప్పించుకోవచ్చని చెబుతున్నారు. అవేంటో చూద్దాం.

★ పరుగుపెట్టడం ఆరోగ్యానికి మంచిదే కదా, అటువంటప్పుడు అనారోగ్యాలేంటి అనుకోకూడదు. వేగంగా పరుగెట్టేటప్పుడు కొన్నిసార్లు చీలమండ బెణకడం, ఒత్తిడి పెరగడంవంటి సమస్యలకు గురవుతుంటాం. కాబట్టి జాగ్రత్తలు పాటించడం తప్పనిసరి. కొంచెం నొప్పే కదా.. పరుగు పెడుతుంటే అదే తగ్గుతుందనుకుంటే క్రమేపీ కండరాల అసమతుల్యత మొదలవుతుంది. ఇది దీర్ఘకాల సమస్యగా మారి, వెన్నునొప్పికి దారి తీస్తుంది.

★. చాలామంది రన్నర్లు ఓవర్‌స్ట్రైట్ రన్నింగ్‌గా అడుగులు దూరంగా వేస్తూ పరుగుపెడుతుంటారు. దీనివల్ల మోకాలిపై ఒత్తిడి పెరుగుతుంది. ఇది మోకాళ్లతోపటు చీలమండపైనా చెడు ప్రభావం పడేలా చేస్తుంది. కాలక్రమేణా ఉండాలంటే వేగంగా నడిచినా లేదా పరుగు పెట్టినప్పుడైనా అడుగుల మధ్య సహజమైన దూరాన్ని పాటించడం మంచిది.

★ అధికబరువు తగ్గాలనీ, లేదా నిత్యం వ్యాయామం ఆరోగ్యకరమనే నియమాన్నీ పాటించడానికి పరుగుపెడుతుంటాం. అటువంటి సమయంలో కొన్నిసార్లు అసౌకర్యంగా అనిపిస్తుంటుంది. పాదాలవద్ద బెణికినట్లు లేదా కీళ్ల వద్ద చిన్నగా నిప్పి మొదలవుతుంది. ఇటువంటివాటిని నిర్లక్ష్యం చేయకూడదు. నొప్పిని విస్మరించడానికి ప్రయత్నిస్తూ పరుగును కొనసాగించకూడదు. ఈ తీవ్రత పెరిగి కీళ్లకు సంబంధించిన అనారోగ్యాలు మొదలవుతాయి.

మన శరీరం చెప్పేదానినన వినడం, వైద్యసలహా తీసుకోవడం మంచిది.

★ వ్యాయామానికే కాదు, పరుగు పెట్టే ముందు కూడా వార్మ్-అప్ తప్పనిసరి. లేదంటే కీళ్లగాయాలు మొదలవుతాయి. పరుగుపెట్టేటప్పుడు ఎటువంటి సమస్యలు తలెత్తకూడా సౌకర్యంగా ఉండాలంటే ముందుగా ఓ పది నిమిషాలపాటు వార్మ్-అప్ చేయాలి. దీనివల్ల కీళ్లు, పాదాలపై ఒత్తిడి కలగనివ్వకుండా, అలాగే పరుగుపెట్టడానికి కండరాలు కీళ్లను సిద్ధం చేస్తాయి.

★ పరుగెత్తేటప్పుడు సౌకర్యంగా ఉండటానికి మనం ధరించే బూట్లు కూడా సహకరించాలి. బిగుతైన పాదరక్షలు కీళ్లపై ఒత్తిడి పెంచుతాయి. ఫ్లాట్‌గా ఉండేవాటిని ఎంచుకోవాలి. నిపుణుల సూచనలు తీసుకుంటే పరుగు మన ఆరోగ్యాన్ని పరిరక్షిస్తుంది.

# ప్రతిష్ఠాత్మక వేదికపై పేదింటి అమ్మాయి



**పేరున్న తారలు, ప్రముఖ డిజైనర్లు రూపొందించిన దుస్తులు వేసుకొని రెడ్‌కార్పెట్‌పై నడవడం.. కేన్స్‌లో కనిపించే సన్నివేశమే ఇది. అలాంటి ప్రతిష్ఠాత్మక వేదిక మీదకి ఓ పేదింటి అమ్మాయి వెళ్లడం మాట అటుంచితే.. డిజైనర్‌గా మెరవడం ఊహించగలమా? నాన్సీ త్యాగి దాన్ని నిజం చేసి చూపించింది. అందుకే ఈమెవరా అని సామాన్యులూ, తారలతోపాటు విదేశీయులూ వెదికేస్తున్నారు. ఇంతకీ ఎవరీ అమ్మాయి?**

ఓ రోజు ఉదయాన్నే నిద్రలేచి ఆత్రుతగా ఫోన్ చెక్ చేసుకుంటోంది నాన్సీ ఒక్క ఫాలోయర్ అయినా పెరిగారేమో చేద్దామని ఆశ. ఆ సంఖ్య పెరగలేదు కానీ.. తిడుతూ మెసేజులొచ్చాయి. నీ మొహమెప్పుడైనా అద్దంలో చూసుకున్నావా? అచ్చం అస్థిపంజరంలా ఉన్నావంటూ కామెంట్లు మొదట్లో ఎలాగోలా సర్దిచెప్పుకొన్నా.. రోజురోజుకీ విమర్శలు మరింత పెరుగుతోంటే తట్టుకోలేక ఏడ్చేసింది 20 యేళ్లమ్మాయి. తన ఆసక్తిని నిరూపించుకోవాలనుకుంది. తీరా అవమానాలు ఎదురయ్యేసరికి దాని జోలికే వెళ్లొద్దు అనుకుంది. కొన్ని రోజులు అలా చేసింది కూడా. అలాగని ఆగిపోతే తన గురించి మనమూ చెప్పుకోవాల్సిన అవసరముండేది కాదు. కానీ ఆ బక్కపలుచని అమ్మాయి తన గుండెలో కొండంత ధైర్యాన్ని నింపుకొని పోరాడింది కాబట్టే.. కేన్స్ వరకూ వెళ్లింది.

**లాక్‌డౌన్ దారి మార్చింది..** ఉత్తర్‌ప్రదేశ్‌లోని బర్నావా నాన్సీది. ఊళ్లో బతకడం కష్టమై వాళ్ల కుటుంబం ఢిల్లీకి చేరింది. తల్లి ఫ్యాక్టరీలో పనిచేసేది, తండ్రి టివి మెకానిక్. సివిల్స్‌కి సన్నద్ధమవుతున్న సమయంలో లాక్‌డౌన్. తినడానికే కష్టమైంది. శిక్షణ కోసం దాచుకున్న డబ్బుతో ధైర్యం చేసి, కెమెరా కొంది నాన్సీ, నిజానికి అమెకది చాలా పెదనద అడుగే. విఫలమైతే అమ్మ కష్టమంతా వృథా చేసినట్లే. అయినా ప్రయతిననద్దామనుకుంటే వనయతిరేకత ఎదురైంది. బంధువులే కాదు తండ్రి కూడా అమ్మాయివి ఇవన్నీ చేసి, పరువు తీయొద్దు అనేవారు. అయిన తన ప్రయత్నం అపలేదు. మార్కెట్లన్నీ తిరిగి తక్కువ ఖర్చుతో వస్త్రం కొని, దుస్తులు కుట్టి, ఆ వీడియోలను పోస్ట్ చేసేది. ఆలియాభట్, జాన్వీ కపూర్ వంటి సెలెబ్రిటీల డిజైనర్‌వేర్‌ని తక్కువ ఖర్చులో చేసి చూపించేది. ఇక్కడా తనే మోడల్. వదులైన, చినిగిన దుస్తులే కాదు. పాత వాటిని అందంగా తిరిగి తీర్చిదిద్దడం వంటివెన్నో సలహాలిచ్చేది. ఆ వీడియోలు కాస్తా వైరల్ అయ్యాయి. అలా నెమ్మదిగా అనుసరించేవారు పెరిగారు. డిస్రప్టర్ ఆఫ్ ద ఇయర్, ఫేవరెట్ ఫ్యాషన్ హెరిటేజ్ ఐకాన్ వంటి అవార్డులూ అందుకుంది.

**భయపడిందట....** యూట్యూబ్, ఇన్‌స్టాల్లో లక్షలకొద్దీ ఫాలోయర్లు పెరగడం చూసి, నాన్సీ చాలా ఆనందించిందట. కానీ కేన్స్ నుంచి ఆహ్వానం అందినప్పుడు మాత్రం భయపడిది. కేన్స్ అంటే మాటలా? పెద్ద పెద్ద తారలు వస్తారు. వాళ్లతో పోటాపోటీగా నిలవడమంటే మాటలుకాదు కదా! ఇంకా ఏం వేసుకోవాలి? అనే సందేహం అప్పటివరకూ తను చేసినవన్నీ అనుకరణవే. అలాగని వేరేవాళ్ల సాయం తీసుకునే స్థోమత లేదు. చివరికి తనే డిజైనింగ్ మొదలు పెట్టింది. క్లాత్ బజార్‌కి వెళ్లి 1000 మీటర్ల వస్త్రాన్ని కొనుక్కొచ్చింది. తొలి గౌను చేయడానికి ఏకంగా 30 రోజులు పట్టింది. దాని బరువు 20 కేజీలు. తరవాతి నెలలో మిగతా మూడు పూర్తిచేసింది. 20 కేజీల గులాబీగౌనే.. భారతీయత ఉట్టిపడేలా తీర్చిదిద్దిన మోడరన్ శారీ, సస్టెయినబుల్ ప్యాంట్‌సూట్.. ప్రతిదీ చూపురుల ప్రశంసలు అందుకుంది తొలిసారి రెడ్ కార్పెట్ మీద నడక అన్న భయం, ఇంగ్లీష్ రాదన్న బెరుకూ ఏమాత్రం లేకుండా తన డిజైన్లను ప్రదర్శించింది నాన్సీ. అడిగిన ప్రశ్నలకు హిందీలోనే సమాధానం చెప్పింది. ఆమె ప్రతిభకే కాదు.. ధైర్యానికీ ప్రశంసలు దక్కాయి. బాలీవుడ్‌నటి సోనమ్ కపూర్ ఆమె డిజైన్లను మెచ్చుకోవడమే కాదు తనకో డ్రెస్ చేసిమ్మని కోరింది. డిజైనర్ మసాబా గుప్తా, రణ్‌వీర్‌సింగ్ వంటి ఎందరో ఆమె సాయం కోరుతున్నవారే. అందుకే ఈమె ఎవరా అని వెదుకుతున్న వారూ పెరిగారు. అన్నట్టూ ఆమె సోషల్ మీడియాకీ అభిమానులు పోటెత్తారు. ఇన్‌స్టాలో 21 లక్షలు, యూట్యూబ్‌ని దాదాపు 15 లక్షలమంది అనుసరిస్తున్నారు. ఇప్పటికీ ఇదంతా కలలాగే ఉంది. మా తమ్ముడు, అమ్మ అండగా లేకపోతే నేనిక్కడి వరకూ వచ్చేదాన్ని కాదు. ఒకప్పుడు అస్థిపంజరం అన్నవారే ఇప్పుడు దేశానికి గర్వ కారణం అంటున్నారు. అది మాత్రం మార్చిపోలేను. ఇక నుంచి సొంత డిజైన్లతో సంస్థను ఏర్పాటు చేయాలన్నది నా ముందున్న లక్ష్యం అంటోంది 23 ఏళ్ల నాన్సీ. ఆల్‌ద బెస్ట్ చెబుదామా మరి?



# పనీర్ మంచిదేనా..



**చాలామందికి చాలా ఇష్టమైంది పనీర్. దీంతో చేసినకూరలు, స్నాక్స్.. ఏవైనా మహత్తరంగా ఉంటాయి. పనీర్ రుచే కాదు, బలం కూడా. అయితే మార్కెట్లో దొరుకుతున్న పనీర్ మంచిదో కాదో తప్పకుండా తెలుసుకోవాలి. ఎలాగంటారా? అందుకు ఐదు మార్గాలున్నాయి.**

● అసలు పనీర్‌ను చూడగానే అర్థమైపోతుంది. అది మంచిదో కాదో. తాజా పనీర్ తెల్లగా లేదా క్రీమ్ రంగులో ఉంటుంది. ముదురు పసుపు రంగులో ఉన్నా లేదా మొత్తం ఒకే రంగులో కాకుండా..కొంత ఒక రంగులో, మరికొంత ఇంకో రంగులో ఉన్నా.. అది స్వచ్ఛమైంది కాదని గ్రహించాలి.


● ఓ చిన్న ముక్కను నలిపి చూస్తే కొద్ది మెత్తగా తగులుతుంది. నాణ్యమైంది మరీ మెత్తగా లేదా మరీ గట్టిగా ఉండదు.

●. వాసన చూస్తే తెలిసీ తెలియనట్టుగా కొద్దిగా పాల మిఠాయి వాసన వస్తుంది. అలా కాకుండా గాఢమైన లేదా పుల్లటి వాసన వచ్చిందంటే స్వచ్ఛంగా లేదన్నమాట.

● పనీర్ ముక్కను నీళ్ల గ్లాసులో వేస్తే.. మంచిదైతే మునిగిపోయి, అడుగున చెక్కుచెదరకుండా ఉంటుంది. కల్తీది కరిగిపోతుంది లేదా విరిగిపోతుంది.

●పనీర్‌ను నూనె లేకుండా పెనం మీద వేడి చేయండి. మంచిదైతే ఆకారం మారదు. కొద్దిగా తేమ బయటికొస్తుంది. అదే కల్తీ పనీర్ అయితే కరిగిపోతుంది లేదా అందులోంచి చాలా నీరు వస్తుంది.

# మొటిమలను తగ్గించే కలబంద !



చర్మానికి చల్లదనాన్ని అందించడమే కాదు. మోముపై ఏర్పడిన మొటిమలు, మచనచల్ని తగ్గించడంలోనూ కలబందను మించిన ఔషధం మరొకటి లేదని చెప్పడంలో సందేహం లేదు అందుకే దీన్ని వివిధ రకాల సౌందర్య ఉత్పత్తుల తయారీలో ఉపయోగిస్తుంటారు. ఈ క్రమంలో కలబందతో పాటు ఇంట్లో లభించే కొన్ని పదార్థాలను కలిపి ఫేస్‌ప్యాక్ ఎలా తయారు చేసుకోవాలో చూద్దాం రండి.

మూడు టేబుల్‌స్పూన్ల కలబంద గుజ్జుకు రెండు టేబుల్‌స్పూన్ల పసుపు, రెండు టేబుల్‌స్పూన్ల రోజ్‌వాటర్ కలిపి మిక్సీ పట్టుకోవాలి. ఇందులో టేబుల్‌స్పూన్ శెనగపిండి వేసి మరోసారి మిక్సీ పట్టుకోవాలి. అవసరమైతే ఇందులో మరికొంత రోజ్‌వాటర్ లేదంటే శనగపిండి వేసుకొని పేస్ట్‌లాగా చేసుకోవలి. ఇప్పుడు ఈ మిశ్రమాన్ని ముఖానికి రాసుకొని 20 నిమిషాల పాటు ఉంచి ఆపై గోరువెచ్చటి నీళ్లతో శుభ్రం చేసుకోవాలి. ఇలా తరచూ చేయడం వల్ల మొటిమల సమస్యను ఇట్టే తగ్గించుకోవ

# గ్లాసుకో ఆకృతి !

చల్లచల్లని పానీయాలు తాగే వారు వాటిని సాదాసీదా గ్లాసుల్లో తాగేస్తామా ఏంటి? చూడ్డానికి ఇలా వన్నెచిన్నెలున్న గ్లాసులని ప్రయత్నించండి ముచ్చటగా ఉంటాయి. పార్టీలకు డైనింగ్ టేబుళ్లకి కొత్తదనం మోసుకొస్తాయి.



















## చెలి చిట్కా

❍ ఖాళీ చేసిన నెయ్యి లేదా నూనె ప్యాకెట్‌లో పప్పులు నిలువ చేసిన ఎంతో కాలం నిలువవుంటాయి. ❍ ఎండు కొబ్బరిని సులభంగా తురమాలంటే దానిపై కొద్దిగా నీళ్లు చల్లి ఫ్రిజ్‌లో ఉంచాలి.

## ఆధ్యాత్మికం

# అసలైన భక్తి



ధర్మనిష్ఠ, దానధర్మాలు, అతిథి సత్కారాలకు పెట్టింది పేరుగా జీవించేవాడో భక్తుడు. ఓ రోజు రాత్రి కుటుంబసభ్యులు, పనివారు కూడా నిద్రపోయాక తలుపు చప్పుడైంది. అతడెళ్లి తలుపు తీస్తే ఓ వృద్ధుడు– అన్నం తిని వారమైంది అన్నాడు దీనంగా. హృదయం ద్రవించి, అయ్యా! భగవంతుడి తరఫున నా ఆతిథ్యం స్వీకరించి, అనుగ్రహించు అన్నాడు. వృద్ధుడు భిక్ష ఆరగించి 'అన్నం పెట్టిన మీకు కృతజ్ఞతలు. కానీ భగవంతుడి ప్రస్తావన ఎందుకు మధ్యలో? ఆయనపై నాకు నమ్మకం లేదు అన్నాడు. అది విని భక్తుడు నిశ్చేష్టుడయ్యాడు. పరమాత్మ ఉనికిని ప్రశ్నిస్తాడేంటని బాధపడ్డాడు. వృద్ధుడు అంతటితో ఆగకుండా కనిపించని ఆ దేవుణ్ణి నమ్మడం వృథా! అంటూ ఎద్దేవా చేశాడు. దాంతో భక్తుడు ఆగ్రహించి.. అతడి ముందున్న పళ్లెం లాక్కుని బయటకు గెంటేశాడు. ఆ రాత్రి కళలో దైవం కనిపించి ఆకలి తీరకుండానే ఆ వృద్ధుణ్ణి గెంటేశావేం నాయనా?అన్నాడు. అది విన్న పరమాత్మ 'నాయనా! ఏళ్ల తరబడి అతను నా ఉనికిని సందేహిస్తూ, నిందిస్తున్నా.. భరిస్తూనే ఉన్నాను. అతడి అవసరాలు తీరుస్తూనే ఉన్నాను. నాస్తికుల్నీ ఆదరించే స్వామి అవ్యాజ ప్రేమ ఆ భక్తుణ్ణి ముగ్ధుణ్ణి చేసింది.

# వాషింగ్ మెషీన్ ఉపయోగంలో జాగ్రత్తలు..

**వాషింగ్ మెషీన్‌ని ఎందుకు ఉపయోగిస్తారు? అదేం ప్రశ్న..బట్టలుతకడానికి అంటారా? అది నిజమే కానీ వాటితో పాటు మరికొన్ని వస్తువుల్ని సైతం ఇందులో శుభ్రం చేయచ్చంటున్నారు నిపుణులు.** ఇంతకీ అవేంటి? వాటిని మెషీన్‌లో వేసేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలేంటి? తెలుసుకుందాం..



◆ పిల్లలు ఆడుకునే సాఫ్ట్ టాయ్స్, క్లాత్ లేదా ఫర్ మెటీరియల్‌తో తయారుచేసిన బొమ్మలు త్వరగా మురికి పడతాయి వాటిని కూడా మెష్ బ్యాగ్‌లో వేసి 'క్విక్ వాష్' ఆప్షన్ ఎంచుకుంటే చిటికెలో కొత్త వాటిలా మారపోతాయి.

◆. కిచెన్‌లో తరచూ ఉపయోగించే స్పాంజ్‌లు, సిలికాన్ ట్రివెట్స్ (వేడి గిన్నెల అడుగున వేసే మ్యాట్), వేడి గిన్నెలు దింపడానికి ఉపయాఎగించే సిలికాన్ మిట్స్/అవెన్ మిట్స్ సిలికాన్ గ్లౌజులు.. వంటివీ వాషింగ్ మెషీన్‌లో వేసి శుభ్రం చేసుకోవచ్చు. అయితే వీటి కోసం మరీ వేడి నీళ్లుకాకుండా గోరువెచ్చటి నీళ్లు వచ్చేలా ముందు మెషీన్‌లో ఆప్షన్‌ను సెట్ చేసుకోవాల్సి ఉంటుంది.

◆. ప్రస్తుతం సౌందర్య పోషణలో భాగంగా ఆప్షన్‌ను సెట్ చేసుకోవాల్సి ఉంటుంది.

◆ ప్రస్తుతం సౌందర్య పోషణలో భాగంగా లూఫా స్పాంజ్‌లను ఉపయోగించడం కామనైపోయింది. ఈ క్రమంలో చర్మంపై ఉన్న మురికి, మృతకణాలు ఇందులోకి చేరతాయి. కాబట్టి వీటినీ తరచూ శుభ్రం చేయాల్సిందే. ఈ క్రమంలో వీటిని మెష్ బ్యాగ్‌లో ఉంచి మెషీన్‌లో వేయచ్చు.

◆. హెయిర్ టైస్, హెడ్ బ్యాండ్స్, రబ్బర్ బ్యాండ్స్.. వంటి హెయిర్ యాక్సెసరీస్ త్వరగా జిడ్డుగా మారి పోతాయి. అయితే వీటిని కూడా మెష్ బ్యాగ్‌లో వేసి వాషర్‌లో వేసేయచ్చు.

◆. ప్రస్తుతం ఏ దుస్తులు వేసుకున్నా బెల్టు పెట్టుకోవడం ఫ్యాషనైపోయింది. కాబట్టి వీటిని ఉతకానుకున్నప్పుడు మెష్ బ్యాగ్‌లో వేసి వాషింగ్ మెషీన్‌లో వేసేయచ్చు. తద్వారా వాటికి ఉండే మెటల్ మార్డ్‌వేర్ పాడవకుండా జాగ్రత్తపడచ్చు.

# ఫేస్ మసాజ్ మంచిదే !

ముఖం మీద స్క్రబ్ రాసుకోవటం మంచిదే. దీనివల్ల మృత కణాలు తొలగిపోతాయి. ముఖ్యంగా దుమ్ము, ధూళి కారణంగా ముఖం మీద అట్టకట్టినట్లుంది. దీనివల్ల సిబం ఉత్పత్తి అయి చర్మం జిడ్డుగా మారి రకరకాల సమస్యలు వస్తాయి. అందుకే స్క్రబర్స్‌తో ముఖాం రుద్దుకోవాలి.

స్క్రబ్ చేసే ముందు కచ్చితంగా ముఖాన్ని గోరు వెచ్చటి నీటితో కడిగేయాలి. ఆ తర్వాత మెత్తని టవ్‌లో తుడుచుకోవాలి. ఇలా స్మూత్‌గా ఉన్నప్పుడే స్క్రబ్ చేసుకోవాల్సి ఉంటుంది.

బొబ్బాయి స్క్రబ్, గ్రీన్ టీ స్క్రబ్, కోకనట్-నిమ్మ స్క్రబ్, కుకుంబర్ మింట్ స్క్రబ్. లాంటి చల్లని స్క్రబ్స్ మాత్రమే ముఖం మీద అప్లై చేయాలి. ఇలా చేయటం వల్ల చర్మం చల్లగా ఉంటుంది. స్క్రబర్స్‌తో మరీ గట్టిగా చర్మాన్ని రుద్దుకూడదు. దీనివల్ల చర్మం ఎర్రగా కందిపోతుంది. మరిన్ని చర్మ సమస్యలు వస్తాయి. మొత్తానికి ముఖ చర్మం బట్టి స్క్రబర్స్ ఎంపిక చేసుకోవాలి. ముఖ చర్మం మీద మసాజ్‌లా మెలగా రుద్దాలి. దీని వల్ల రక్తప్రసరణ సాఫీగా జరుగుతుంది. ముఖం కాంతివంతంగా మెరుస్తుంది.

# ఎలిమినేషన్ అంచున పాక్

## క్లిష్ట పరిస్థితుల్లో దాయాది జట్టు

## టి 20లో తలకిందులైన అంచనాలు

## సూపర్ 8 రేసులో భారత్, అమెరికా



**ఢిల్లీ:** ఐసీసీ టీ 20 వరల్డ్ కప్-2024, 9వ షెడ్యూల్ టోర్నీలో దాయాది పాకిస్థాన్ జట్టు క్లిష్ట పరిస్థితులను ఎదుర్కొంటోంది. అంచనాలను తల్లకిందులు చేస్తూ సూపర్ 8 రేసులో వెనుకబడి పోయింది. దీంతో దాదాపు ఎలిమినేషన్ అంచు వరకూ చేరుకుంది. ఈ వరల్డ్ కప్ టోర్నీలో మొత్తం 20 టీములు నాలుగు గ్రూపులుగా తలపడుతున్నాయి. ఆయా గ్రూపుల్లో టాప్ టూ పొజిషన్‌లో నిలిచిన జట్లు సూపర్ 8లోకి అడుగుపెడతాయి. టోర్నీ ప్రారంభంలో గ్రూప్ ఎ లో హేమాహేమీలైన భారత్, పాకిస్థాన్‌లు సూపర్ 8లోకి చేరతాయని అంచనాలు వేశారు. అయితే ఇప్పుడా అంచనాలన్నీ తల్లకిందులయ్యాయి. ఇండియాతో ఇటీవల జరిగిన మ్యాచ్‌లో పాక్ ఓడడంతో సూపర్ 8 అవశాం క్లిష్టం చేసుకుంది. ఇదే సమయంలో క్రికెట్‌పై పట్టు లేని అమెరికా వరుసగా రెండు మ్యాచ్‌లు గెలిచి భారత్‌తో పాటు, సూపర్ 8 రేసులోకి చేరుకుంది. అనుకోని పరిస్థితుల్లో మిగిలిన రెండు మ్యాచ్‌లలోనూ పాక్ గెలిచినా ఇతర జట్ల ఫలితాలపై ఆధారపడాల్సి ఉంటుంది. ఇక గ్రూప్ ఎ లో సూపర్ 8కు అవకాశాలను చూస్తే పాకిస్థాన్ ఇప్పటికే వరుసగా రెండు మ్యాచ్‌ల్లో ఓడిపోయింది. ఇప్పుడు మిగిలిన రెండు మ్యాచ్‌ల్లో భారీ విజయాలు అందుకుంటేనే పాక్‌కు సూపర్ 8కు అవకాశాలు ఉంటాయి. ఈ నెల 11న కెనడా, 16న ఐర్లాండ్‌తో పాక్ ఆడుతోంది. ఈ రెంటిలోనూ గెలిస్తే పాక్ ఖాతాలో 4 పాయింట్లు చేరి సూపర్ 8కి చేరుకునే వీలుంది. ఏ ఒక్కటి ఓడినా ఎలిమినేట్ అవుతుంది. కాగా ఇండియా వరుసగా ఐర్లాండ్, పాకిస్థాన్‌పై రెండు మ్యాచ్‌లోనూ నెగ్గింది. ఇప్పటికే భారత్ 4 పాయింట్లతో మెరుగైన రన్ రేట్ 1.455తో గ్రూప్ ఎ లో టాప్ పొజిషన్‌లో ఉంది. సూపర్ 8కి చేరాంటే భారత్‌కు ఒక్క విజయం చాలు. ఈ నెల 12న అమెరికా, 15న కెనడాతో తలపడనుంది. వీటిలో ఏ ఒక్కటి నెగ్గనా సరిపోతుంది. రెంటిలోనూ నెగ్గితే గ్రూప్ ఎ లో టాప్ పొజిషన్‌లో ఉంటుంది. కాగా ఇప్పటి వరకూ అమెరికా రెండు విజయాలు అందుకుంది. బలమైన పాకిస్థాన్‌ను ఓడించి సంచలనం సృష్టించింది. ప్రస్తుతం 4 పాయింట్లతో రెండో స్థానంలో ఉంది. భారత్‌తో 12న, 14న ఐర్లాండ్‌తో ఆడనుంది. కానీ మరో సారి సంచలనం చేస్తే సూపర్ 8కి చేరుతుంది. అలాగే తొలి రెండు మ్యాచ్‌ల్లో ఓడిపోయిన ఐర్లాండ్‌కు సూపర్ 8కి చేరుకునే అవకాశాలు తక్కువ. ఐర్లాండ్‌కు ఉన్న ఈ కొద్ది అవకాశం కూడా మూడు జట్ల మీద ఆధారపడి ఉన్నాయి. అమెరికా, కెనడా, పాకిస్థాన్‌ను దాటి ఐర్లాండ్ సూపర్ 8లోకి వచ్చే ఛాన్స్ అరుదనే చెప్పవచ్చు. ఈ నెల 14న అమెరికా, 16న పాకిస్థాన్‌తో ఐర్లాండ్ తలపడనుంది. ఈ మ్యాచ్‌ల్లో ఒక్కటి ఓడినా టోర్నీ నుండి బయటకు వెళ్లాల్సిందే. ఇక మొదటి మ్యాచ్‌లో అమెరికాతో ఓడిన కెనడా, రెండో మ్యాచ్ ఐర్లాండ్‌పై అద్భుత విజయం అందుకుంది. పాయింట్ల పట్టికలో ఒక విజయం, 2 పాయింట్లతో కెనడా మూడవ స్థానంలో ఉంది. ఈ నెల 11న పాకిస్థాన్, 15న భారత్‌తో పోటీ పడనుంది. ఈ రెండు మ్యాచ్‌ల్లో కెనడా మళ్లీ సంచలనం చేస్తే తప్ప విజయం దక్కే అవకాశం లేదు. కెనడా ఒక్క మ్యాచ్ గెలిచినా సూపర్ 8 రేసు మరింత ఆసక్తికరంగా మారుతుంది.




## భారత్ టెన్నిస్ స్టార్‌కు కెరీర్ బెస్ట్ ర్యాంకు

**ఢిల్లీ:** కెరీర్ బెస్టు ర్యాంకును భారత్ టెన్నిస్ యువ సంచలనం సుమిత్ నాగల్ సాధించాడు. అసోసియేషన్ ఆఫ్ టెన్నిస్ ప్రొఫెషనల్స్ (ఏటీపీ) తాజాగా ప్రకటించిన ర్యాంకులలో సుమిత్ 18 స్థానాలు ఎగబాకి 713 ఏటీపీ పాయింట్లతో 77వ ర్యాంకుకు చరాడు. జర్మనీ వేదికగా ముగి సిన హీల్‌బ్రోన్ నెకర్‌కప్ ఛాలెంజర్ ఈవెంట్‌లో టైటిల్ నెగ్గడంతో సుమిత్ ర్యాంకు మెరుగు పడింది. దీంతో అతడు రాబోయే పారిస్ ఒలింపిక్స్‌లో సింగిల్స్ విభాగంలో భారత్ తరఫున పాల్గొనేందుకు కోటాను దక్కించుకున్నట్లయింది. దీనికి సంబంధించి అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది. కాగా ఈ ఏడాది ఆస్ట్రేలియా ఓపెన్ నెగ్గిన ఇటలీకి చెందిన జానిక్ సిన్నర్ నొవాక్ జొకోవిచ్‌ను వెనక్కి నెట్టి అగ్రస్థానం దక్కించుకున్నాడు. 1973 నుండి ఏటీపీ ర్యాంకులు మొదలుకాగా, ఈ జాబితాలో అగ్రస్థానంలో నిలిచిన తొలి ఇటలీ ప్లేయర్‌గా సిన్నర్ రికార్డులకెక్కాడు. భారత్‌కు చెందిన అల్కారజ్ 2వ ర్యాంక్‌కు ఎగబాకగా, తర్వాతి స్థానాల్లో జొకో, జ్వెరెఫ్ ఉన్నాయి. మహిళల సింగిల్స్‌లో ఇగా స్వియాటెక్ నంబవర్ వన్ ర్యాంకులో కొనసాగుతోంది.

## భారత్ అథ్లెట్ గుల్వీర్ సింగ్ సరికొత్త జాతీయ రికార్డు




**ఢిల్లీ:** భారత్ యువ అథ్లెట్ గుల్వీర్ సింగ్ సరికొత్త జాతీయ రికార్డును నెలకొల్పాడు. గత ఏడాది హాంగ్జో ఆసియా క్రీడల్లో కాంస్యం గెలిచిన భారత్ అథ్లెట్ గుల్వీర్ సింగ్ 5000 మీటర్ల రేసులో మరోసారి రికార్డు నెలకొల్పాడు. అమెరికా వేదికగా జరుగుతున్న పోర్ట్‌లండ్ ట్రాక్ ఫెస్టివల్‌లో ఈ ఉత్తరప్రదేశ్ యువకుడు గుల్వీర్ సింగ్ 13 నిముషాల 18.32 సెకన్లలో పరుగును పూర్తి చేసి రెండో స్థానంలో నిలిచాడు. ఇదే సమయంలో దీంతో పాటు, నేషనల్ రికార్డునూ బ్రేక్ చేశాడు. గతంలో ఈ ఘనత అవిశాశ్ సాబ్లె 13 నిముషాల 19.30 సెకన్ల పేరిట ఉండేది. పోర్ట్‌లండ్ ఈవెంట్‌లో అమెరికా అథ్లెట్ డైలన్ జాకబ్స్ 13 నిముషాల 18.8 సెకన్లతో అగ్రస్తానం దక్కించుకోగా, బారత్‌కు చెందిన కార్తీక్ కుమార్ 17వ స్థానంలో నిలిచాడు.

## భారత్ గడ్డపై హాకీ వరల్డ్ కప్

**ఢిల్లీ:** భారత్ గడ్డపై త్వరలో హాకీ విశ్వ సమరం జరగనుంది. ప్రతిష్టాత్మక ఇంటర్నేషనల్ హాకీ ఫెడరేషన్ ఆధ్వర్యంలో పురుషుల జూనియర్ వరల్డ్ కప్ టోర్నీకి ఇండియా ఆతిథ్యమివ్వనుంది. ఈ మెగా టోర్నీ నిర్వహణకు సంబంధించిన హక్కులను భారత్‌కు అప్పగిస్తూ అంతర్జాతీయ హాకీ ఫెడరేషన్ కీలక నిర్ణయం తీసుకుంది. దీంతో 2025 డిసెంబరులో ఇంటర్నేషనల్ హాకీ ఫెడరేషన్ పురుషుల జూనియర్ వరల్డ్ కప్ టోర్నీ షురూ కానుంది. ఈ సారి రికార్డు స్థాయిలో టైటిల్ కోసం ఏకంగా 24 జట్లు పోటీ పడుతున్నాయి. గత ఏడాది మలేషియా 2024 హాకీ వరల్డ్ కప్ టోర్నీకి ఆతిధ్యం ఇచ్చింది. అత్యంత ఆసక్తికరంగా జరిగిన ఈ టోర్నీలో జర్మనీ విజేతగా నిలిచింది. గతంలో మూడు సార్లు ఇండియాలో ఈ టోర్నీ జరిగింది. 2013, 2016, 2021లో భారత్ ఈ పోటీలకు ఆతిథ్యం ఇచ్చింది. కాగా దీనిపై మంగళవారం భారత్ హాకీ ఫెడరేషన్ అధ్యక్షుడు దిలీప్ టర్కీ స్పందిస్తూ వచ్చే ఏడాది జరిగే హాకీ వరల్డ్ కప్ టోర్నీ భారత్‌లో నిర్వహించేందుకు అంతర్జాతీయ హాకీ ఫెడరేషన్ నిర్ణయించిదని తెలిపారు. ప్రపంచ హాకీలో భారత్ పురోగతికి ఈ ప్రతిష్టాత్మక టోర్నీ కొలమానం కానుందన్నాడు. అంతేకాకుండా హాకీ అభివృద్ధి కోసం ఫెడరేషన్ పడుతున్న తాపత్రయం భావి తరాలకు తెలియనుందని చెప్పారు.



## ఛాంపియన్‌షిప్‌లో తెలంగాణ యువ షూటర్ సురభికి రజతం



**ఢిల్లీ:** సురేంద్ర సింగ్ స్మారక జాతీయ షూటింగ్ ఛాంపియన్‌షిప్‌లో తెలంగాణ యువ షూటర్ సురభి భరద్వాజ్ రజత పతకంతో మెరిసింది. భోపాల్ వేదికగా జరిగిన జాతీయ షూటింగ్ పోటీల్లో మహిళల 50 మీటర్ల రైఫిల్ ప్రోన్ ఈవెంట్‌లో సురభి 621.8 పాయింట్లతో రెండో స్థానంలో నిలిచింది. అయితే రాజస్థాన్ షూటర్ మణిని కౌశిక్ 621.9 పాయింట్లతో స్వర్ణ పతకాన్ని దక్కించుకోగా, కేవలం ఒకే ఒక్క పాయింట్ తేడాతో సురభి పసిడి పతకాన్ని చేజార్చుకుంది. మరోవైపు మహిళల 50 మీటర్ల రైఫిల్ త్రీ పొజిషన్‌లో సురభి 425.9 పాయింట్లతో ఐదో స్థానంలో నిలిచి నిరాశ పరిచింది. ఈ విభాగంలో ప్రియ 461.4 పాయింట్లు, మాణిని 448.6 పాయింట్లతో పతకాలను కైవసం చేసుకున్నారు.

# వాణిజ్యం

## సెన్సెక్స్ డౌన్..నిఫ్టీ అప్!

### లాభపడిన మిడ్, స్మాల్‌క్యాప్ సూచీలు

**ముంబై జూన్ 11:** దేశీయ స్టాక్‌మార్కెట్లు వారంలో రెండోరోజు మందగమనంతో ముగిసాయి. నిఫ్టీ 23,300 స్థాయికి దిగువన ముగిసింది. మీడియా ఆయిల్ గ్యాస్ రియాల్టీ స్టాక్స్‌కు లాభాలు కలిగితే ఎఫ్ఎంసిజి, ఫార్మా, ప్రైవేటు బ్యాంకు షేర్లు క్షీణించాయి. స్టాక్ గణాంకాలనుచూస్తే ఎస్అండ్‌పి బిఎస్ఇ సెన్సెక్స్ 33.49 పాయింట్లు క్షీణించి 76,456.59 పాయింట్ల వద్ద స్థిరపడితే నిఫ్టీ 50 సూచి 5.65 పాయింట్లు పెరిగి 23,264.85 పాయింట్ల వద్ద స్థిరపడింది. బిఎస్ఇ మిడ్‌క్యాప్ సూచి 0.74శాతం, స్మాల్‌క్యాప్ సూచి 0.95శాతం పెరిగాయి. రెండు సూచీలు కూడా రెండువారాల గరిష్టాన్ని నమోదు చేసాయి. మార్కెట్‌పరంగా బిఎస్ఇలో 2475 షేర్లు పెరిగాయి. 1388 షేర్లు క్షీణించగా మరో 106 కంపెనీల షేర్లు స్థిరంగా కనిపించాయి. ఈవారంలో విడుదలయిన ఐపిఒ నీ్ట్రావెన్యూస్ టెక్నాలజీకి భారీ స్పందన వచ్చింది. 7.16 రెట్లు కొనుగోళ్లుజరిగినట్లు స్టాక్ గణాంకాలు చెపుతున్నాయి. ముందురోజు ప్రారంభించిన బిడ్డింగ్ బుధవారం ముగుస్తోంది. ఐపిఒ ఇష్యూ ధరను 88 నుంచి 93 రూపాయలుగా నిర్ణయించింది. ఇన్వెస్టర్లు 161 ఈక్విటీషేర్లు ఆపై గుణిజాల్లో కొనుగోలు చేసుకోవచ్చు. నిఫ్టీలో మీడియా సూచి 1.83శాతం పెరిగింది. నజారా టెక్నాలజీస్ 5.17శాతం, సన్‌టివి నెట్‌వర్క్ 3.55శాతం, హాత్‌వే కేబుల్ డేటా కామ్ 3.39శాతం, పివిఆర్ ఐనాక్స్ 2.64శాతం, టిప్స్ ఇండస్ట్రీస్ 2.14శాతం, డిష్‌టివి ఇండియా 2.01శాతం, టివి18 0.61 శాతం, నెట్‌వర్క్ 18 మీడియా ఇన్వెస్ట్‌మెంట్స్ 0.28శాతం, జీ ఎంటర్‌ప్రైజెస్ 0.23శాతం సరేగామా ఇండియా 0.01శాతం చొప్పున పెరిగాయి. కీలకమైన స్టాక్స్ ఎస్‌బై 0.34శాతం పెరిగింది. మహీంద్ర కంపెనీ 0.82శాతం, అదానీ ఎంటర్‌ప్రైజెస్ 0.11శాతం, రైల్ వికాస్ నిగమ్ 4.28శాతం చొప్పున పెరిగాయి. రైల్‌టెల్ కార్పొరేషన్ 8.89 శాతం పెరిగింది. 11.23 కోట్ల మేర వర్క్ ఆర్డర్ వచ్చిందని ప్రకటించడంతో షేర్లు పెరిగాయి. ట్రాన్స్ ఫార్మర్స్, రెక్టిఫయర్స్ ఐదు శాతం ఎగువన ముగిసాయి. సుజ్లాన్ ఎనర్జీ 1.79శాతం, పిటిసి ఇండస్ట్రీస్ 3.83శాతం, ఎన్ఎల్‌సి ఇండియా 1.50శాతం చొప్పున ముగిసింది. 9.95శాతం ఎన్బీసిసి పెరిగింది. యూరోపియన్ మార్కెట్లు క్షీణిస్తే ఆసియామార్కెట్లు దిగువస్థాయిలోనే ముగిసాయి. ఫెడ్‌రిజర్వు నిర్ణయాలు, అమెరికా ద్రవ్యోల్బణ గణాంకాలపై ఇన్వెస్టర్లు వేచిచూసేధోరణి అనుసరించారు. ఫెడ్ తన వడ్డీ రేట్ల నిర్ణయాలను 12వ తేదీ విడుదలచేయనున్నది. వాల్‌స్ట్రీట్ కొద్దిగా లాభాల్లోనే ముగిసింది. ఎస్అండ్‌పి 500 నాస్‌డాక్ రికార్డు స్థాయిలోముగిసాయి. డౌజోన్స్ సానుకూలంగా 0.2 శాతం పెరిగింది. ఎస్అండ్‌పి 500 0.3శాతం పెరిగాయి.



## అనిల్ అంబానీ షేర్ల ర్యాలీ..

**ముంబై, జూన్ 11:** దివాలా తీసిన బిలియనీర్, అంబానీ సోదరుడు అనిల్‌కు మంచిరోజులు రావడంతో ఆయన కంపెనీలు కూడా ఇన్వెస్టర్లలో కొత్త ఆశలు చిగురింప చేస్తున్నాయి. ఈ క్రమంలో గత కొన్ని నెలలుగా అనిల్ అంబానీకి చెందిన అనేక కంపెనీలు తుఫాన్ రాబడులను అందిస్తున్నాయి. రిలయన్స్ పవర్ షేర్లు మంగళవారం దాదాపు 7శాతం పెరిగి రూ.28 స్థాయికి చేరాయి. దీనికి ముందు కాలంలో పవర్ కంపెనీ షేర్ల ధర ఒక్కోటి రూ.1 నుంచి రూ.28కి పెరిగాయి. రిలయన్స్ పవర్ షేర్లు యేడాది గరిష్టస్థాయి రూ.34.35గా ఉండగా, యేడాది కనిష్ట స్థాయి ధర రూ.13.80గా ఉంది. అనిల్ అంబానీకి చెందిన రిలయన్స్ పవర్ షేర్లు భారీ పతనం తర్వాత గత 4యేళ్లలో మల్టీబ్యాగర్ రిటర్న్‌నసై ఇచ్చింది. రిలయన్స్ షేర్లు మార్చి 27, 2020న రూ.1.13 వద్ద ఉండగా, జూన్ 11, 2024న కంపెనీ షేర్లు రూ.28కి చేరుకున్నాయి. రిలయన్స్ పవర్ షేర్లు కేవలం 4 సంవత్సరాల వ్యవధిలో పెట్టుబడిదారులకు 2300శాతం కంటే ఎక్కువ రాబడిని అందించాయి. ఎవరైనా ఇన్వెస్టర్ మార్చి 27, 2020న రిలయన్స్ పవర్ షేర్లలో రూ.లక్ష పెట్టుబడి పెట్టి దానిని ఇప్పటి వరకు కొనసాగించి ఉన్నట్లయితే ప్రస్తుత మార్కెట్ విలువ ప్రకారం దానివిలువ రూ.24.77 లక్షలుగా ఉండేది. జూన్ 12, 2023న రిలయన్స్ పవర్ షేర్లు రూ.15.85 వద్ద ఉన్నాయి. జూన్ 11, 2024న కంపెనీ షేర్లు రూ.28కి చేరుకున్నాయి. అలాగే గత నెలల్లో రిలయన్స్ పవర్ షేర్లు దాదాపు 40శాతం పెరిగాయి. మార్చి 13, 2024న కంపెనీ షేర్లు రూ. 20.38 వద్ద ఉన్నాయి. జూన్ 11, 2024న షేర్లు రూ.28కి చేరుకున్నాయి. సోమవారం నాటు కంపెనీ షేర్లు రూ.26.07 వద్ద ముగిసాయి. రిలయన్స్ పవర్ షేర్లు గత కొన్ని సంవత్సరాల్లో 2300శాతం కంటే ఎక్కువ రాబడిని ఇన్వెస్టర్లకు అందించింది. ఈ




## ఓపెన్‌ఏఐతో ఆపిల్ టైఅప్

**వాషింగ్టన్, జూన్ 11:** ప్రపంచ నం.1 కంపెనీ ఆపిల్ తన ఉత్పత్తుల్లో చాట్‌జిపిటి చాట్‌బాట్‌ను వినియోగించేందుకు ఓపెన్‌ఏఐతో ఒప్పందం చేసుకుంటున్నట్లు ప్రకటించింది. సోమవారం కాలిఫోర్నియాలోని ప్రధాన కార్యాలయంలో జరిగిన వరల్డ్‌వైడ్ డెవలపర్ కాన్ఫరెన్స్ 2024లో ఈ మేరకు తమ భాగస్వామ్యాన్ని వెల్లడించింది. ఈ యేడాది చివరి వరకు ఆపిల్ ఉత్పత్తుల్లో చాట్‌జిపిటి అందుబాటులోకి వస్తుందని తెలిపింది. ఎలాంటి లాగిన్ వివరాలు అవసరం లేకుండానే ఈ చాట్‌బాట్‌ను వినియోగించుకోవచ్చని పేర్కొంది. మైక్రోసాఫ్ట్ పెద్ద మొత్తంలో ఇన్వెస్ట్ చేసిన ఓపెన్‌ఏఐతో ఆపిల్ ఒప్పందం చేసుకుంటున్నట్లు ప్రకటించిన కాసేపటికే ఆపిల్ షేర్లు పుంజుకున్నాయి. కానీ ఈ కాన్ఫ రెన్స్‌లో మరిన్ని జనరేటివ్ ఏఐలకు సంబంధించిన ప్రకటనలు వస్తాయని ఆశించిన దీర్ఘకాల పెట్టుబడిదారులకు నిరాశకలిగించింది. దాంతో సోమవారం మార్కెట్ ముగిసే సమయానికి ఆపిల్ షేర్లు రెండు శాతం నష్టపోయాయి. డెవలపర్ కాన్ఫరెన్స్‌లో భాగంగా ఆపిల్ విజన్ ప్రో మిక్స్‌డ్-రియాలిటీ హెడ్‌సెట్, ఐఓస్18 ఆపరేటింగ్ సిస్టమ్‌ను ఆవిష్కరించింది. రియాలిటీ హెడ్‌సెట్, ఐఓస్ 18 ఆపరేటింగ్ సిస్టమ్‌ను ఆవిష్కరించింది. రియాలిటీ హెడ్‌సెట్ విజన్ ప్రోను చైనా, జపాన్‌తో సహా మో ఎనిమిది దేశాల్లో అందుబాటులో ఉంచనున్నట్లు తెలిపింది. 'సిరి'లోనూ కొన్ని మార్పులు తీసుకొచ్చినట్లు ఆపిల్ పేర్కొంది. అన్ని ఆపిల్ సూట్ యాప్స్‌లో 'ఆపిల్ ఇంటెలిజెన్స్ (ఏఐ)'ను తీసుకురానున్నట్లు తెలిపింది.




## బెల్‌కాన్ కాగ్నిజెంట్ పరం!

**వాషింగ్టన్, జూన్ 11:** ప్రముఖ ఐటి కంపెనీ కాగ్నిజెంట్ టెక్నాలజీ సొల్యూషన్స్ కార్పొరేషన్ సిన్సినాటి, ఒహియోకు చెందిన ఇంజినీరింగ్, రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ సర్వీస్ ప్రొవైడర్ 'బెల్‌కాన్'ను కొనుగోలు చేయనున్నట్లు ప్రకటించింది. కాగ్నిజెంట్ కంపెనీ ఇప్పుడు బెల్‌కాన్‌ను 1.3 బిలియన్ డాలర్లకు కొనుగోలు చేయనున్నట్లు తెలిసింది. అంటే భారతీయ కరెన్సీ ప్రకారం సుమారు రూ.10,800 కోట్లు. కాగ్నిజెంట్ ఈ కంపెనీని కొనుగోలు చేసిన తర్వాత తన పరిధిని మరింత విస్తరించనుంది. ఇక బెల్‌కాన్ విషయానికి వస్తే, ఈ కంపెనీ ప్రపంచవ్యాప్తంగా సుమారు 60 కంటే ఎక్కువ దేశాల్లో తన కార్యకలాపాలను నిర్వహిస్తోంది. ఇందులో ఏకంగా 10వేల కంటే ఎక్కువ మంది ఉద్యోగులు పనిచేస్తున్నారు. జనరల్ మోటార్స్, రోల్స్ రాయిస్, బోయింగ్, అమెరికా నేవీ, నాసా వంటి సంస్థలకు ఈ కంపెనీ సేవలు అందిస్తోంది. కంపెనీ విక్రయానికి సంబంధించిన అధికారిక ప్రకటనను బెల్‌కాన్ అధికారికంగా ప్రకటించలేదు.



## 50% పెరిగిన ఉల్లి ధర..

**ముంబై, జూన్ 11:** దేశంలో ఎన్నికల ముగిశాయి. కేంద్రంలో కొత్త ప్రభుత్వం కొలువుదీరి గంటలు కూడా గడవకముందే సామాన్యులకు ఉల్లి కన్నీరు పెట్టిస్తోంది. ఇప్పటికే పప్పు ఉప్పుల ధరలతో సతమతమవుతున్న వారు కూరగాయలు, ఉల్లి వంటి నిత్యావసరాలను కూడా కొనలేని పరిస్థితులు కొనసాగుతున్నాయి. తాజాగా ఉల్లి ధరలు పెరగడంతో హోటళ్లలో తినడం కూడా ఖరీదుగా మారిపోతోంది. వాస్తవానికి మహారాష్ట్రంలోని లాసల్‌గావ్ మార్కెట్‌లో ఉల్లి టోకు ధర సగటున 30శాతం నుంచి 50శాతం వరకు పెరగడంతో దేశంలో భారీగా ధరల పెరుగుదల కొనసాగుతోంది. గిరాకీ, సరఫరా మధ్య అంతరం పెరగడమే ధరల పెరుగుదలకు కారణమని భావిస్తున్నారు. ప్రస్తుతం మార్కెట్లో అవసరానికి అనుగుణంగా ఉల్లి సరఫరా కావడం లేదు. ఇటీవలి రోజుల్లో ఉల్లి ధరలు 30 నుంచి 50శాతం పెరిగాయి. లాసల్‌గావ్ మండిలో సగటు ఉల్లి ధర క్వింటాల్‌కు రూ.2130గా పలికింది. జూన్ 15 నాటికి ఉల్లి ధర క్వింటాల్‌కు రూ.2,250 వరకు పెరగవచ్చని మార్కెట్ వర్గాలు చెబుతున్నాయి. మండీలకు ఉల్లి రాక తగ్గడంతో ధరలపై ప్రభావం పడింది. ఒకవైపు ఖరీఫ్ సాగుతో రైతులు బిజీ బిజీగా ఉండగా, మరోవైపు ఉల్లి ఎగుమతిపై నిషేధం ఎత్తివేత కోసం కూడా ఎదురుచూస్తున్నారు. దీంతో గత 4 రోజులుగా ధరలపై ప్రభావంపడింది. ఎన్నికలు ముగిసిన తర్వాత ముంబైలో టమాటా, ఉల్లిపాయలు, బంగాళదుంపల ధరలు పెరగడంతో ప్రజలు బెంబేలెత్తిపోతున్నారు. కొన్ని ప్రాంతాల్లో విపరీతమైన వేడి, అకాల వర్షాల కారణంగా ఈ పంటకు భారీ నష్టం వాటిల్లడం పెరుగుదలకు దారితీసింది.



## సూపర్ సోలార్ ఐపిఒ..

**ముంబై, జూన్ 11:** మోడీ ప్రభుత్వందేశంలో సోలార్ విద్యుత్, గృహాలకు సోలార్ విద్యుత్ అందించడంపై దృష్టిసారించడంతో ఈ రంగంలోని కంపెనీలపై ప్రజల దృష్టి మళ్లుతోంది. సోలార్ కంపెనీ జిపి ఎకో సొల్యూషన్స్ ఇండియా జూన్ 14 నుంచి జూన్ 19 వరకు ఈ ఇష్యూలో జూన్ 13న యాంకర్ ఇన్వెస్టర్ల కోసం తెరవబడుతుంది. తాజా ఐపిఒలో ఒక్కో షేరుకు ప్రైస్ బ్యాండ్ ధరను కంపెనీ రూ.90 నుంచి రూ.94గా నిర్ణయించింది. ఒక్కో షేరు ఫేస్ వాల్యూ రూ.10గా కంపెనీ నిర్ణయించింది. నోయిడాకు చెందిన ఈ కంపెనీ తాజా ఐపిఒ ద్వారా రూ.30.79 కోట్ల నిధులను సమీకరించాలని లక్ష్యంగా పెట్టుకుంది. పెట్టుబడిదారుల కోసం కంపెనీ లాట్ పరిమాణాన్ని 1,200 ఈక్విటీ షేర్లుగా నిర్ణయించింది. కార్పొరేట్ కేపిటల్‌వెంచర్స్ బుక్ రన్నింగ్ లీడ్ మేనేజర్‌గా ఉంది. కార్పొరేట్ కేపిటల్ వెంచర్స్ ప్రైవేట్ లిమిటెడ్ ఇటీవలినెలల్లో క్రియేటివ్‌గ్రాఫిక్స్, ట్రస్ట్ ఫిన్‌టెక్, ఆల్పెక్స్ సోలార్, అస్కోనెట్ టెక్నాలజీస్, రాకింగ్‌డీల్స్, ఎక్స్‌సెంట్ మైక్రోసెల్, ఒరియానా పవర్, ద్రోణాచార్య, క్రేయాన్ అడ్వర్టైజింగ్‌లతో సహా విజయవంతమైన ఎస్ఎంఇ ఐపిఒలను పూర్తి చేసింది. నోయిడాకు చెందిన ఈ కంపెనీ తాజా ఐపిఒ ద్వారా రూ.30.79 కోట్ల నిధులను సమీకరించాలని లక్ష్యంగా పెట్టుకుంది. పెట్టుబడిదారుల కోసం కంపెనీలాట్ పరిమాణాన్ని 1,200 ఈక్విటీ షేర్లుగా నిర్ణయించింది. కార్పొరేట్ కేపిటల్ వెంచర్స్ బుక్ రన్నింగ్ లీడ్ మేనేజర్‌గా ఉంది. కార్పొరేట్ కేపిటల్ వెంచర్స్ ప్రైవేట్ లిమిటెడ్ ఇటీవలి నెలల్లో క్రియేటివ్ గ్రాఫిక్స్, ట్రస్ట్ ఫిన్‌టెక్, ఆల్పెక్స్ సోలార్, అస్కోనెట్ టెక్నాలజీస్, రాకింగ్ డీల్స్, ఎక్స్‌సెంట్ మైక్రో సెల్, ఒరియానా పవర్, ద్రోణాచార్య, క్రేయాన్ అడ్వర్టైజింగ్‌లతో సహా ఎస్ఎంఇ ఐపిఒలను పూర్తిచేసింది.




Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.